


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 314, పేజీలు : 10+4 వెల : 6.50

ఉద్దానం ప్రాంతంలో కళ్లెదుటే కిడ్నీ సమస్య కనిపిస్తున్నా గతంలో ఎవ్వరూ ఎప్పుడూ పరిష్కారం కోసం కనీసం ఆలోచించే సాహసం కూడా చేయని పరిస్థితిలో, ఏకంగా రూ.785 కోట్లు ఖర్చు చేసి మరీ.. ఉద్దానం వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించిన జగనన్న ప్రభుత్వం..

# ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తూ..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

## పలాసలో
## డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్..
## వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్..
## ప్రారంభోత్సవం..

.. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతాన్ని వేధిస్తున్న కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తూ, అన్నిరకాల కిడ్నీ చికిత్సలతో పాటు కిడ్నీ వ్యాధిపై పరిశోధనలు చేసేందుకు వీలుగా రూ. 85 కోట్ల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



## డా. వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విశేషాలు..

- ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించేందుకు మరియు కిడ్నీ వ్యాధులపై పరిశోధనలు చేసేందుకు రూ. 85 కోట్ల వ్యయంతో పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటు..
- మూడు బ్లాకులుగా 4 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మాణం. క్యాజువాలిటీ, రేడియో డయాగ్నోసిస్, పాథాలజీ, మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ ల్యాబ్స్, సెంట్రల్ ల్యాబ్స్, నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ, డయాలసిస్, పోస్ట్ ఆపరేటివ్/ఐసీయూ, రీసెర్చ్ ల్యాబ్‌లతో ప్రత్యేక వార్డులు..
- సీటీ స్కాన్, 2డీ ఎకో, హై ఎండ్ కలర్ డాప్లర్, మొబైల్ ఎక్స్‌రే (డిజిటల్), థూలియం లేజర్, యూరో డైనమిక్ మెషిన్ మొదలగు పరికరాలతో పాటు ఐసీయూ సౌకర్యాలు..
- జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఇప్పటికే 42 స్పెషాలిటీ డాక్టర్ పోస్టులు, 60 స్టాఫ్ నర్సు పోస్టులు, 60 ఇతర సహాయ సిబ్బంది పోస్టుల భర్తీ కార్యక్రమం పూర్తి చేసిన జగనన్న ప్రభుత్వం..










## "వైఎస్సార్ సుజలధార ప్రాజెక్ట్" విశేషాలు

- సిక్కోలు వాసుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు (క్రానిక్ కిడ్నీ డిసీజెస్) ప్రబలంగా ఉన్న ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలకు "వైఎస్సార్ సుజలధార" ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన రక్షిత తాగునీటి సరఫరా..
- హీర మండలం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకుని శుద్ధి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 7 మండలాల్లోని 807 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా..
- ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 6.78 లక్షల జనాభా 2051 నాటికి 7.85 లక్షలకు చేరుతుందన్న అంచనాతో అప్పటి అవసరాలకు కూడా సరిపోయే విధంగా ఒక్కొక్కరికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీరు సరఫరా చేసేలా ప్రాజెక్టు రూపకల్పన.. ఇప్పటికే 613 గ్రామాలకు నీటి సరఫరా.. ఈ నెలాఖరుకు మిగిలిన గ్రామాలకు సైతం నీటి సరఫరా..



## ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగనన్న ప్రభుత్వం చేపట్టిన చర్యలు..

- గత ప్రభుత్వంలో డయాలసిస్ పేషెంట్లకు కేవలం రూ. 2,500 చొప్పున పెన్షన్ ఇస్తే మన జగనన్న ప్రభుత్వం ఏకంగా రూ.10 వేలకు పెంచి, ప్రతి నెలా 1వ తేదీన ఠంఛన్ గా లబ్ధిదారుల గుమ్మం వద్దనే వాలంటీర్లచే అందజేత..
- ఇప్పటికే టెక్కలి, పలాస, సోంపేట, కవిటి, హరిపురం ఆస్పత్రుల్లో 74 మెషీన్లతో డయాలసిస్ సేవలు..
- ఇలా వరుసగా 2019-20లో 37,454 సెషన్లు, 2020-21లో 46,162 సెషన్లు, 2021-22లో 54,520 సెషన్లు, 2022-23లో 55,520 సెషన్లు, 2023-24లో (అక్టోబర్ నాటికి) 38,513 సెషన్ల చొప్పున కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు అందించిన జగనన్న ప్రభుత్వం.. ఇప్పుడు దీనికి అదనంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కిడ్నీ రీసెర్చ్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్..



- వైద్య పరీక్షల కోసం ఉద్దానం ప్రాంతంలోని 18 పీహెచ్‌సీలు, 5 యూపీహెచ్‌సీలు, 6 సీహెచ్‌సీల్లో సెమీ ఆటో ఎనలైజర్స్, ఎలక్ట్రోలైట్ ఎనలైజర్స్, యూరిన్ ఎనలైజర్స్ ఏర్పాటు..
- గత ప్రభుత్వంలో డయాలసిస్ రోగులకు 20 రకాల మందులు మాత్రమే అరకొరగా అందజేస్తే.. ప్రస్తుతం ఇక్కడ ప్రతి ఆస్పత్రిలో 37 రకాల మందులు అందుబాటులో ఉంచిన జగనన్న ప్రభుత్వం..
- కొత్త కేసుల గుర్తింపునకు నిరంతరాయంగా కొనసాగుతున్న స్క్రీనింగ్.. వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్ లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) లకు ప్రత్యేక యాప్ ..
- స్క్రీనింగ్ అనంతరం అనుమానిత లక్షణాలున్న వారి నుంచి రక్త నమూనాలు సేకరించి సీరమ్ క్రియాటినిన్ పరీక్షల కోసం సమీపంలోని పీహెచ్‌సీలకు తరలింపు..




శ్రీమతి. విడదల రజిని, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా 14 డిసెంబర్, 2023న వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గం.ల నుండి ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్‌లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



2001 పార్లమెంటుపై దాడి ఘటనలో అమరులకు బుధవారం న్యూఢిల్లీలో నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# పార్లమెంటులో 'గ్యాస్' దాడి

క్రమశిక్షణా రాహిత్యమే ఆగంతకులు లోక్‌సభలోప్రవేశించేందుకు దోహదంచేసిందా అనే సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. పార్లమెంటుపై లష్కరే తాయిబా, జైషేమహ్మద్ ఆగంతకులు జరిపిన దాడి నేటికి సరిగ్గా 22 ఏళ్లు అయింది. పైగా ఇదేరోజున వారు దాడికి పాల్పడితే తొమ్మిది మంది భద్రతా సిబ్బంది ప్రాణాలుకోల్పోయారు. ఇదేరోజున ఆఘటన జరగడం ఉగ్రవాదుల దుశ్చర్యగానే అనుమానాలు లేవనెత్తాయి. ఏది ఎలా ఉన్నా ముందు ఆగంతకులందరినీసమగ్ర విచారణచేస్తేకానీ అసలు విషయాలు బైటికి రావు.

**ఐదుగురు అరెస్టు,మరొకరికోసం గాలింపు**

కాగా పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులతోపాటు మొత్తం ఐదుగురిని భద్రతా సిబ్బంది అరెస్టుచేసారు. మరో నిందితుడికోసం గాలిస్తున్నారు. వీరిలో అమోల్‌షిండే, నీలమ్‌లను పార్లమెంటు బయట అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు లలిత్, విక్రమ్ అనే మరో ఇద్దరిపేర్లు వచ్చాయి. వీరిని గురుగ్రామ్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి వచ్చేముందు ఈ ఐదుగురు గురుగ్రామ్‌లోని విక్రమ్ ఇంట్లోనే ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది. ప్రణాళిక ప్రకారం ఆరుగురు పార్లమెంటు లోపలికి వెళ్లాల్సి ఉన్నప్పటికీ ఇద్దరికే విజిటర్‌పాస్‌లు వచ్చాయి.

సోషల్‌మీడియాతో ఒకరికి ఒకరు పరిచయం అయ్యారని అమోల్‌షిండేను విచారిస్తే మొత్తం విషయాలు వెలుగులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. విజిటర్స్ గ్యాలరీలోకివచ్చిన సాగర్‌శర్మ, మనోరంజన్ అనే వ్యక్తులను అక్కడే అదుపులోకి తీసుకోగా మొత్తం ఈ ఘటనలో ఐదుగురిని అరెస్టుచేసారు. మరొకరికోసం విస్తృత గాలింపు జరుపుతున్నారు.

# హోంశాఖ విచారణకు ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటులోభద్రతా వైఫల్యంపై కేంద్రహోంశాఖ విచారణకు ఆదడుఏశించింది. సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ అనిష్‌దయాల్‌సింగ్ అధ్యక్షతన ఇతర సెక్యూరిటీ సంస్థల నిపుణులు సభ్యులుగా ఉన్న కమిటీ విచారణచేస్తుంది. సోషల్‌మీడియా హ్యాండిల్‌ఎక్స్ పై హోంశాఖ జారీచేసిన ఆదేశాలను విడుదలచేసింది. భద్రతా వైఫల్యానికి గల కారణాలు, లోపాలను గుర్తించి తదుపరి చర్యలను సిఫారసుచేసేందుకు ఈ కమిటీని నియమించినట్లు హోంశాఖ వివరించింది. సమగ్రనివేదికను సత్వరమే అందచేయాలని హోంశాఖ ఆదేశాలు జారీచేసింది. పసుపురంగు కేన్‌లతో ఇద్దరు లోక్‌సభ సందర్శకుల గ్యాలరీనుంచి చొరబడగా మరో ఇద్దరు బయట నినాదాలుచేయడంతో ఈనలుగురినీ అరెస్టుచేసారు.మరొకరిని గురుగ్రాం వద్ద అరెస్టుచేయగా ఆరోవ్యక్తి పరారీలో ఉన్న సంగతి తెలిసిందే. మొత్తం ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తును ఇపుడు సిఆర్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో విచారణజరుగుతుంది.

# 25 లక్షలదాకా ఆరోగ్యశ్రీ

ప్రయోజనాన్ని వివరించాలన్నారు. క్యాన్సర్,బోన్ మ్యారోతో పాటు ఇంకా ప్రాణాంతకమనే వ్యాధులకు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స లభిస్తోందన్నారు. పొరుగు రాష్ట్రాలో కుడా మన ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులున్న విషయం ప్రతి ఒక్కరికి తెలియాల్సి ఉందన్నారు. వైద్యం విషయంలో ప్రజలకు ఎంత వ్యయం చేయడానికైనా ప్రభుత్వం వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు. అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 ప్రారంభించాలన్నారు. ఈ రెండో దశ కార్యక్రమంలో ఇప్పటి వరకు గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను ఈ నెల 18 నుంచి ఇస్తున్నామని తెలిపారు. 1,42, 34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లు చేసామన్నారు. ప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు, జగనన్న ఆరోగ సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు. ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు. దిగువ స్థాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందున అదే సమయంలో వారికి మందులు రోగులకు అందుబాటులో ఉన్నాయా లేవనే అంశంపై దృష్టిపెట్టాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు, చికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు. అధికారుల నివేదికలను అనుసరించిప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైన వారు 86,690 మంది ఉన్నార న్నారు. ఇందులో 73,602 మందిని ఇప్పటికే చికిత్సకు పంచారు. వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు.

వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు. ఇందులో 15,786 మందికి సర్జరీలు, ట్రీట్‌మెంటులు పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. జగనన్న ఆరోగ్యసురక్ష-2 ఆరంభమయ్యేలోపుగా మొదటి దశ కార్యక్రమంలో దీర్ఘకాలిక రోగులు గుర్తించిన వారికి ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యసేవలు, ఆరోగ్యఆసరా అందుబాటులోకి రావాలన్నారు. ఇదే సందర్భంలో తరుణవ్యాధులపై దృష్టిపెట్టాలన్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశమున్నందున ఆ దిశలో వైద్యసేవలు అందుబాటులో ఉండాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఆయన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు.

ఆస్పత్రుల వారిగా ఉన్న మౌలికర సదుపాయాలపై సమీక్ష జరగాలన్నారు. ఎప్పటికప్పుడు సీజనల్‌కు వ్యాధులకు సంబంధించి పరిశీలించి. తగిన వైద్య సేవలను అందించాలన్నారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో డాక్టర్ వైఎస్సార్ కిడ్ని రీసెర్చ్ సెంటర్‌ను ఈ నెల14న ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

మైక్రోబయాలజీ, ఫాథాలాజీ, డయాలసిస్‌వార్డు, ఆపరేషన్ థియేటర్స్, సి.టీ స్కాన్ వంటి ఆత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఏపీ ప్రభుత్వ సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి. వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ముద్వా తిరుమల కృష్ణబాబు,, ఆరోగ్యశ్రీ సీఈఓ కె. బాలాజీ. ఏపీవీపీ కమీషనర్ ఎస్ వెంకటేశ్వర్, ఇతర ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎటువంటి సాకులు చెప్పకూడదు**

తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యపు ప్రతి గింజను ప్రభుత్వం గిట్టుబాటుధరతో కొనుగోలు చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా మార్కెటింగ్ శాఖ, సివిల్ సప్లయిస్ శాఖల పరిధిలో పలు మినహాయింపు ఇచ్చామన్నారు. ఏ స్థితిలో ఉన్నా ప్రతి గింజ ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే ఆ దిశలో చర్యలు చేపట్టా మన్నారు. ధాన్యం కొనుగోళ్ళకు సంబందించి నిబంధనలను సవరించినందున రైతులకు ప్యాడీ విక్రయ సమయంలో సాకులు చెప్పకూడదన్నారు.



నందినాటకోత్సవాల పోటీలు నిర్వహించనున్న గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం, టిటిడి కళ్యాణ మండపాన్ని బుధవారం పరిశీలించిన రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి

# నాటకోత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

**అమరావతి, డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** నంది నాటకోత్సవాల తుది ప్రదర్శనల పోటీలు నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, టిటిడి కళ్యాణ మండపాన్ని బుధవారం రాష్ట్ర సమాచార ,పౌరసంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ ఆఫీషియో సెక్రటరీ, రాష్ట్ర చలన చిత్ర టివి, నాటక రంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వేదిక, సీటింగ్ గ్యాలరీలు, ఆవరణను పరిశీలించి నాటకోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సంబంధిత జిల్లా శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్‌డిసి జనరల్ మేనేజర్ శేషసాయి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకరరెడ్డి, జిల్లా సమాచార మరియు పౌరసంబంధాల శాఖ ఉపసంచాలకులు అబ్దుల్ రఫీక్, రిటైర్డ్ సమాచార శాఖ ఆర్జేడీ జాన్సన్ పాల్గొన్నారు.

# కంపెనీల ఏర్పాటు

శారు.. దుకాణంబంద్ చేసే ముందు క్లియరెన్స్ సేల్ పెట్టిమార్కెటింగ్ చేసేవిధంగా.. తమకుఅనుకూలంగా ఉన్నవారికి నిబంధనలతో పనిలేకుండా ప్రభుత్వం వారికి భూములు కట్టబెడుతోందని ధ్వజమెత్తారు. బుధవారం ఇక్కడి పార్టీ కేంద్రకార్యాలయంలో పార్టీనాయకులతో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌హయాంలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించటానికి ఎస్‌ఇజెడ్ విధానాన్ని తీసుకొచ్చారని, యువతకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు మెరుగుపరచటం కోసం పరిశ్రమలు స్థాపించే పారిశ్రామికవేత్తలకు భూములు ఇచ్చారన్నారు. ఆయన కుమారుడు జగన్ సిఎం అయ్యాక పారిశ్రామికవేత్తలను బెదిరించటం మొదలుపెట్టారన్నారు. కృష్ణపట్నం అల్ట్రామెగాపవర్ ప్రాజెక్టుకోసం 2,680 ఎకరాలు కేటయిస్తూ అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, కొన్ని కారణాలతో ఆ సంస్థ ప్రాజెక్టును సకాలంలో నిర్మించ లేకపోయిందన్నారు. సకాలంలో నిర్మించనం దుకు ఆ సంస్థకు కేటాయించిన భూములు వెనక్కి తీసుకుంటామని ప్రభుత్వం నోటీసులు ఇవ్వటంతో ప్రాజెక్టునిర్మించలేమని తాము బ్యాంకు గ్యారెంటీగా పెట్టిన రూ.300 కోట్లు తిరిగి ఇచ్చేయాలని 2016 జనవరిలో ప్రభుత్వానికి ఆసంస్థ లేఖరాసిందన్నారు. అయితే భూములు వెనక్కి తీసుకోకుండా అదే సంస్థలో భాగస్వామి అయిన రిలయెన్స్‌కు కట్టబెట్టిందన్నారు. అనంతపురం జిల్లా హిందూపురంలో అపారెల్ పార్క్ ఏర్పాటుకు నియోజన్ ప్రాపర్టీస్ ప్రై.లి అనే సంస్థకు వైఎస్సార్ ప్రభుత్వం 350 ఎకరాలు కేటాయించిందని, 2019లో జగన్ సిఎం అయ్యాక భూములు వెనక్కి ఇచ్చేయాలని వెంటపడటంతో వారు కోర్టుకెళ్లారని అన్నారు. అపారెల్ పార్క్ కాకుండా ఏరో స్పేస్, ఆటో మొబైల్స్, జనరల్ ఇంజనీరింగ్ కోసమంటూ నియోజన్ తాజాగా దరఖాస్తు పెట్టుకుంటే చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలోని స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు తిరస్కరించిందని గుర్తుచేశారు.

# కాంగ్రెస్‌దే అధికారం

కాంగ్రెస్, సేవాదళ్, యూత్ కాంగ్రెస్ పలు విభాగాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ తాను పిసిసి పీఠాన్ని చేపట్టి ఈనెల9కి ఏడాది పూర్తయిన సందర్భంగా యాక్టివిటి రిపోర్టుతో పాటు ఎఐసిసి తీర్మానాలను తెలుగులో అచ్చువేయించి ముఖ్య నేతలకిచ్చామన్నారు. ప్రత్యేక హోదా, పోలవరం, వెనుకబడిన ప్రాంతాలకునిధులకేటాయింపు తమప్రధాన అజెండా అన్నారు.

**రాహుల్ గాంధి స్ఫూర్తితో చేరికలు:**

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో విజయవాడకు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ బాబు మెండెం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు రాకేష్, అజయ్, సాగర్, రవితో పాటు 15 మందికి పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# బిసిలకు రక్షణ చట్టం తెస్తాం

స్తామని చనిపోయిన కుటుంబాలను ఇప్పటికే ఆదుకున్నామని, భవిష్యత్‌లో వారికి అండగా ఉంటామని అన్నారు. నిరుద్యోగుల సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లో పెరిగిపోయిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, డిఎస్సీ అమలు చేస్తామని, యువగళం పేరుతో నిరుద్యోగులకు 3వేలు ఫించన్ ఇప్పిస్తామని , ఇసుకను పాత విధానం ద్వారా తక్కువ ధరకే ఇస్తామని, కారులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసిన 6లక్షల మంది ఫించన్‌లను పునరుద్దరిస్తామని అన్నారు. బిసిలకు శాశ్వత ధృవపత్రాలను అందజేసేటట్లు చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు తలెత్తుకునేటట్లు చేస్తానన్నారు. మాయమాటలు నమ్మవద్దని, కులాల మధ్య సైకో జగన్ ఘర్షణలు పెట్టి విడదీస్తున్నారని, అన్ని వర్గాలకు న్యాయం చేసే ప్రభుత్వం రాబోతుందని, జగన్మోహన్‌రెడ్డిలా 670 హామీలు ఇచ్చి పక్కకు తప్పుకునే ప్రభుత్వం కాదని, శాశ్వత పరిష్కారం చూపిస్తామని, యాదవులకు, కల్లుగీత కార్మికులకు, మత్స్యకారులకు ప్రమాద భీమా వర్తింపుతో పాటు సబ్సిడీ పథకాలను అమలు చేస్తామని, వేట నిషేద సమయంలో పరిహారం పూర్తిస్థాయిలో అందేటట్లు కృషిచేస్తామన్నారు. కల్లుగీత కార్మికులకు ప్రభుత్వ భూముల్లో చెట్లు పెంచుకునే టట్లు , అన్ సీజన్‌లో పరిహార భృతిని అందచేస్తామన్నారు. యాదవులకు గొర్రెలు మేపుకునేందుకు బంజరు భూములు కేటాయిస్తామని ఈ సందర్భంగా దేవర సత్యనారాయణ (యాదవ), గౌడ శ్రీనివాస్ (గవర), గుత్తుర్తి పాండు(చెట్టు బలిజ), వేచలపు జనార్ధన్‌లతో పాటు బంగారాజు (మత్స్యకారు), పద్మశాలీ, సగరు వర్గాలకు చెందిన వారు వారివారి సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చిన సందర్భంలో వారితో నేరుగా మాట్లాడారు. ఒక్క మత్స్యకారుడు ఎన్.ఎ.ఓ.బి విషయంలో జగన్ ఇచ్చిన మాటలను వాయిస్ ద్వారా సభలో వినిపించగా, అది నెరవేరలేదని చెప్పడంతో స్పందించిన లోకేష్ ఎన్ఎఓబి విషయంలో మత్స్యకారు లకు అండగా ఉంటామని అన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బిసి వర్గాలకు పెద్ద అండని, 25 సంవత్సరాల్లోనే ఎమ్మెల్యే అయిన వ్యక్తని, నాలుగుసార్లు మంత్రిచేశారని, ఆయన్నుచూసి ప్రతీ ఒక్కరూ తలెత్తుకోవాలని అన్నారు. రాష్ట్ర మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, లోకేష్ పాదయాత్ర ఒక చరిత్రని, బిసిలకు ఆయువుపట్టు ఉత్తరాంధ్ర అని దానిని దృష్టిలో ఉంచుకొని అడుగుపెట్టిన లోకేష్‌ను ఆశీర్వదించాలని అన్నారు. బిసిలకు రాజకీయ అధికారం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని, ప్రస్తుత ముఖ్యమంత్రి దుర్మార్గమైన ఆలోచనలతో అడుగులు వేస్తున్నారని, ఎందుకు ఓట్లువేయాలి, ఎందుకు రాష్ట్రానికి కావాలి, రాజదాని లేకుండా చేశాడు సిగ్గులేదా అంటూ, పోలవరం కూడా లేదు, రాష్ట్రాన్ని అప్పులపాలుచేశాడు, ఎందుకు నువ్వు కావాలంటూ విమర్శించారు.

# రైతులందరికి పరిహారం

తుందని ఒక్కడ రైతులందరూ ఏఏ పంటలు ఎన్ని ఎకరాలలో వేసి నష్టపోయారో స్పష్టంగా తెలియజేయాలన్నారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పోటో ఎగ్జిబిషన్‌లో కరువు బృందం సభ్యులు పరిశీలించారు.

**పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలి : ఎమ్మెల్యే గడికోట**

జిల్లాలోని రైతులకు పెట్టుబడి సాయం అందించి సాయం అంధించాలని ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులను ఎప్పుడూ చూడలేదని రైతులను ఆదుకోవాలని జిల్లాలో పర్యటించి కరువు బృందాన్ని వారు కోరారు. విత్తనం విత్తిన నాటి నుండి వర్షం జాడలేదు. అరకొర పెట్టిన పంటలు నిలువునా ఎండిపోయాయి. బోనమల గ్రామ సచివాలయం ఎదుట పంట నష్టాల పోటో ఎగ్జిబిషన్ ను కేంద్ర కరువు బృందం సభ్యులు తిలకించారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అధికారులతో కలిసి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ దేవనాధ్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం లో కరువు పరిస్థితులను వర్షపాత నివేధికలను వారికి వివరించారు.

**కరువు బృందానికి అధికారుల నివేదికలు**

వ్యవసాయ శాఖ ఎడిఎ శ్రీలత రాయచోటి డివిజన్ పరిధిలోని చిన్నమండెం సంబేపల్లె, రాయచోటి మండలాల్లో 7 హెక్టార్ల భూములలో సాగు కావాల్సి ఉండగా 2450 జరిగిందన్నారు. 835 హెక్టార్లలో వరి పంట దెబ్బతిందన్నారు. తపశు సంవర్ధక శాఖ డిడి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ రోజుకు 20వేల లీటర్లు పాలు చిన్నమండెం మండలంలో సేకరణ జరుగుతుందన్నారు. భూగర్బ జలాలు అడుగంటి పోవడంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను గ్రామాల ప్రజలు రైతులు ఎదుర్కొంటున్నారని ఆర్‌డబ్ల్యూయస్ డిఇ కరువు బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంమలో ఆర్డీఓ మురళి, సిపిఓ చంద్రానాయక్, వ్యవసాయ శాఖ జెడీ చంద్రా నాయక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 14-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ రా.12.56, మూల.ఉ.9.46,
వ.ఉ.8.16-9.46, 2) సా.6.44-8.13,
దు.ఉ.10.10-10.55, 2) మ.2.37-3.22
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు భూమి కొనుగోలు మొదలైన విషయాలు సానుకూల పడతాయి.

**వృషభం :** కుటుంబ, ఆరోగ్య సమస్యలను అధిగమించ గలుగుతారు. వస్తు లాభాలు.

**మిథునం :** ఉపయుక్తం లేని అంశాలతో చర్చలు సాగుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**కర్కాటకం :** ఆత్మస్థైర్యం, ఉత్సాహం, చురుకుదనం కలిగి ఉంటారు. ఉద్యోగస్తులకు అనుకూలంగా ఉంది.

**సింహం :** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామ మాత్రమవుతుంది.

**కన్య :** చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు నేడు అధికమవుతారు. వాహన యోగం.

**తుల :** ఈరోజు కఠినమైన బాధ్యతలను కూడా విజయవంతంగా నిర్వహిస్తారు.

**వృశ్చికం :** కళ్లు అలసటకు లోనుకాకుండా శ్రద్ధ వహించండి. ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తోంది.

**ధనుస్సు :** క్రయవిక్రయాలలో మెళకువలు పాటించండి. మధ్యవర్తిత్వం ద్వారా లబ్ది పొందుతారు.

**మకరం :** ఈరోజు ముఖ్యమైన కార్యక్రమాలు ఒడిదుడుకులు లేకుండా పూర్తి చేయగలుగుతారు.

**కుంభం :** నేడు ప్రధానంగా స్నేహసంబంధాలను వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు.

**మీనం :** అదేవిధంగా సమాజంలోని ఉపయుక్తమైన వారితో మిత్రత్వాన్ని ఏర్పరచుకుంటారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:13/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 961172
2nd Prize Rs.7000/- 73323
3rd Prize Rs.3500/-
05810 08279 09197 09473 19568
41386 53105 69646 81817 88353
4th Prize Rs.200/-
0406 2319 3066 3671 5736 5841 7749
7900 8469 8544
5th Prize Rs.100/-
1238 3433 3892 5503 6656 7559 9175
9352 9396 9901
6th Prize Rs.50/-
0042 1434 3211 4813 5916 7255 8910
0070 1454 3249 4898 5966 7317 8959
0190 1499 3380 5081 6220 7377 8983
0315 1910 3407 5137 6275 7529 9069
0336 2174 3535 5160 6382 7804 9296
0531 2334 3610 5229 6463 8016 9408
0649 2489 3676 5257 6534 8200 9419
0703 2669 3894 5302 6539 8240 9441
0787 2718 3957 5372 6591 8397 9577
0795 2809 4014 5387 6619 8425 9692
0895 2849 4084 5449 6726 8516
1026 2909 4331 5515 7082 8584
1313 2958 4366 5531 7090 8745
1327 3170 4628 5812 7134 8773
1376 3208 4791 5903 7153 8827

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 886594
2nd Prize Rs.7000/- 51517
3rd Prize Rs.3500/-
05781 10395 13460 32271 47623
59363 66146 88389 88701 92795
4th Prize Rs.200/-
3061 3803 4038 5687 7703 8259 9352
9528 9639 9791
5th Prize Rs.100/-
2986 3784 4103 4404 5851 6066 7565
7757 8031 9611
6th Prize Rs.50/-
0017 1615 3493 4525 6219 7428 9335
0129 1638 3537 4546 6307 7458 9461
0178 1856 3637 4696 6336 7462 9705
0510 2029 3674 4705 6501 7562 9766
0570 2193 3697 4946 6560 7629 9813
0598 2199 3722 5156 6580 7784 9816
0657 2464 3829 5510 6621 8053 9828
0704 2472 3876 5541 6937 8602 9830
0746 2545 3941 5552 7122 8625 9842
0944 2570 3980 5570 7170 8841 9854
0948 2909 3992 5797 7224 9079
1047 3045 4022 6044 7251 9184
1183 3175 4074 6053 7340 9265
1189 3415 4276 6086 7346 9268
1341 3464 4352 6181 7380 9277

## ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:13/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 277881
2nd Prize Rs.7000/- 72079
3rd Prize Rs.3500/-
07184 09310 11755 15846 39605
56475 77682 79954 87254 92156
4th Prize Rs.200/-
0834 0945 1921 2319 3647 5008 5290
6259 7129 9181
5th Prize Rs.100/-
1076 4210 4319 4474 4703 5581 5594
7172 7925 7930
6th Prize Rs.50/-
0041 1186 3366 4408 5692 7314 8705
0061 1327 3367 4532 5944 7375 8849
0171 1418 3480 4663 5980 7532 8906
0333 1449 3656 4805 5995 7828 8921
0733 1508 3689 4929 6064 7832 9553
0779 1573 3717 4995 6120 7861 9611
0782 1681 3776 5011 6172 7878 9623
0795 1874 3798 5109 6364 7884 9760
0827 1920 3907 5175 6577 7935 9765
0856 1942 4017 5231 6745 8047 9896
0905 2437 4157 5335 6821 8056
0913 3041 4286 5381 6959 8109
0950 3042 4290 5419 6973 8454
1116 3116 4301 5534 7019 8512
1158 3346 4367 5651 7164 8660

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 188963
2nd Prize Rs.7000/- 48229
3rd Prize Rs.3500/-
04709 12763 13637 17588 24858
45965 61819 86306 87980 88053
4th Prize Rs.200/-
1634 3608 4133 4510 4637 5023 5515
6525 7976 9420
5th Prize Rs.100/-
0575 0616 1182 1465 2310 2687 5699
5846 6666 9485
6th Prize Rs.50/-
0047 1752 3401 4967 6228 7684 8907
0083 1807 3460 5306 6239 7746 8951
0110 1895 3830 5475 6403 8108 9167
0120 1980 3963 5577 6414 8166 9245
0263 2004 4019 5587 6437 8169 9360
0363 2023 4059 5672 6530 8393 9665
0554 2042 4101 5697 6626 8436 9740
0777 2488 4102 5802 6719 8477 9763
0881 2576 4127 5863 6830 8490 9825
0910 2730 4162 6015 6892 8573 9853
1084 2816 4217 6025 7356 8615
1095 2967 4623 6035 7358 8672
1256 3019 4737 6052 7397 8681
1280 3262 4810 6196 7410 8732
1749 3327 4915 6197 7458 8790

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:13/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 397196
2nd Prize Rs.7000/- 23327
3rd Prize Rs.3500/-
02960 03749 09082 28667 42479
47747 63759 66223 71039 71966
4th Prize Rs.200/-
1429 3728 4287 4407 4844 8128 8579
8643 9276 9900
5th Prize Rs.100/-
2248 2675 2726 4871 5237 6149 6530
8494 8737 9252
6th Prize Rs.50/-
0068 1899 3090 4305 6295 7534 9110
0129 2078 3311 4573 6598 7695 9189
0269 2137 3684 4681 6726 7720 9421
0602 2244 3724 4739 6770 7835 9446
0792 2374 3805 5091 6792 7972 9562
0923 2383 3810 5219 6848 8240 9632
1035 2409 3856 5357 6905 8275 9753
1106 2614 3924 5399 6924 8313 9925
1140 2630 3993 5529 7113 8420 9978
1171 2737 4143 5767 7149 8430 9991
1183 2762 4151 5928 7172 8649
1427 2817 4177 5962 7217 8704
1548 2825 4264 6030 7224 8723
1622 3070 4274 6173 7353 8812
1850 3083 4280 6227 7422 8871

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 417393
2nd Prize Rs.7000/- 30367
3rd Prize Rs.3500/-
37577 41739 53780 60147 63686
66193 69163 70718 78638 97470
4th Prize Rs.200/-
0584 1729 2003 3282 4117 5873 6409
7361 8486 9371
5th Prize Rs.100/-
1781 2621 3724 4065 4138 6699 6933
7563 8818 9022
6th Prize Rs.50/-
0008 1550 2530 4309 6270 7681 9115
0047 1747 2564 4429 6564 7768 9190
0068 1750 2646 4522 6636 7989 9197
0199 1824 2832 4615 6649 8045 9404
0302 1825 2958 4619 6825 8096 9472
0500 1920 3010 4755 6898 8127 9478
0596 1997 3137 4782 7085 8240 9487
0614 2176 3197 4946 7121 8241 9824
0739 2211 3272 4950 7239 8280 9900
0911 2303 3301 5326 7260 8338 9953
1056 2366 3556 5699 7295 8433
1076 2404 3557 5804 7423 8772
1297 2442 3559 5848 7533 8840
1526 2486 3656 6204 7543 8908
1534 2489 3927 6238 7559 8948

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:13/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 523295
2nd Prize Rs.7000/- 59276
3rd Prize Rs.3500/-
19790 21798 23644 55181 59723
60299 64298 76095 80005 85975
4th Prize Rs.200/-
0170 1053 1151 1910 4381 5554 5636
6778 7450 9802
5th Prize Rs.100/-
1525 1594 2091 5816 6163 7066 7280
7548 7854 8491
6th Prize Rs.50/-
0252 1303 2808 3941 5778 6824 8858
0262 1308 3099 3969 5815 6840 9068
0342 1346 3105 4255 5861 6863 9070
0422 1359 3141 4592 5887 7306 9120
0455 1406 3160 4603 5955 7440 9515
0487 1420 3263 4609 6000 7526 9603
0538 1575 3347 4662 6113 7575 9607
0586 1593 3389 4686 6175 7617 9638
0847 1686 3450 4874 6181 7796 9750
0925 1894 3557 5110 6235 8114 9895
1002 1980 3614 5148 6264 8217
1013 2069 3675 5299 6361 8289
1058 2387 3782 5394 6375 8424
1239 2418 3882 5395 6509 8772
1276 2433 3917 5490 6606 8814

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 728585
2nd Prize Rs.7000/- 30677
3rd Prize Rs.3500/-
13685 20382 47970 49020 67626
70599 80826 84156 87412 89601
4th Prize Rs.200/-
1677 4944 5397 5721 6249 6563 7790
9128 9205 9700
5th Prize Rs.100/-
1111 1411 2386 3782 5362 5461 5964
6209 9148 9429
6th Prize Rs.50/-
0065 1857 3272 4491 5822 7244 8741
0103 1878 3357 4526 5918 7254 8793
0276 1984 3396 4595 6052 7287 8794
0475 2051 3424 4656 6150 7469 8839
0876 2141 3542 4670 6291 7504 8845
0968 2359 3567 4690 6553 7517 8946
1099 2407 3568 4749 6584 7528 9014
1225 2532 3668 5275 6630 7570 9370
1281 2667 3689 5394 6641 7677 9715
1304 2975 4072 5457 6796 7888 9995
1656 2990 4110 5471 6899 7912
1659 3161 4167 5689 7121 8246
1794 3176 4385 5730 7155 8276
1821 3183 4452 5793 7189 8423
1824 3204 4475 5818 7238 8652

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:13/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 637297
2nd Prize Rs.7000/- 23869
3rd Prize Rs.3500/-
31088 31272 33020 46831 49205
62511 63344 66688 75797 97098
4th Prize Rs.200/-
2273 2389 2721 3766 4255 6330 7562
8301 9022 9693
5th Prize Rs.100/-
2489 3458 3829 4165 6373 6590 8011
8481 9047 9644
6th Prize Rs.50/-
0036 1534 3152 4936 5783 6990 8373
0051 1651 3215 5032 5874 7133 8668
0217 1683 3486 5102 5887 7176 8887
0226 1689 3640 5134 5953 7198 8958
0227 1817 3708 5207 6014 7329 9043
0472 1829 3882 5291 6090 7393 9121
0759 2110 4054 5361 6169 7447 9434
0994 2111 4119 5390 6172 7491 9602
1137 2274 4192 5399 6322 7691 9883
1171 2507 4210 5464 6350 7778 9967
1177 2532 4298 5525 6380 7895
1262 2794 4518 5668 6492 7967
1327 2858 4592 5732 6524 8074
1441 3086 4711 5747 6734 8229
1452 3089 4721 5752 6776 8292

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 645871
2nd Prize Rs.7000/- 58940
3rd Prize Rs.3500/-
03898 20159 23407 29768 39371
53497 55291 63419 68605 92157
4th Prize Rs.200/-
1083 1298 2495 4237 4592 5700 6097
6209 9113 9220
5th Prize Rs.100/-
2107 3088 4035 4254 4464 5971 6253
7292 8585 9496
6th Prize Rs.50/-
0392 1563 3130 4895 6335 8071 9260
0437 1566 3204 4902 6336 8175 9415
0493 1901 3228 4914 6386 8193 9487
0537 1953 3425 4985 6426 8279 9519
0548 2091 3436 5040 6448 8341 9759
0864 2103 3459 5058 6755 8361 9897
0918 2119 3594 5116 7012 8391 9918
0996 2145 3700 5227 7050 8399 9930
1020 2265 3832 5350 7078 8703 9938
1075 2359 4285 5663 7808 8911 9952
1407 2416 4297 5742 7937 8944
1455 2541 4415 5984 7958 9060
1492 2626 4509 6054 8033 9149
1528 2650 4631 6069 8053 9223
1542 2687 4792 6112 8060 9259

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:13/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 564788
2nd Prize Rs.7000/- 97832
3rd Prize Rs.3500/-
18937 29622 31738 42138 42624
53425 64163 75268 86280 97377
4th Prize Rs.200/-
0196 1048 2435 2761 3997 5135 5696
8888 8976 9654
5th Prize Rs.100/-
0425 1745 1935 2235 2677 2730 4762
5429 7938 9212
6th Prize Rs.50/-
0123 1409 2496 4305 5999 7408 9143
0323 1549 2723 4476 6031 7539 9157
0476 1615 2881 4490 6055 7659 9176
0739 1730 2955 4688 6175 8281 9295
0770 1881 3130 4884 6290 8438 9477
0921 1909 3387 5323 6506 8448 9532
0998 1943 3491 5341 6668 8450 9566
1045 2021 3518 5634 6746 8492 9604
1093 2024 3786 5735 6780 8713 9669
1110 2105 3829 5759 6806 8717 9817
1167 2156 3888 5771 6876 8734
1187 2286 3930 5813 7069 8740
1199 2326 4008 5836 7099 8747
1359 2348 4040 5968 7268 8769
1387 2471 4146 5986 7354 9077

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 863164
2nd Prize Rs.7000/- 85206
3rd Prize Rs.3500/-
17380 28635 39556 41275 52165
52432 63810 74308 85776 96320
4th Prize Rs.200/-
0803 1035 1511 2156 2509 2573 5548
7377 7824 8748
5th Prize Rs.100/-
0292 0468 2229 2950 3256 3439 4524
6452 6816 7337
6th Prize Rs.50/-
0175 1177 2787 5041 6718 7646 9173
0269 1237 2827 5315 6766 7810 9199
0319 1256 2875 5399 6824 7841 9206
0380 1272 2890 5405 6828 7970 9243
0555 1504 2941 5428 6876 8125 9373
0578 1658 3068 5744 6883 8161 9469
0618 2008 3072 5783 6931 8237 9715
0675 2051 3162 5985 7092 8771 9783
0756 2497 3587 6123 7096 8854 9835
0859 2555 3592 6160 7227 8871 9964
0913 2560 3728 6190 7357 8893
0960 2571 3935 6318 7401 8917
0977 2710 4402 6458 7449 8940
1082 2715 4558 6475 7601 9017
1137 2760 4907 6631 7619 9113

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 314, పేజీలు : 10+4 వెల : 6.50

పార్లమెంటు ఘటనపై హోంశాఖ విచారణ 2లో

దుబాయ్ పోలీసుల అదుపులో 'మహాదేవ్' యజమాని 5లో



# పార్లమెంటులో 'గ్యాస్' దాడి

## సభలో హఠాత్తుగా గ్యాస్ వ్యాపించడంతో ఎంపీల్లో కలకలం

## గ్యాస్ వెదజల్లుతూ స్పీకర్‌వైపు దూసుకెళ్లిన ఇద్దరు దుండగులు

## సందర్శకుల గ్యాలరీనుంచి దూకిన వైనం

### వారిని పట్టుకుని చితకబాదిన ఎంపీలు

### ఐదుగురి అరెస్టు, మరొకరికోసం గాలింపు

### కొత్త పార్లమెంటులో భద్రతావైఫల్యంపై విమర్శలు





నిందితులను అరెస్టుచేసి తీసుకెళుతున్న పోలీసులు



బుధవారం దుండగుల దుశ్చర్యతో పార్లమెంటులో టియర్‌గ్యాస్ వ్యాపించిన దృశ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** పార్లమెంటుపై ఉగ్రవాదుల దాడిజరిగి సరిగ్గా 22 ఏళ్లు పూర్తయినరోజునే మళ్లీ పార్లమెంటులో ఆగంతకుల చొరబాటుతో తీవ్ర కలకలం రేగింది. బుధవారం లోక్‌సభ సమావేశాలు జరుగుతున్న తరుణంలోనే హఠాత్తుగా ఇద్దరు ఆగంతకులు సందర్శకుల గ్యాలరీలోనుంచి సభలోకి దూకి కలర్‌గ్యాస్ కేన్లను ప్రయోగించారు. దీనితో ఒక్కసారిగా ఎంపిలు కలవరపాటుకు గురయిపరుగులు తీసారు. మరికొందరయితే ఆగంతకులు ఇద్దరినీ పట్టుకుని వారిచేతిలో ఉన్న గ్యాస్‌కేన్లను విసిరివేసి భద్రతా సిబ్బందికి అప్పగించారు. కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థను దాటుకుని వీరంతా ఎలా ప్రవేశించారంటే అందుకు సాక్షాత్తూ అధికారపార్టీఎంపి ప్రతాప్‌సింహ్ కార్యాలయంనుంచే వీరికి పాస్‌లు అందాయి. ఇద్దరు వ్యక్తులు పార్లమెంటులలో ప్రత్యేకించి సందర్శకుల గ్యాలరీనుంచే కిందికిదూకి చొరబడ్డారు. ఎంపిలు కూర్చునే టేబుళ్లపైకి ఎక్కి నల్లచట్టాలను బంద్‌చేయాలని అని నినాదాలుచేసారు. ఈ ఘటనతో అప్రమత్తం అయిన ఎంపిలు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. ఈసంఘటనతో వెంటనే స్పకర్ సభను వాయిదా వేసారు. జీరో అవర్‌లో బిజెపి ఎంపి ఖగేన్‌ముర్ము మాట్లాడుతున్న సమయంలోనే ఈఘటన జరిగింది. అదే సమయంలో పార్లమెంటు భవనం బయట ఇద్దరు వ్యక్తులుకూడా ఆందోళనకు యత్నించారు పసుపు, ఎరుపురంగుల పొగను వదిలారు. వారిని భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒక మహిళ కూడా ఉందని ఢిల్లీపోలీసులు తెలిపారు. ఈసంఘటన పార్లమెంటు కొత్తభవనంలో భద్రత డొల్లను స్పష్టంచేస్తున్నది. బయట నిరసన తెలిపిన ఇద్దరినీ పోలీసులు గుర్తించారు. 42 ఏళ్ల నీలమ్ అనే మహిళా హర్యానాలోని హిసార్‌కు చెందినవారుకాగా మహారాష్ట్రలోని లాతూర్‌ప్రాంతానికి చెందిన అమోల్‌షిండే(25)గా గుర్తించారు. ఢిల్లీకి చెందిన యాంటి టెర్రర్ యూనిట్ స్పెషల్ విభాగం పార్లమెంటు ఆవరణకు వచ్చి సమగ్ర తనిఖీలు చేసారు. గ్యాలరీలోంచిసభలోకి దూకి బెంచిలమీదుగా పరుగెత్తుకుంటూ ఆగంతకుడు స్పీకర్ ఆసనంవైపునకు వెళుతుండగానే సహచర ఎంపిలు పట్టుకున్నారు. అక్కడికక్కడే దేహశుద్ధిచేసి భద్రతాసిబ్బందికి అప్పగించారు. దుర్భేధ్యమైన పార్లమెంటులోకి ఎలాప్రవేశించారు. సందర్శకుల పాస్‌లజారీలో ఉన్న ≫2

# ఇక ఏపిలో కాంగ్రెస్‌దే అధికారం

## పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు



బుధవారం విజయవాడలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబరు13, ప్రభాతవార్త :** కర్ణాటక, తెలంగాణల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఏపిలో అధికారం హస్త గతం చేసుకునేలా తమ అడుగులుంటాయంటున్నారు ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు. బుధవారం విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో మూడు రోజులుగా గిడుగు రుద్రరాజు నేతృత్వంలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ అండ్ కోఆర్డినేటషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశాల్లో ఆయన వైనాట్ ఆంధ్రప్రదేశ్... కాంగ్రెస్‌కు అధికారం రావడం ఖాయం అంటూ కాంగ్రెస్ నేతలను, కార్యకర్తలను సమాయత్తం అవుదామంటూ రంగం సిద్ధం చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఎఐసిసి కార్యదర్శులు సిడి మెయప్పన్, క్రిష్టోఫర్ తిలక్, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, కేంద్ర మాజీ మంత్రులు కొప్పుల రాజు, పల్లం రాజు, చింతా మోహన్, జెడి శీలం, మాజీ మంత్రి కనుమూరి బాపిరాజు, రాజ్యసభ మాజీ సభ్యులు తులసీరెడ్డి, ఎఐసిసి కార్యదర్శి శిరివెళ్ల ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలి, జంగా గౌతం, సుంకర పద్మశ్రీ, రాకేష్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ, మహిళా ≫2



# 'క్విడ్‌ప్రోకో'తో కంపెనీల ఏర్పాటు

## భూకేటాయింపుల్లో అవకతవకలు: నాదెండ్ల

**అమరావతి, డిసెంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నూతన పారిశ్రామికవిధానం తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం, క్విడ్ ప్రోకో డీల్స్‌తో కొన్ని కంపెనీలకు మాత్రమే అనుచిత లబ్ధిచేకూర్చేలా నిర్ణయాలను తీసుకుంటోందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాలకమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో చేసుకున్న రూ.13లక్షలకోట్ల ఎంఓయులు ఏమయ్యాయని నిలదీ ≫2

# 25 లక్షలదాకా ఆరోగ్యశ్రీ

## ● 18 నుంచి కొత్త కార్డుల పంపిణీ ● 1.42 కోట్ల మందికి కొత్తగా మంజూరు ● ఎలాంటి క్లిష్టవ్యాధికైనా చికిత్స: సిఎం జగన్



బుధవారం ఆరోగ్యశ్రీపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్యసహాయక చర్యలను విస్తృతం చేస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో ఇకపై రూ.25లక్షల వరకు వైద్యసేవలను ఉచితంగా అందిస్తామన్నారు. ఇది దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయ మన్నారు. ఎటువంటి సంక్లిష్ట వ్యాధికైనా ఆరోగ్యశ్రీ పరిధిలో నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చికిత్స అందించే విధంగా కార్యచరణ చేపట్టామన్నారు. దీనివలన రోగికి ఎటువంటి వైద్యం అయినా ప్రభుత్వం అందిస్తుందనే భరోసా లభిస్తోందన్నారు. ఈ విషయంలో ప్రజలకు క్షేత్రస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం వైద్యసేవల విషయంలో రాజీపడదని, వెనుకంజ వేయదని నమ్మకం కలిగించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో పలు అంశాలు ప్రస్తావించారు.

రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య, ఆరోగ్యసేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్యశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాల న్నారు. కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు. డిసెంబరు 18 నుంచి కొత్త ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వాలన్నారు. ఈ నెల 19 నుంచి ఎంఎల్‌ఏలు నియోజకవర్గానికి అయిదు గ్రామాల్లో చొప్పున పర్యటించి, అందరికి ఆరోగ్యశ్రీ కార్యక్రమం పట్ల, లభించేచికిత్సలు గురించి వివరించాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై ఇంకా అవగాహన లేని వారుంటే, వారికి ఈ పథకం ≫2

## ఐఆర్‌ఆర్ కేసు:

# విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** అవరావతి ఇన్నర్ రింగ్ కేసులో విపక్షనేత చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో చంద్రబాబు, ఆయన మంత్రి వర్గంలో పనిచేసిన పి,నారాయణ పలు అవకతవకలకు పాల్పడ్డారని ఎపి సిఐడి ఆరోపిస్తుంది. ఈ కేసులో చంద్రబాబు వ్యాపారవేత్త లింగమనేని రమేష్ కు ప్రయోజనం కలిగించి. ఉండవల్లి సమీపంలో కరకట్టపై తానుంటున్న నివాసగృహాన్ని ప్రతిఫలంగా పొందారన్నది సీఐడీ ఆరోపణ. మాజీ మంత్రి నారాయణ తన బంధువుల పేరిట ఆస్తులు పొందారన్నది సీఐడీ అబియోగం. ఈ కేసులో చంద్రబాబు ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. దానిపై నేడు జరిగిన విచారణ జరిపింది. సీఐడీ తరపు న్యాయవాది ఈ కేసులో వాదనలు విన్పించేందుకు సమయం కోరారు. దాంతో న్యాయమూర్తి కేసు విచారణను రేపటికి వాయిదా వేసారు. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు న్యాయవాదులు తమ వాదనలు విన్పించారు.

మధ్యాప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్ ప్రమాణం 5లో

# బిసిలకు రక్షణ చట్టం తెస్తాం



బుధవారం ఎస్.రాయవరం మండలం పెనుగొల్లులో జరిగిన సభలో మాట్లాడుతున్న లోకేష్

## పేరుకే కార్పొరేషన్లు.. కుర్చీల్లేవ్

## అధికారంలోకి రాగానే కేసులు మాఫీ

## యువగళం పాదయాత్రలో లోకేష్

**నక్కపల్లి,డిసెంబరు13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిసి వర్గాలకు మూడు నెలలు ఓపిక పడితే రక్షణ చట్టం తీసుకువస్తామని, తద్వారా బిసిల గౌరవాన్ని పెంచుతామని, రాబోయేది చంద్రన్న ప్రభుత్వమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు యువగళం పాదయాత్రంలో భాగంగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, స్థానిక మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో బుధవారం ఎస్.రాయవరం మండలం పెనుగొల్లుకు సమీపంలో జరిగిన బిసి వర్గాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిసిలను రాజకీయంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా 24శాతం రిజర్వేషన్లతో నడిపించిన చంద్రన్న, 34శాతం రిజర్వేషన్‌ను అమలుచేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని, అటువంటిది ఈ సైకో ప్రభుత్వంలో 10శాతం రిజర్వేషన్లు తగ్గించి బిసిలకు అన్యాయం చేశారని అన్నారు. సబ్సిడీ ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రిజర్వేషన్‌లు తగ్గించి, సంక్షేమ పథకాలు కొనసాగించలేకపోయారని విమర్శించారు.

బిసి మంత్రి గదికే తాళాలు వేశారంటే బిసివర్గాలకు ఎంత న్యాయంచేశారో అర్థం అవుతుందని, పేరుకే కార్పొరేషన్లు తప్ప కుర్చీలుకూడా లేని పరిస్థితి అని ఎద్దేవా చేశారు. 64మంది బిసి సోదరులను కడుపున పెట్టుకున్నారని, 26వేలమందిపై కేసులు పెట్టారని, ప్రజా సమస్యలపై పోరాడితే ఈ ప్రభుత్వం చేసే ఘనత ఇదని, భవిష్యత్‌లో పోరాటం చేసి ఈప్రభుత్వానికి బుద్ధిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పోరాటాలకు భయపడకండి , మూడునెలలు ఓపిక పడితే దామాషాపద్ధతిలో బిసి రక్షణ చట్టంతీసుకువస్తామని, అన్ని వర్గాల బిసిలకు సంక్షేమపథకాలను కొనసాగిస్తామని, పెట్టిన కేసులు తీసివేయి ≫2

హమాస్ దళాల జలసమాధి
గాజా సొరంగాల్లోకి సముద్రపు నీరు 5లో



బుధవారం సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ఎడిఎ శ్రీలత

# పంటనష్టం జరిగిన రైతులందరికి పరిహారం

## అన్నమయ్య జిల్లాలో 15,593 హెక్టార్లలో పంట నష్టం

## - కేంద్ర బృందం నాయకుడు పంకజ్ యాదవ్

**రాయచోటి, డిసెంబరు 13, ప్రభాతవార్త :** బుధవారం అన్నమయ్య జిల్లాలోని బికొత్తకోట, తంబళ్లపల్లె, గుర్రంకొండ, చిన్నమండెం, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, మండలాల్లో ఇంటర్ మినిస్ట్రీరియల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్ జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఇంటర్ మినిస్ట్రీరియల్ టీం సభ్యులు డాక్టర్ కె.పొన్ను స్వామి, మహేష్ కుమార్, కైలాష్ శుక్లాలు కరువు వల్ల దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది కరువు వల్ల 15593 హోక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు రిపోర్టు పంపడం జరిగిందన్నారు. ఇందులో వేరుశనగ, వరి, మొక్కజొన్న, కంది పంటకు నష్టం వాటిల్లిందని ఇందులో ఎక్కువగా వేరుశనగకు పంట నష్టం జరిగినట్లు గుర్తించడం జరిగిందన్నారు.

కరువు బృందం పంట నష్టానికి గల కారణాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు జిల్లాలో పర్యటించడం జరిగిందన్నారు. పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ తప్పకుండా నష్ట పరిహారం ఇవ్వడం జరుగు ≫2

వార్త

సగటు మనిషికి తనకు మించిన ఉన్నతిని గురించి తెలియదు. ప్రతిభ గలవాడు మేధావిని క్షణంలో గుర్తిస్తాడు.

-సర్ ఆర్థర్ కొనాల్ డోలీ

# మృత్యుపాశాలుగా మూఢనమ్మకాలు

అన్ని తెలిసిన వాడు అమావాస్యరోజు చనిపోతే ఏమీ తెలియనివాడు ఏకాదశి రోజు చనిపోయాడన్నట్టుగా ఉంది. ఒకపక్క సాంకేతిక పరిజ్ఞానంతో ఎంతో అభివృద్ధి చెందుతున్నా మరొకపక్క సైన్స్ విజ్ఞానం రోజురోజుకు పురోగాభివృద్ధివైపు పరుగులీడుతున్నా ఇంకొకపక్క మూఢనమ్మకాలు సమాజాన్ని అతలాకుతలం చేస్తుండడం అత్యంత దురదృష్టకరం. అందులోనూ ఏమీ తెలియని అమాయకులు ఈ మూఢనమ్మకాల్లో మునిగిపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అంతోఇంతో చదువుకున్నవారు, లోకజ్ఞానం ఉన్నవారు, నగరాలకు, పట్టణాలకు చేరువలో నివాసాలు ఉంటున్నవారు సైతం ఈ మూఢనమ్మకాలతో ఆర్థికంగా నష్టపోవడమే కాదు ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారు. తరచుగా జరుగుతున్న సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణలో నాగర్‌కర్నూలులో తాంత్రిక పూజలతో గుప్తనిధుల జాడ చూపిస్తానని నమ్మించి ఏకంగా పదకొండు మంది అమాయక ప్రజలను హత్యచేశాడనే ఆరోపణలపై నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నాగర్‌కర్నూలు పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో నివాసం ఉంటున్న సత్యనారాయణ అలియాస్ సత్యం అనే వ్యక్తి కుటుంబ వారసత్వంగా వచ్చిన పాము, తేలు మంత్రాలను వేస్తూ కాలం గడుపుతున్నాడు. అయితే ఇటీవల తాంత్రిక పూజలతో గుప్తనిధులు వెలికితీస్తామని అమాయక ప్రజలను నమ్మించి వారి నుంచి డబ్బులు తీసుకోవడం, వారి ఆస్తులను తన పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం మొదలుపెట్టాడు. బాధితుడు తన సొమ్మును తిరిగి ఇవ్వాలని ఒత్తిడి చేస్తే క్షుద్రపూజలు చేస్తానని నమ్మబలికి దూరప్రాంతాలకు తీసుకువెళ్లి విషరసాయనాలు, జిల్లేడుపాలతో కలిపిన పానియాన్ని తీర్థం పేరిట ఇచ్చేవాడు. వారు అపస్మారక స్థితికి చేరుకోగానే బండరాయితో తలపై కొట్టి చంపేశేవాడు. ఇలా 2020నుంచి ఎనిమిది కేసుల్లో పదకొండు మందిని హత్యచేసినట్టు పోలీసులు వెల్లడించారు. ఒక మహిళా ఫిర్యాదుతో పోలీసులు తీగ లాగితే మొత్తం కేసులు బయటకువచ్చాయి. భూతవైద్యం పేరుతో తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. మొన్న ఆ మధ్య రాయలసీమలోని ఒక జిల్లాలో నరబలి ఇచ్చిన సంఘటన కూడా వెలుగుచూసింది. తమ వ్యతిరేకులను మానసికంగా, శారీరకంగా ఇబ్బందిపెట్టేందుకు కొందరు చేతబడి, బాణామతి, చిల్లంగి వంటి అనేక పేర్లతో క్షుద్రపూజలు చేస్తున్నారు. గ్రామాల్లో విషజ్వరాలు వ్యాపించినప్పుడు కూడా ఇలాంటి క్షుద్రపూజలు, జంతుబలులు, నరబలులు ఇస్తున్న సంఘటనలు కూడా జరుగుతున్నాయి. కొన్నిసార్లు కొందరు చేతబడి చేయడం వల్లనే తమ కుటుంబాలకు, గ్రామాలకు నష్టం జరుగుతున్నదనే అపోహతో, ఆరోపణలతో దాడులు చేసి సజీవదహనం చేసిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. కొందరు బంగారం భూమిలో ఉందంటూ క్షుద్రపూజలుచేసి నరబలులు ఇస్తే ఆ నిధులు దక్కించుకోవచ్చునన్న భ్రమతో అన్నెంపున్నెం ఎరుగని చిన్నపిల్లలను బలి ఇచ్చిన సంఘటనలు నగరాల్లో కూడా చోటు చేసుకున్నాయి. ఉభయ రాష్ట్రాలతోపాటు బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ తదితర పదిహేను రాష్ట్రాల్లో క్షుద్రపూజలు దశాబ్దాల తరబడి వేళ్లూనుకుపోయాయి. అధికశాతం బలైపోతున్నవారిలో మహిళలే ఉన్నారు. కేవలం జార్ఖండ్‌లోనే 2013లో చేతబడులు చేశారనే అనుమానంతో దాదాపు అరవై మందిని చంపారు. ఇక మహారాష్ట్ర విదర్భప్రాంతంలో పదకొండు మంది చిన్నారులను బలిస్తే సంతానప్రాప్తికలుగుతుందని ఒకస్వామిజీ సలహామేరకు ఒక జంట అత్యంత కిరాతకంగా మారి అభంశుభం తెలియని ఐదుగురు పసికందులను పొట్టన పెట్టుకున్నారు. ఆ తర్వాత పోలీసుల దృష్టికి వెళ్లడం, వారికి సంకెళ్లు వేయడంతో అక్కడికి అది ఆగిపోయింది. దేశవ్యాప్తంగా వెలుగుచూడని, పోలీసుల దృష్టికి రాని కేసులు ఎన్నో ఉన్నాయి. జరగాల్సిన నష్టం జరిగింది. పోయినవారు తిరిగిరారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తేవారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబులు చెప్పలేక, కోర్టుల చుట్టూ తిరగలేక కొత్త ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందేమోనన్న భయంతో పోలీసుస్టేషన్ మెట్లెక్కడానికి భయపడుతున్నారు. ప్రభుత్వమేకాదు సమాజం, మేధావులు అందరూ ఈ సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సర్వమానవులు నిత్యం జీవన పోరాటంలో ఏదోఒక మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఎండకు ఎండని, వానకు తడవని మానవుడు ఎలా ఉండడో కోరికలు లేని మనిషి లేరని చెప్పొచ్చు. కోరికలు పెరిగేకొద్దీ మనశ్శాంతి కరవుకాకతప్పదు. వారివారి స్థాయినిబట్టి, అవసరాన్ని బట్టి ఈ కోరికలు పెరుగుతుంటాయి. రకరకాల సమస్యలతో కోరికలతో, వ్యధలతో మనశ్శాంతికరవైన పరిస్థితుల్లోఆధ్యాత్మికం, భక్తి, ముఖ్యంగా స్వామిజీల ఉపన్యాసాలు, ప్రవచనాలతో తమ సమస్యలకు పరిష్కారం కొంతవరకైనా లభిస్తుందని ఆశతో స్వామిజీలు, బాబాలను ఆశ్రయిస్తున్నారు. భారతీయ ఆధ్యాత్మిక వాహినిలో స్వామిజీలు, గురువుల పాత్ర మహోన్నతమైనది. ఇలాంటి తులసీవనంలో గంజాయి మొక్కలుకూడా మొలకెత్తడం మనగ్రహచారం. కొందరు స్వార్థపరులు స్వామిజీల అవతారం ఎత్తి భూతవైద్యమనో, మరోపేరుతోనో చేయరాని పనులుచేస్తున్నారు. అలాంటివారు చేసే వికృతచేష్టలతో అమాయక ప్రజల ప్రాణంమీదకు తెస్తున్నారు. ఇలాంటికార్యక్రమాలనుచేస్తున్న వారిని ముందుగానే పసిగట్టి పటిష్టమైన చర్యలు చేపట్టాలి. అవసరమైతే చట్టానికి కూడా పదును పెట్టాలి.

చేతనైతే ఇతరుల కంటే ఎక్కువ మేధావిగా ఉండు. కాని ఆ సంగతి ఎవ్వరికీ చెప్పకు.



చెస్టర్ ఫీల్డ్

సులభంగా ఉన్న విషయాలను క్లిష్టంగా మార్చగలిగిన వాడే విద్యావేత్త.



ఆర్.డబ్ల్యు.ఎమర్సన్

# సిపిఎస్ ఉద్యోగుల ఆశలన్నీ కాంగ్రెస్‌పైనే?

**ఉద్యోగి తరపున ఎన్‌పిఎస్‌కు జమ చేసిన ప్రభుత్వ వాటా డబ్బులను ప్రభుత్వం రుణరూపేణ ఉద్యోగి నుంచి ప్రతినెల రికవరీ చేసుకునే అవకాశంఉంది. లేదా ప్రస్తుతానికి ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు ఉత్తర్వులు ఇచ్చి ఎన్‌పిఎస్‌లో ఉన్న ప్రభుత్వ వాటా డబ్బులను ఉద్యోగి రిటైర్మెంట్ తర్వా త ఆయా నిష్పత్తిలో పంచుకోవచ్చు. చనిపోయిన లేదా ఇప్పటికే రిటైర్డ్ అయిన వారి నుంచి కూడా వాళ్ల పెన్షన్ సెటిల్ చేసినప్పుడు రికవరీ చేసుకునే అవకాశం ఉంది. సిపిఎస్ ఉద్యోగులే కాకా యావత్ మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, వారి బంధుమిత్రులు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్న సిపిఎస్‌రద్దు, ఓపియస్ అమలుకై ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని సిపిఎస్‌ని రద్దుచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు.**

**జుర్రు నారాయణ యాదవ్**

ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఒక లక్షా డెబ్బైరెండు వేల మంది సిపిఎస్ ఉద్యోగుల లక్ష్యం నెరవేరనుందా? సిపిఎస్‌ను రద్దుచేసి వారి ఆకాంక్షలను నూతనంగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చనుందా? సిపిఎస్ ఉద్యోగులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న పాత పెన్షన్ విధానం అమల్లోకి రానుందా? ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేయనుందా? లేదా ఇతర ప్రత్యామ్నాయాలపై ఆలోచిస్తుందా? లేక ఎటువంటి చర్చ లేకుండా ఏకవ్యాఖ్య తీర్మానంతో సిపిఎస్‌ను రద్దు చేస్తుందా? ఈమధ్యలోనే రిటైర్డ్ అయిన సిపిఎస్ ఉద్యోగుల పెన్షన్ చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. 20,30 సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగికి రిటైర్డ్ అయిన తర్వాత వచ్చే పెన్షన్, కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన చేయూత పెన్షన్ కన్నా అధ్వానంగా ఉంది. జీవిత కాలం పనిచేసిన ఉద్యోగికి సిపిఎస్ పెన్షన్ చేయూత కన్నా అధ్వానంగా రావడం అన్యాయం. సుమారు 30,35 సంవత్సరాలు పని చేయించుకొని పెన్షన్ ఇవ్వకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చిన సామాజిక భద్రతహామీని (ఆర్టికల్ 41) ఉల్లంఘించడమే. ఒకే పనిచేస్తున్న ఒకరికి ఓపిఎస్ మరొకరికి సిపిఎస్ అంటే రాజ్యాంగం ఇచ్చిన సమానత్వం (ఆర్టికల్ 14) హక్కును కాలరాయడమే. సామాజిక, ఆర్థిక సమానత్వానికి పెద్దపీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం సమానత్వానికి విఘాతం కలిగిస్తున్న సిపిఎస్‌ని వెంటనే రద్దు చేయాలి. ఉద్యోగుల హక్కులను కాపాడాలి. సిపిఎస్ విధానం వాస్తవంగా కాంగ్రెస్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకం. 2004 జనవరి 1 నుంచి ఎన్‌డియే వాజ్‌పేయి ప్రభుత్వం కేంద్రంలో సిపిఎస్‌ని ప్రారంభించినా 2004 సెప్టెంబరు 1న రాష్ట్రంలో సిపిఎస్ ప్రారంభమై 2013వరకు పార్లమెంటులో చట్టరూపం దాల్చలేదు. ఇటు ఉద్యోగి డబ్బు, అటు ప్రభుత్వ డబ్బు, ఇటు ఉద్యోగికి అటు ప్రభుత్వానికి ఏ ప్రయోజనం చేకూర్చని షేర్ మార్కెట్లో పెట్టడం వలన అది కేవలం కార్పొరేట్‌లకే కాసులు కురిపిస్తుంది. ఇప్పుడిప్పుడే ఉద్యోగాలు సంపాదించిన బడుగు బలహీనవర్గాల, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల శ్రమ సిపిఎస్ రూపేణ కార్పొరేట్ శక్తులకు షేర్ మార్కెట్లో పెట్టుబడిగా వరాలు కురిపిస్తుంది. కానీ పదవి విరమణ తరువాత ఉద్యోగికి రావలసిన పెన్షన్ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వనున్న చేయూత పెన్షన్‌కన్నా అధ్వానంగా ఉంది. కార్పొరేట్ శక్తులు మాత్రం ఈడబ్బులను పెట్టుబడిగా ఉపయోగించుకొని మరింత ధనవంతులవుతున్నారు. ఉద్యోగుల నెత్తిపై శఠగోపం పెడుతున్నారు. సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ముందస్తు హామీ లేకుండానే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో ఎన్నికల్లో హామీ మేరకు హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో సిపిఎస్‌ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉంది. సిపిఎస్ రద్దు హామీ వల్లనే మూడుశాతం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లతో 30,40 ఎమ్మెల్యే స్థానాలు అదనంగా గెలుచుకొని కర్ణాటకలో



కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఓట్లవల్లనే అధికారం చేజిక్కింది. ఇచ్చిన హామీ మేరకు కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో సిపిఎస్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ తన మేనిఫెస్టోలో సిపిఎస్‌నురద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఆ మేరకు సిపిఎస్, ఓపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల మద్దతుతో కేవలం 1.87 శాతం ఓట్ల తేడాతో సుమారు 25ఎమ్మెల్యే స్థానాలను ఎక్కువగా గెలుచుకొని అధికారాన్ని అందుకుంది. ఇచ్చిన హామీ మేరకు ఇతర చర్చలకు తావులేకుండా సాధ్యమైనంత తొందరగా సిపిఎస్‌ని రద్దుచేసి ఒపిఎస్‌ను వర్తింప చేయాలని యావత్ ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం కోరుతుంది. సిపిఎస్‌ని రద్దు చేయడం ఒకరకంగా ప్రభుత్వానికే మేలు. ప్రతి నెల ప్రభుత్వ వాటా కింద సిపిఎస్ ఉద్యోగులకు సుమారు 300కోట్ల రూపాయలు ఎన్‌పిఎస్‌కి చెల్లించాల్సి ఉంటుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ఆ మేరకు 300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదా అవుతాయి. సిపిఎస్ రద్దువల్ల ఒకే దఫాలో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగుల వాటా డబ్బులు జిపిఎస్ ఖాతాలోకి సర్దుబాటు చేయవచ్చు. జిపిఎస్ ఖాతా సర్దుబాటు డబ్బులు కూడా రుణరూపేణ ప్రభుత్వానికి అందుబాటులో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ ఆర్టికల్ 309 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. అంటే రాజ్యాంగ రీత్యా రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసే నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సిపిఎస్‌ను రద్దుచేయాలంటే 1 సెప్టెంబరు 2004 తరువాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు 1980 పెన్షన్ రూల్స్ వర్తింపచేసే జీవోను విడుదల చేయాలి. డిటిఎకి, పిఎఫ్‌ఆర్‌డిఎకి మధ్య జరిగిన వందల రూపాయల బాండ్ పేపర్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ఎన్‌పిఎస్‌లో జమైన డబ్బులు మూడు రకాలుగా ఉంటాయి. వాటిలో ప్రభుత్వం జమ చేసిన వాటిని ప్రభుత్వ ఖాతాలకు జమ చేయాలి. ఉద్యోగి జమ చేసినవి ఉద్యోగి జిపిఎఫ్ ఖతాలకు జమచేయాలి. మొత్తం జమకు వచ్చిన వడ్డీని ఆయా వాటాల ప్రకారం ఉద్యోగి, ప్రభుత్వ ఖాతాలకు బదలీ చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ని రద్దు చేసినప్పటికీ ఎన్‌పిఎస్‌లో ఇప్పటికే జమైన డబ్బులు తిరిగి ఇవ్వడానికి పిఎఫ్‌ఆర్‌డిఎ చట్టం ద్వారా మెలికపెడుతుంది. అయినప్పటికీ ప్రభుత్వం జమ చేసిన డబ్బు ఈవిధంగా తీసుకునే అవకాశం ఉంది. ఉద్యోగికి మాత్రమే ప్రస్తుతం ఎన్‌పిఎస్‌లో తనపేర జమ అయిన డబ్బులు తిరిగి తీసుకునే అవకాశంఉంది. కాబట్టి ఇప్పటి వరకు ఉద్యోగి తరపున ఎన్‌పిఎస్‌కు జమ చేసిన ప్రభుత్వ వాటా డబ్బులను ప్రభుత్వం రుణరూపేణ ఉద్యోగి నుంచి ప్రతినెల రికవరీ చేసుకునే అవకాశంఉంది. లేదా ప్రస్తుతానికి ప్రభుత్వం సిపిఎస్ రద్దుకు ఉత్తర్వులు ఇచ్చి ఎన్‌పిఎస్‌లో ఉన్న ప్రభుత్వ వాటా డబ్బులను ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత ఆయా నిష్పత్తిలో పంచుకోవచ్చు. చనిపోయిన లేదా ఇప్పటికే రిటైర్డ్ అయిన వారి నుంచి కూడా వాళ్ల పెన్షన్ సెటిల్ చేసినప్పుడు రికవరీ చేసుకునే అవకాశం ఉంది. సిపిఎస్ ఉద్యోగులే కాకా యావత్ మూడు లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి కుటుంబసభ్యులు, వారి బంధుమిత్రులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న సిపిఎస్‌రద్దు, ఓపియస్ అమలుకై ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకొని సిపిఎస్‌ని రద్దుచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం


**రామ కిష్టయ్య సంగనభట్ల**

జ్వలింపచేసినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణదినోత్సవం ప్రారంభించబడింది. 2001 సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అనునిత్యం గృహోపకరణాలైన లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవనయానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలుసహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు, ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెనవేసుకొని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. వృధాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్సవం లక్ష్యం. ఇష్టారాజ్యంగా ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం, భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ పొదుపుపై అదుపులేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన అవసరం ఉంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతిది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా గడవదంటే అతిశయోక్తికాదు. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేది ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వశాఖలో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశంచేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలనుపెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్‌వంటి ఇంధనాలపైమరలడం, అన్ని వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది.

# వృద్ధులకు ఇంకా తప్పని క్షయ ముప్పు!

**డాక్టర్ బి. రామకృష్ణ**

భారతదేశంలో వృద్ధుల జనాభా అనూహ్యమైనరీతిలో విస్తరిస్తోంది. జాతీయ స్థాయిలో యూఎన్‌ఎఫ్‌పీఏ ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023 ప్రకారం అరవై ఏళ్లపైబడిన జనాభా శాతం మొత్తం జనాభాలో 2021లో 10.1శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15 శాతానికి పెరుగుతుందని అంచనా. శతాబ్ది చివరినాటికి దేశంలోని మొత్తం జనాభాలో 36శాతం వరకు ఉండగా, 2036 నాటికి 15శాతానికి పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి హక్కులను, స్వేచ్ఛా జీవితాన్ని గౌరవించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యపరంగా వారికి తగిన భద్రత కల్పించవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా క్షయరోగ వ్యాప్తి వృద్ధుల పాలిట మహమ్మారిగా దాపురిస్తోంది. ప్రతిఏటా 25లక్షల మంది భారతీయులు క్షయ పీడితులవుతున్నారు. రోజూ సగటున వెయ్యిమంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత్‌లోని జాతీయ క్షయ వ్యాప్తి సర్వే 2021 ప్రకారం 55 ఏళ్లుదాటిన వృద్ధుల్లో ప్రతి లక్షమందిలో588 మంది క్షయ పీడితులవుతున్నారని తేలింది. అంటే జాతీయ సగటు వ్యాప్తి 316కన్నా ఇది దాదాపు రెట్టింపు అని చెప్పవచ్చు. వృద్ధుల్లో క్షయవేగంగా వ్యాపిస్తోందని చెప్పే మొట్టమొదటి ప్రారంభ సర్వేఇదే. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, అమెరికా ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్, సమన్వయంతో వయోవృద్ధులపై క్షయ ప్రభావం అంచనావేయడమైంది. వయసును బట్టి క్షయ నివారణ మార్గ దర్శకాలను రూపొందించడం అవసరమౌతోంది. క్షయపీడితులైన వయోవృద్ధులను ఇంటర్వ్యూ చేయగా, తమ జీవితయాత్ర అడుగడుగునా క్షయ నివారణ సవాళ్లతో నిండిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. మొదట అంత్యంత తక్కువ స్థాయిలో లక్షణాలు కనిపించాయన్నారు. దగ్గు, అలసట, బరువుతగ్గడం, ఈ లక్షణాలు ఇతర వ్యాధులకు సంబంధించినవన్న అపోహ పడేవారమని లేదా ఇవి సాధారణ వృద్ధాప్య సమస్యలని భావించేవారమన్నారు. మొత్తం మీద వృద్ధుల్లో క్షయ వ్యాధిని గుర్తించడం చాలా ఆల్యమౌతోంది. ఒకసారి గుర్తించాక వృద్ధుల్లో డయాబెటిక్‌వంటి సహ సంబంధ వ్యాధులతో క్షయనివారణ సంక్లిష్టంగా తయారౌతోంది. ఔషధాల మోతాదు పెరగడమే కాకుండా దుష్ప్రభావాల సంభావ్యత మరింత పెరిగిపోతోంది. ఫలితంగా క్రమపద్ధతి లేని చికిత్సతో ఫలితాలు ఫేలవుతున్నాయి. మరణం కూడా సంభవించే పరిస్థితిఏర్పడుతోంది. కొందరు క్షయ పీడితులైన వృద్ధులు సామాజిక, భావోద్వేగ ఆసరా లేక జీవించడంపై విరక్తి చెందుతున్నారు. వైద్యసేవలు వీరికి అందుబాటులో ఉండడంలేదు. కుటుంబంలో వీరిపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవారు కరవయ్యారు. ఉదాహరణకు గ్రామీణ ప్రాంతాల్లోను, కొండాకోనల్లోను ఎవరి సహాయం లేక తమంతట తాము ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేసుకోవడానికి ఎన్నో వ్యయ ప్రయాసలు ఎదుర్కోవలసి వస్తోంది. వైద్యపరంగా సరైన సమాచారం వీరికి అందడంలేదు. మౌలిక సౌకర్యాల విషయంలోనూ అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారు. వృద్ధులు కోలుకోవడానికి పుష్టికరమైన ఆహారం అవసరం



కానీ అలా సమకూరే పరిస్థితులు తక్కువ. వీటిన్నింటికీ కారణం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని వారు కోల్పోవడమే. అరవై దాటిన వృద్ధులు చాలావరకు పనిచేయలేని పరిస్థితిలో ఉంటారు. ఏదో కొంతడబ్బు దాచుకోవడం లేదా కుటుంబీకులపై ఆధారపడడం వల్లనే వారి జీవనం గడుస్తుంది. వృద్ధుల కోసం సాంఘిక సంక్షేమ పథకాలు ఉన్నా వారికి సరిగ్గా అందుబాటు కావడం లేదు. సామాజికంగా వారు ఒంటరివారు కావడం, ఆరోగ్యం లోపించడాన్నిబట్టి ప్రపంచ ఆరోగ్యసంస్థ వృద్ధాప్యాన్ని ప్రత్యేకంగా గుర్తిస్తోంది. ఈ విషయంలో ప్రపంచ దేశాలకు సూచనలు అందిస్తోంది. వృద్ధుల్లో చాలామంది కావలసిన ప్రయోజనాలకు దూరమవుతున్నారు. భార్యలు లేదా కుటుంబీకులు కోల్పోయిన ఒంటరివారవుతున్నారు. తమకు ఏ ఉపయోగం ఉండడం లేదనే ఆందోళన వారిని పీడిస్తుంటుంది. అందువల్ల వృద్ధులకు అప్యాయతతో కూడిన స్నేహపూర్వక క్షయనివారణ చికిత్సలను ఎలా రూపొందించి అందించవచ్చు? వారిని అక్కున చేర్చుకుని ఆసరా కల్పించి చికిత్స అందించే వారు ఎవరు? అన్నప్రశ్న ఎదురవుతున్నాయి. మొదట వారిలో క్షయవ్యాధిని దూరం చేయడం తక్షణ కర్తవ్యం. చిన్నచిన్న రుగ్మతల నివారణతో పాటు మానసికంగా భౌతికంగా ఆరోగ్యపరంగా పటిష్టంగా ఉండేలా బహుముఖ ఆరోగ్య భద్రత చేకూర్చాలి. దీనివల్ల అనారోగ్య సమస్యల నివారణకు అనేక మంది వైద్యులను ఆశ్రయించేపరిస్థితి వృద్ధులకు తగ్గుతుంది. వృద్ధుల్లో క్షయపట్ల వైద్యపరమైన అవగాహన పెంపొందేలా అన్ని స్థాయిలో వైద్యనిపుణులు బాధ్యతలు తీసుకోవాలి. వృద్ధుల్లో వ్యాధిని గుర్తించడానికి కఫాన్ని సేకరించే పద్ధతి సమర్థంగా అభివృద్ధి చెందాలి. ఆయా సౌకర్యాలు ఇవన్నీ విస్తృతంగా కల్పించివారిని ప్రత్యేకంగా సంరక్షించేలా చూడాలి. వృద్ధుల్లో క్షయవ్యాధిని గుర్తించి మెరుగైన వైద్యచికిత్స కోసం స్పష్టమైన మార్గదర్శకాలు అందించే సాంకేతిక, కార్యచరణ నిబంధనలు అమలు చేయాలి. ఉదాహరణకు నమూనాలసేకరణ నిబంధనలు, సహసంబంధ వ్యాధులపై సమగ్ర అంచనా, ఔషధ మోతాదు సర్దుబాటు, ఇలాంటివన్నీ అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. క్షయపీడిత వృద్ధుల ఫలితాలను బట్టి సామాజిక ఆర్థిక అవసరాలను తీర్చే ఆసరా కల్పించాలి. ఔషధాలను నేరుగావారికి ఇళ్లకే చేర్చలాచూడాలి. వయసుబట్టి ప్రతిస్పందించే తోటివారి మద్దతువృద్ధులకు చాలాఅవసరం. వయసు గ్రూపుల వారీగా క్షయవ్యాప్తి ఎలా ఉందో నిర్ధారించడానికి సరైన డేటా సేకరణ అవసరం. ఈడేటాలో వృద్ధులను వేరే గ్రూపుగా చేర్చాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థఅంచనాల ప్రకారం 2006లో ప్రపంచమొత్తం దాదాపు 1.5మిలియన్ మంది క్షయవ్యాధి వల్లనే చనిపోయారు. ఇది కాకుండా హెచ్ఐవితో టిబి 2 కలిసి మరో2,00,000 మంది చనిపోయారు. ఒక్క అమెరికాలోనే 2007లో మొత్తం 13,293 టీబీ కేసులు నమోదయ్యాయి. అయితే అమెరికాలో జాతీయ స్థాయిలో క్షయ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టడంతో గత పదేళ్లలో అక్కడ క్షయ కేసులు తగ్గుముఖం పట్టాయి. వాస్తవానికి 1953లో జాతీయస్థాయిలో నమోదు చేపట్టిన తరువాత2007లో క్షయపీడితుల సంఖ్యతగ్గింది. అయితే వృద్ధుల్లో మాత్రం విచక్షణారహితంగా టిబికేసులు పెరుగుతున్నాయి వృద్ధుల్లో టిబిలక్షణాలు స్వల్పంగాలేదా అదృశ్యంగా ఉండటంతో మొదట్లోనే గుర్తించడం కష్టమవుతోంది. యువకులతో పోల్చి చూస్తే వృద్ధుల్లో టిబి మరణాల రేటు ఆరు రెట్లు ఎక్కువగా ఉంటోంది. వృద్ధుల్లో టిబిసమస్యను పరిష్కరించలంటే వ్యాధి గుర్తింపు పట్ల అవగాహన కల్పించాలి. వృద్ధుల్లోని టిబి కేసుల్లో మూడొంతులు శ్వాసకోశానికి సంబంధించే ఉంటాయి. ఎముకలు, కీళ్లతో సహా ముఖ్యంగా వెన్నుపూసకు, జననేంద్రియ మార్గాలకు సోకే టీబీ కేసులతో పాటు ఊపిరితిత్తు క్షయవ్యాధి సర్వసాధారణం. క్షయను నియంత్రించడానికి ఆరోగ్యరంగాన్నిప్రక్షాళన చేయాల్సిన అవసరముంది. ప్రాథమిక ఆరోగ్యభద్రతను ఇందులోచేర్చాలి.

## ప్రజావాక్కు



### మహాలక్ష్మితో మహిళల ఆనందం

తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం 'మహాలక్ష్మి' పేరిట ఆర్టీసీబస్సులలోమహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ఉచిత ప్రయాణం కల్పించడంలో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు. నగరాల్లో పనిచేసే మహిళలు, విద్యార్థులు ఈ సౌకర్యాన్ని విరివిగా ఉపయోగించుకుంటున్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం నుంచి రోడ్లు నిర్మించినను, ఆదాయం రావడం లేదని ఆర్టీసీ బస్సులను రద్దుచేయడం జరిగింది. దీనివలన గ్రామీణ ప్రజలు చాలాఇబ్బందులు పడుతూ మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే అధిక రేట్లు చెల్లించి ప్రయాణం కొనసాగించారు. కావున నూతన రాష్ట్ర ప్రభుత్వం రద్దు కాబడిన బస్సులను నడిపితే గ్రామీణ మహిళలు, విద్యార్థినిలు ఉచితంగా బస్సు ప్రయాణం చేయడం వలన మహాలక్ష్మి పథకానికి పరిపూర్ణత ఏర్పడుతుంది.

-కీర్తన, హైదరాబాద్

### ప్రజాస్వామ్య పునరుద్ధరణ

కాశ్మీర్ విషయంలో సుప్రీం సముచితమైన తీర్పు ఇచ్చింది. అయితే75యేళ్లభారత స్వాతంత్రఅధ్యాయంలో చాలావరకు కాశ్మీర్ అస్థిరతను హింసను ఎదుర్కొన్నది. అయితే ఇక్కడ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి. ఆర్టికల్ 370 అనేది కాశ్మీర్‌కి సంబంధించిన రాజ్యాంగ పరిషత్తు అమలులో ఉన్నప్పుడుఅవిమాత్రమే అనిగుర్తుపెట్టుకోవాలి. ఇప్పుడు ఆర్టికల్ 370అనేది ఎరత వరకు అవసరం అనేప్రశ్న ప్రభుత్వాలు అనుసరించిన ఊగి సలాట విధానాల వల్లనే కాశ్మీర్ ప్రజలు అస్థిరతనుద్వేషం భావనను కలిగిఉన్నారు. అయితే ఇప్పుడు అక్కడ జరగవలసింది ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌర పరిపాలన, ఉపాధి అంతేకాదు ప్రకృతిని హరించని అభివృద్ధి.

-భారత అవినాష్, జనగామా

### రాజకీయాల్లో అభిమానం చాలదు

పవన్ కల్యాణ్ సొంత రాష్ట్రంలో సొంత ఊళ్లో ఘోరంగా ఓడారు. అక్కడ చాలక తెలంగాణకు వచ్చి ఇక్కడా పోటీ చేశారు. ఇక్కడ అలాంటి పరాజయమే ఎదురైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పవన్ కల్యాణ్‌కు లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. హీరో ఇమేజ్ ఉంది. యువతకు ఆయన అంటే విపరీతమైన క్రేజ్. అయినా ఇవేమీ ఆయనను రాజకీయాల్లో హీరోగా నిలబట్టలేకపోయాయి.

-మిథునం, హైదరాబాద్

### తీర్పు సబబే

జమ్మూకాశ్మీర్, భారతదేశ స్వాతంత్ర్యం నుండి అనుభవించిన 370 ప్రకరణ, 2019 ఆగస్టు 5నాడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో చనిపోయిన తదుపరి ప్రతిపక్షాలు చుట్టూ చేరి తిరిగి జీవం పోస్తుందనే నమ్మకంతో ఉండినప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో 11/12 నాడు అంతిమ సంస్కారాలు జరిగాయి. అటు జమ్మూకాశ్మీర్ నాయకులు ఇటు దేశ ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టి జమ్మూకాశ్మీర్‌ను దేశ రాష్ట్రాల ప్రజలకు దూరం చేయడానికి పూనుకున్నాయి. భారతదేశ ప్రగతి, అభివృద్ధి పథకాలు 370 ద్వారా కాశ్మీర్ ప్రజలకు అందకుండా దేశ ప్రజలకు దూరం చేసి వారిని ఒంటరిని చేయాలని, పాకిస్థాన్‌తో కలిసి మెలిసి ఉండాలని ఇన్నాళ్లు ప్రతిపక్షాలు వేర్పాటువాదులు కృషి చేస్తూ వచ్చారు. దీనివల్ల నష్టపోయేదీ పార్టీలు కాదు కానీ స్థానిక ప్రజలే. అంతేకాకుండా ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి సాధించుకొని అఖండ కాశ్మీర్‌గా మార్చుకోవాలి. దానిని మోడీ ప్రభుత్వం తప్ప ఎవరికీ సాధ్యంకాదు అని ప్రజల భావం.

-డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, నల్గొండజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుఫాన్ రైతులకు భారీ నష్టాన్ని కలిగించింది. వరి, అరటి, మొక్కజొన్న, ఉద్యాన పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికి అందివచ్చి కల్లాల్లో ఉన్న పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిల్చాయి. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరి హారం, మద్దతు ధర అందించి విత్తనాలు, ఎరువులను సబ్సిడీలపై రైతులకు అందించాలి.

-భావన నరేష్‌చంద్ర, వానపల్లి

### అందుకే ఓడించారు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించలేకపోయింది. రూ.400 ఉండేదాన్ని దశలవారీగా పెంచుతూచివరికి 1200ల వరకుతీసుకొచ్చింది. పెట్రోలు ధరకూడా అలానే పెంచుతూవచ్చింది. 2014లో లీటరు 60 రూపాయలు ఉండేది. ఇప్పుడు వంద రూపాయలు దాటిపోయింది. వీటితోపాటు నిత్యావసర ధరలు కూడా బాగా పెరిగిపోయాయి. 9ఏళ్ల నుంచి ధరలను విపరీతంగా పెంచేసి పేద, మధ్యతరగతి ప్రజలను చావగొట్టి పడేసిన కేంద్ర పాలకులు తెలంగాణకు వచ్చి అన్ని ధరలు తగ్గిస్తామని ప్రచారం చేశారు. ఓట్ల కోసమే అని ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్ యాదవ్ ప్రమాణం



## వేడుకలకు హాజరైన ప్రధాని మోడీ, అమిత్‌షా ప్రభృతులు

**భోపాల్, డిసెంబరు 13:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ప్రమాణస్వీకారం చేసారు. ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా ఇతర ముఖ్యనేతలందరూ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. గవర్నర్ మంగుభాయ్‌పటేల్ మోహన్ యాదవ్‌తోపాటు ఇద్దరు డిప్యూటీలు రాజేంద్రశుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలతోకూడా ప్రమాణం చేయించారు. ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచి ఎన్నికయిన యాదవ్ శివరాజ్‌సింగ్‌ప్రభుత్వంలో కూడా మంత్రిగా పనిచేసారు. ఆర్ఎస్ఎస్‌తో అత్యంత సన్నిహిత సంబంధాలుండటమే కాకుండా ఒబిసి కేటగిరీకి చెందిన వ్యక్తికావడంతో హైకమాండ్ యాదవ్‌నే ఎంపికచేసింది. రాష్ట్ర జనాభాలో 48శాతం ఒబిసిలే ఉన్నారు. 58 ఏళ్ల మోహన్ యాదవ్ 2013లో ఇదే నియోజకవర్గంనుంచి మొదటిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తిరిగి 2018లో ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గంనుంచే మళ్లీఎన్నికయి చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాపని చేసారు. 20 ఏళ్లపాటు కమలం పట్టులో నడిచిన మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేకతను కూడా జయించి మళ్లీ పార్టీ భారీ మెజార్టీతోగెలిచిఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. 230 స్థానాల్లో 163 స్థానాలు గెలిచింది. చౌహాన్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించకపోవడంతోపాటు నరేంద్రమోడీ ప్రతిష్ట, పలుకుబడినే ఈ సారి ఎన్నికల్లో పార్టీ విజయానికి దోహదంచేసిందని చెపుతున్నారు. నాలుగు పర్యాయాలు సిఎం అయిన చౌహాన్ పాపులారిటీతోపాటు సంక్షేమపసథకాలు, ప్రత్యేకించి లాడ్లీ బెహనా ఎన్నికల్లో కీలకపాత్రపోషించాయి. మొత్తం మూడురాష్ట్రాల్లోను సిఎంలను కొత్త ముఖాలనే బిజెపి పరిచయం చేసి పెద్ద సాహసమే చేసింది. చౌహాన్ స్వయంగా యాదవ్ పేరును ముఖ్యమంత్రిగా ప్రతిపాదించారు.

ప్రమాణస్వీకారంలో ప్రధాని మోడీ, మాజీ సిఎం చౌహాన్‌తోపాటు బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, యుపిసిఎం యోగి ఆదిత్యానాథ్, మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే, ఉత్తరాఖండ్ సిఎం పుష్కరధామి, కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, నితిన్ గడ్కరీలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణస్వీకారానికి ముందు యాదవ్ భోపాల్ దేవాలయాన్ని సందర్శించారు. రాజా విక్రమాదిత్య పట్టణానికి చెందినవాడినని ఈ పట్టణం సుపరిపాలనకు నిదర్శనమన్నారు. ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాల సమక్షంలో ప్రమాణ స్వీకారంచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పాలనలో విద్య, ఆరోగ్యం, ఉపాధికల్పనరంగాల్లోను, అభివృద్ధిప్రాజెక్టులపైనా తమ ఫోకస్ ఉంటుందని అన్నారు. ఇక కార్యక్రమంలో డిప్యూటిసిఎం రాజేంద్ర శుక్లా, జగ్‌దీష్ దేవ్‌డాలు కూడా ప్రమాణం చేసారు. సామాజికవర్గాల సమతుల్యతలో భాగంగా వీరిద్దరిని ఎంపికచేసారు.

దేవ్‌డా మల్హార్‌ఘర్ నియోజకవర్గంనుంచి 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. దేవ్‌డా ఎస్సీ కేటగిరీ నాయకుడు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1990నుంచి ఆయన గెలుస్తూ వచ్చారు. చౌహాన్‌ప్రభుత్వంలో మంత్రిగాకూడాపనిచేసారు. 2020లో కొన్ని నెలలపాటు ఎంపి స్పీకర్‌గా కూడా కొనసాగారు. ఇక రాజేంద్ర శుక్లాపరంగాచూస్తే రేవాస్థానంనుంచి ఐదోసారి 21 వేల ఓట్ల మెజార్టీతో ఎన్నికయ్యారు. వింధ్యప్రదేశ్‌ప్రాంతంలో శక్తివంతమైన బ్రాహ్మణ నేతగా ఎదిగారు. కాంగ్రెస్‌కు పట్టున్న ఈ ప్రాంతంలో ఈసారి బిజెపి గెలిచింది. 59 ఏళ్ల శుక్లా మంత్రిగా అనేక పోర్టుఫోలియోలు నిర్వహించారు. కీలకమైన పరిశ్రమలు, విద్యుత్ శాఖలు కూడానిర్వహించారు.



# ఛత్తీస్‌గఢ్ సిఎంగా విష్ణుదేవ్ ప్రమాణం

## మరో ఇద్దరు డిప్యూటీలు కూడా..

**ఛత్తీస్‌గఢ్, డిసెంబరు 13:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్‌సాయి బుధవారం ప్రమాణ స్వీకారంచేసారు. ఆయనతోపాటే డిప్యూటి సిఎంలుగా అరుణ్‌సావో, విజయ్‌శర్మలు కూడా ప్రమాణస్వీకారం చేసారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వీరితోప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి చీఫ్ జెపినడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సిఎం హిమంతబిశ్వశర్మ, మాజీ సిఎం భూపేష్ భాగెల్ తదితరులు పాల్గొన్నారు. గిరిజన నేత విష్ణుదేవ్ సాయి ఎంపికప్రధాని కనుసన్నల్లోనే జరిగింది. గిరిజన జనాభా ఎక్కువ ఉన్నందున గిరిజనుడే ముఖ్యమంత్రి అయితే సజావుగా ఉంటుందని ప్రధాని సూచించారు. పార్టీకూడా మొత్తం 14 స్థానాల్లోను గెలిచింది. గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న సుర్గుజా ప్రాంతంలో 14స్థానాలు గెలిచింది. బస్తర్‌జిల్లాలో 12స్థానాల్లో ఎనిమిదింట గెలిచింది. ఇక విష్ణుదేవ్ డిప్యూటీల్లో ఒకరయిన ఆరుణ్‌సావో ఇతర వెనుకబడిన తరగతుల నాయకుడు. విజయ్‌శర్మ బ్రాహ్మణవర్గానికి చెందినవారు. 15 ఏళ్లపాటు ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగాపనిచేసిన రమణ్‌సింగ్‌ను రాష్ట్ర స్పీకర్‌గా ప్రకటించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ఆయన కీలక భూమిక పోషిస్తారని, రాజ్‌పూత్ వర్గానికి చెందినవారుకాదంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆయన అవసరం ఎంతో ఉంటుందని పార్టీ భావించింది. కొత్త ఎంపికలనుంచి ఎలాంటి ముఠా పోరులేకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకుంది. బిజెపి విష్ణుదేవ్‌సాయి, అజిత్‌జోగిలు ఛత్తీస్‌గఢ్‌లోని మొదటి గిరిజన ముఖ్యమంత్రులుగా చెప్పుకోవచ్చు. అయితే జోగి గిరిజనుడు కాదన్న కోర్టు వ్యాజ్యాలు నడుస్తున్నాయి.

అజిత్‌జోగి ఎస్టీ హోదాను ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో సవాల్‌చేసారు. దీనితో హైకోర్టు ఒకకమిటీ ఏర్పాటు చేసి ఈ అంశాన్ని పరిశీలించాలని ఆదేశించింది. దీనివల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక గిరిజన ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ నిలిచారు.




## టిఎంసి మాజీ ఎమ్మెల్యే, వ్యాపారుల

# ఇళ్లపై ఐటి సోదాలు

**కోల్‌కత్తా, డిసెంబరు 13:** టిఎంసి పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ఇల్లు ఇతర ప్రాంతాల్లో ఆదాయపు పన్నుశాఖ అధికారులు విస్తృత సోదాలునిర్వహించారు. సోదాలు అసన్‌సోల్, దుర్గాపూర్,రాణిగంజ్ ప్రాంతాల్లో ఈసోదాలునిర్వహించారు. కొన్నేళ్లనుంచి తన వ్యాపారాలకు సంబంధించి ఆయన ఆదాయపు పన్నులు కట్టడంలేదని అధికారులు పేర్కొన్నారు. దుర్గాపూర్‌కు ముందురోజే చేరుకున్న ఐటి అధికారులు ఈ వ్యాపారులు, మాజీ ఎమ్మెల్యే ఇళ్ల సంస్థలపై దాడులు నిర్వహించారు. బ్యాంకు నివేదికలు, వివిధ కీలక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. ఇతర స్థిరాస్తుల వివరాలను కూడా ఆరాతీస్తున్నట్లు తేలింది. టిఎంసి మాజీ ఎమ్మెల్యే సోహ్రాబ్ ఆలీ ఇతర వ్యాపార వేత్తలు భారీ ఎత్తున పన్ను ఎగవేతకు పాల్పడుతున్నట్లు తేలింది. కొన్నేళ్లుగా అసలు పన్నులే చెల్లించడంలేదని ఐటి అధికారులు గుర్తించారు. కేంద్ర దళాల సిబ్బందిని భారీ ఎత్తున మొహరింపచేసారు. సోదాలు జరుగుతున్న అందరి ఇళ్లవద్దకూడా సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కనిపించారు.

## 'ఆ పొగ గొట్టాన్ని లాక్కొని ..

# బయటపడేశా'

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** బుధవారం లోక్‌సభలో ఇద్దరు దుండగులు గందరగోళం సృష్టించారు. వారు వెంట తెచ్చిన వస్తువులు విడుదల చేసిన గ్యాస్ సభ అంతా ఆవరించింది. సభా కార్యాకలాపాలు జరుగుతోన్న సమయంలో లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు రావడం తీవ్రకలకలం రేపింది. వారిని అడ్డుకోవడంలో కాంగ్రెస్ ఎంపీ గుర్జీత్ సింగ్ ఆజ్లా చాకచక్యంగా వ్యవహరించారు. ఆయన ఒక దుండగుడి వద్ద ఉన్న పొగ గొట్టాన్ని స్వాధీనం చేసుకున్నారు. సభలోకి దూసుకొచ్చిన వ్యక్తి చేతిలో ఉన్న వస్తువు నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. అతడినుంచి లాగి దానిని బయటకు విసిరేశారు. ఈఘటన అతి పెద్ద భద్రతా వైఫల్యం' అని గుర్జీత్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ఎంపీలు పరుగుదీశారు. మరికొందరు ఆ దుండగులను పట్టుకున్నారు.అనంతరం భద్రతా సిబ్బందికి అప్పగించారు.ఈఘటనపై పలువురు ఎంపీలు, నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లోక్‌సభలో భద్రతా వైఫల్యానికి సంబంధించిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పార్లమెంట్‌పై దాడి ఘటనకు 22 యేళ్లు..

## అమరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** 22 యేళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు భారత పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడి చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన ఈ దాడిలో 9 మంది అమరులయ్యారు. వారికి బుధవారం యావత్ దేశం నివాళులర్పించింది. పార్లమెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని నరేంద్రమోడీ, స్పీకర్, కేంద్రమంత్రులు సహా ప్రతిపక్ష నేతలు అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమరుల కుటుంబాలను ప్రధాని ఓదార్చారు. అటు అమరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. 22 యేళ్ల క్రితం డిసెంబరు 13న మన ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. తొమ్మిది మందిని పొట్టనబెట్టుకున్నారు. వారిని ధైర్యంగా ఎదుర్కొన్న భద్రతా బలగాలు ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. ఈ ఘటనలో తమ ప్రాణాలు అర్పించిన వీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు.

# ఇజ్రాయెల్‌కు ఎదురుగాలి మొదలైంది: జోబైడెన్



**వాషింగ్టన్, డిసెంబరు 13:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలైన తర్వాత తొలిసారి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వరం మారింది. ఆయన కఠిన పదజాలంతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహును హెచ్చరించింది. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ప్రపంచవ్యాప్తంగా మద్దతు ఉందని, కానీ క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా విచక్షణా రహితంగా చేస్తున్న బాంబింగే దీనికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డంపడుతోందన్నారు. అక్కడి ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది. నెతన్యాహు ఓ నిర్ణయం తీసుకోవడానినన అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది. కొన్ని విషయాలను బిబి (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను అనుకొంటున్నాను. కానీ ఆయన వార్ కేబినెట్, నేషనల్ సెక్యూరిటీ మినిస్టర్ బెన్ గ్విర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయెల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ ఆ దేశానికి ఐరోపా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది. వారు గాజాలో జరుపుతున్న విచక్షణా రహిత బాంబింగ్ కారణంగా ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవడం మొదలైంది అని వ్యాఖ్యానించారు. అమెరికాపై 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయెల్ పెద్దగా నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు.

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మధ్య అభిప్రాయభేదాలు మరోసారి బయటపడ్డాయి. తాజాగా బైడెన్ బహిరంగ వ్యాఖ్యలు ఈ విషయాన్ని చెబుతున్నాయి. మరోవైపు అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరించారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయెల్ ఆగ్రహంగా ఉంది.

# హమాస్ దళాల జలసమాధి



## గాజా సొరంగాల్లోకి సముద్రపు నీరు!

**జెరుసలెం, డిసెంబరు 13:** హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం మొదలుపెట్టింది. దీనిలో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటి విడుదలను మొదలుపెట్టింది. ఈ ప్లాన్ తొలిదశలోనే ఉందని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. వీటిల్లో నీరు నింపే ప్రణాళిక పూర్తికావడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ దెబ్బకు హమాస్ దళాలు నక్కిన ఛాంబర్లు, బందీలను దాచిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కాకపోతే గాజాలోకి వచ్చి చేరే సముద్రపు నీరు కారణంగా ఇక్కడి మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు ఉన్నాయి. ఇజ్రాయెల్ దళాలు ఈ సొరంగాలను దెబ్బతీయడానికి భారీగా బంకర్ విధ్వంసక బాంబుల వినియోగం, రసాయన ద్రవాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లనుపంపడం వంటి ఆప్షన్లను పరిశీలించాయి. తాజాగా ఐడిఎఫ్ చీఫ్ హెర్జి హల్వీ మాట్లాడుతూ, సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకుమించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా వద్దకు తరలించినట్లు కథనాలొచ్చాయి. మరోవైపు ఈ వ్యూహంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందిస్తూ, 'ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ నేను దానిని ధ్రువీకరించలేను. ప్రతి పౌరుడి మరణం విషాదకరమే. ఇజ్రాయెల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం ఇక్కడి వ్యాపారులకు పరిపాటి. 2015లో గాజాపట్టీ-సినాయ్ ద్వీపకల్పన మధ్య సొరంగాలను ధ్వంసం చేసేందుకు ఈజిప్ట్ సైన్యం మధ్యధరా సముద్రం నీటిని వీటిల్లోకి వదిలింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని పంప్ చేశారు. ఆ తర్వాత ఈ సముద్ర నీటిని చేపల పెంపకానికి వాడారు. ఈ చర్యను అప్పట్లో చాలా పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. కానీ ఆ ప్రాంతంలోని నేల దెబ్బతిందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక పేర్కొంది. తాము ఇజ్రాయెల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు సిసి అప్పట్లో తెలిపారు.

# దుబాయ్ పోలీసుల అదుపులో 'మహాదేవ్' యజమాని



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశంలో ఇటీవల కలకలం సృష్టించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ మనీలాండరింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యాప్ యజమానుల్లో ఒకరైన రవి ఉప్పల్‌ను దుబాయ్‌లో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇడి అభ్యర్థన మేరకు ఇంటర్‌పోల్ జారీచేసిన రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా అతడిని దుబాయ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు అధికారిక వర్గాలు బుధవారం వెల్లడించాయి. రవి ఉప్పల్‌ను గత వారమే అదుపులోకి తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. అతడిని భారత్‌కు తీసుకొచ్చేందుకు దుబాయ్ అధికారులతో ఇడి సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపాయి. ఇక మరో యజమాని సౌరభ్ చంద్రఖర్ కోసం కూడా దుబాయ్ పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్‌లోని భిలాల్ ప్రాంతానికి చెందిన రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్ దుబాయ్ కేంద్రంగా భారత్‌లో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అయితే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో వీరు మనీలాండరింగ్‌కు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో ఇడి రంగంలోకి దిగింది. ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న కోల్‌కతా, భోపాల్, ముంబై వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించగా, రూ.వందల కోట్లలో అక్రమ నగదు బయటపడింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు ఇడి గుర్తించింది. ఈ కేసులో ఇడి ఇప్పటికే ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. రవి ఉప్పల్‌కు వనౌటు దేశ పాస్‌పోర్ట్ ఉందని, దాన్ని ఉపయోగించి అతడు పలు దేశాల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నాడని దర్యాప్తులో తేలినట్లు ఇడి పేర్కొంది. అయితే అతడు భారత పౌరసత్వాన్ని వదులుకోలేదని, దీనిపైనే ఆస్ట్రేలియా వీసా కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపింది. ఇక ఈ యాప్ మరో ప్రమోటర్ అయిన సౌరభ్ చంద్రఖర్ వివాహం ఈ యేడాది ఫిబ్రవరిలో యుఇఎలో ఘనంగా జరిగింది. ఇందుకు రూ.200 కోట్లు ఖర్చు చేసినట్లు ఇడి గుర్తించింది. అతడి పెళ్లికి బాలీవుడ్‌లోని ప్రముఖ సెలబ్రిటీలు కూడా హాజరైనట్లు ఇడి తన ఛార్జ్‌షీట్‌లో వెల్లడించింది. ఈ కేసులో రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. ఆ తర్వాత ఇడి అభ్యర్థన మేరకు వీరిద్దరిపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీచేసింది. అయితే ఈ మనీలాండరింగ్ ఆరోపణలను రవి ఉప్పల్, సౌరభ్ చంద్రఖర్ ఖండించారు. మహదేవ్ యాప్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని, దాన్ని శుభమ్ సోని అనే వ్యక్తి నడిపిస్తున్నాడని చెప్పారు. మరోవైపు ఈ బెట్టింగ్ యాప్ వ్యవహారంలో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌పైనా ఆరోపణలు వచ్చిన విషయంవిదితమే. ఈయాప్ ప్రమోటర్లు బఘేల్‌కు రూ.508 కోట్లు చెల్లించినట్లు క్యాష్ కొరియర్ ఆసిమ్ దాస్ తన వాంగ్మూలంలో చెప్పాడని ఇడి ఆరోపించింది. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆసిమ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.5 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ డబ్బును తనకు శుభమ్ సోని ఇచ్చాడని ఆసిమ్ చెప్పినట్లు ఇడి వెల్లడించింది.

# ఆ నలుగురు ఎవరు?



**న్యూఢిల్లీ,డిసెంబరు13:** పార్లమెంటులోపల బయట భయభ్రాంతులకు గురిచేసిన దుండగులు ఎవరు? కట్టుదిట్టమైన వ్యవస్థ ఉన్నప్పటికీ పొగగొట్టాలతో సభలోనికి ఎలా వచ్చారనే విషయం మిస్టరీగా మారింది.లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలోనే ఓ వ్యక్తి గ్యాలరీ నుంచి కిందకు దూకుతూ నినాదాలు చేయగా .. మరోవ్యక్తి ఒకరకమైన పొగను వదలడం కలవరం సృష్టించింది.ఇదే సమయంలో పార్లమెంటు బయట మరోసారి ఇద్దరు దుండగులు ఈ తరహాలోనే ఆందోళనలు చేశారు. వీరందర్నీ అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లోక్‌సభ లోపల పట్టుబడిన వారు కర్ణాటకు చెందిన సాగర్ శర్మ, మనో రంజన్‌గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిద్దరూ మైసూర్‌కు చెందిన వారని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. పార్లమెంటు బయట నిరసన చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు. రంగురంగుల పొగను వెదజల్లుతూ ఆందోళనకు దిగిన వీరిద్దరినీ ట్రాన్స్‌ఫోర్టు భవనం ముందు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్నమహిళ హరియాణలోని హిసార్‌కుచెందిన నీలం(42) కాగా, మరోవ్యక్తి మహారాష్ట్ర లాతూర్‌కుచెందిన ఆమోద్ శిందే(25)గా వెల్లడించారు. పార్లమెంట్‌లోపల, వెలుపల జరిగిన ఈ ఘటనకు సంబంధించి ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దర్యాప్తు చేస్తుందని అధికారులు వెల్లడించారు. లోపలికి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ఓ ఎంపీ సిఫార్సుతోనే వారిద్దరు లోనికి చేరినట్లు తెలుస్తోంది. అయితే కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ వాయువు వెదజల్లే గొట్టాలను ఎలా తీసుకెళ్లరనేది మిస్టరీగా మారింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమే అని పలువురు ఎంపీలు అభిప్రాయపడుతున్నారు.

# 3నెలల నుంచే పాసులకోసం యత్నం

**న్యూఢిల్లీ,డిసెంబరు13:** లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. దీనిపై కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సభా కార్యకలాపాలు జరుగుతున్న వేళ లోక్‌సభ లోకి దుండగులు దూసుకురావడం దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దీంతో స్పీకర్ ఓం బిర్లా విజిటర్స్ పాస్‌ల జారీపై నిషేధం విధించారు. సందర్శకులుగా వచ్చిన వ్యక్తులే ఈ ఘటనకు పాల్పడడంతో స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎవరైనా పార్లమెంట్‌ను సందర్శించాలనుకుంటే.. వారి నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యుడి పేరు మీద అభ్యర్థన చేసుకోవాలి. మొదట ఎంపీలు ఈ అభ్యర్థన చేసుకున్న వ్యక్తులు సమర్పించిన గుర్తింపు కార్డులు తనిఖీ చేస్తారు. భద్రతా పరమైన పరిశీలన కూడా ఉంటుంది. అలాగే పార్లమెంట్ కార్యాకలాపాలు వీక్షించేందుకు మూడు అంచెల భద్రతా వ్యవస్థను దాటాలి.

పార్లమెంటు ప్రవేశ ద్వారం వద్ద మోహరించిన సిబ్బంది. ఎలక్ట్రానిక్ యంత్రాల ద్వారా కఠినమైన భద్రతా తనిఖీ తర్వాతే వారు లోపలికి వెళ్తారు. ప్రస్తుతం విజి టర్స్ గ్యాలరీనుంచి సభలోకిదూకిన ఇద్దరు దుండగులది కర్ణాటక అని పోలీసు వర్గాలు వెల్లడించాయి. వారివద్ద బిజెప్ఠి ఎంపి ప్రతాప్ పేరు మీద జారీ అయిన పాస్‌లు ఉన్నాయని తెలిపాయి. దీంతో ప్రస్తుతం ఆయనపై విమర్శలు వ్యక్తం అవు తున్నాయి. ఆయను ప్రశ్నించాలని, భద్రతా ఉల్లం ఘనకు పాల్పడిన దుండగులు ఆయనకు తెలిసి ఉండొచ్చని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఒకవేళవారు ఆయనకు తెలిసి ఉండ కపోతే. పాస్‌లు ఎలా జారీచేశారని ప్రశ్నించారు. బాధ్యతారాహిత్యం క్షమార్హమైంది కాదన్నారు. ఈ విమర్శల నేపథ్యంలో ప్రతాప్ సింహా.. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి, తన వాదన వినిపించినట్లు మీడియా వర్గాలు వెల్లడించాయి. కొత్త పార్లమెంట్ వీక్షిస్తామనే వంకతో వారు పాస్‌లు పొందినట్లు తెలుస్తోంది. వారు మూడు నెలలపాటు ప్రయత్నించి పొందినట్లు తెలుస్తోంది. ఈ రోజుకు ముగ్గురు వ్యక్తులకు ఈ ఎంపీ పాస్‌లపై సంతకాలు చేశారని, అందులో ఒకరు మహిళ అనిసంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే ముందుగా పాస్‌లో ప్రస్తా వించ కుండా ఆ మహిళ బిడ్డతో రావడంతో ఆమె తిరిగి వెనక్కి వెళ్లిపో వాల్సి వచ్చింది. ఆమెకు ఈ దుండగులతో ఎలాంటి సంబంధం లేదని తెలుస్తోంది.

**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 14.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | Engineering Procurement and Construction పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి, డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."
* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.
అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)

# ఏ వర్గానికి న్యాయం చేశారో చెప్పండి సిఎంగారు!

## అంగన్‌వాడీలను కట్టుబానిసలుగా చూస్తున్న సర్కారు

## 40లక్షల పసికూనల పరిస్థితి దయనీయం

## మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజా

**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అంగన్‌వాడీలను కట్టుబానిసలుగా చూస్తున్న జగన్‌రెడ్డి తీరు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలిచిందని తెదేపా సీనియర్ నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి మాటలమనిషి గానీ, చేతల మనిషికాదనటానికి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, సిబ్బందితో వ్యవహరిస్తున్న తీరే నిదర్శనమని పేర్కొన్నారు. బుధవారం ఇక్కడి తెదేపాజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.



అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం పట్టించుకోకపోవటంతో రాష్ట్రంలో 40లక్షలకుపైబడిన పసికూనల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. తెలంగాణతో సమానంగా అంగన్‌వాడీ సిబ్బంది జీతాలుపెంచి,కేంద్రాలను బాగుచేసినాణ్యమైనాహారం అందిస్తామన్న జగన్‌రెడ్డి నేడు అధికార బలంతో అంగన్‌వాడీ సిబ్బందిని భయపెడుతున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది నిరవధిక సమ్మెకు టిడిపి మద్దతు ఇస్తోందన్నారు. జగన్‌రెడ్డి మాటలు కోటలుదాటుతుంటే,,చేతలు మాత్రం తాడేపల్లిప్యాలెస్ గడప కూడా దాటటం లేదన్నారు. జగన్‌పాలనలో పసిపిల్లలు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాన్నికాపాడే అంగన్‌వాడీకేంద్రాలను సక్రమంగా నిర్వహించకపోవటం, అంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోవటం అందుకు నిదర్శనమన్నారు. అధికారంలోకి రాకముందు అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లను టిడిపి ప్రభుత్వంపైకి రెచ్చగొట్టిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ జీతభత్యాలు పెంచుతానని హామీఇచ్చాడని, తెలంగాణలోని అంగన్‌వాడీ సిబ్బందికంటే ఏపిలోని సిబ్బందికి ఎక్కువగా ఇస్తానని నమ్మబలికారన్నారు. తీరా సీఎం అయ్యాక వారి ముఖంచూడటానికి కూడ జగన్‌రెడ్డి ఇష్టపడటంలేదన్నారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో 18వేల అంగన్‌వాడీ కేంద్రాల్ని కొత్తగా నిర్మించటం జరిగిందని ఆలపాటి గుర్తుచేశారు. అంగన్‌వాడీల గౌరవవేతనాన్ని రూ.4,200 నుంచి రూ.10,500కు పెంచటం జరిగిందన్నారు. అంగన్‌వాడీ హెల్పర్ల జీతాన్ని రూ.6వేలకు పెంచామన్నారు. జగన్‌రెడ్డి పాలనలో అంగన్‌వాడీలకు కేవలం రూ.వెయ్యి మాత్రమే పెంచి,వారిని ఉద్ధరించినట్టు మాట్లాడుతున్నారన్నారు. సామాజిక పింఛన్ పెంపులో వృద్ధులు ,వికలాంగుల్ని జగన్‌రెడ్డి ఇలాగే మోసం చేశారన్నారు. సిబ్బందికి సంక్షేమ పథకాలు, పింఛన్, గ్రాట్యుటీలు అందించాలని సుప్రీం కోర్టు చెబుతున్నా, జగన్‌రెడ్డి అవేవీ వారికి ఇవ్వకుండా చేశారన్నారు.



### జగన్ ఎక్కడ ఆదేశిస్తే అక్కడ పోటీచేస్తా

### మంత్రి నాగార్జున

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాలకు అందుతున్నాయని రాష్ట్రమంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. ప్రజలు అభివృద్ధి చూసి ఓట్లేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గం మార్పు చేయడంపై ఎమ్మెల్యేలలో అసంతృప్తి లేదని, అందరూ మావాళ్ళేనని, జగన్ కోసం పనిచేస్తామని వెల్లడించారు. వేమూరి నుండి మూడుసార్లు జగన్ బొమ్మపై గెలిచాను... ఇప్పుడు సంతనూతలపాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా ఉన్నానన్నారు. జగన్ ఎక్కడ ఆదేశిస్తే అక్కడ నుండి పోటీకి సిద్ధమని మేరుగ ప్రకటించారు.

# తిరుమల సమాచారం

## 19న గోవిందుని ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### -18న విఐపి బ్రేక్ సిఫార్సులేఖలు తీసుకోరు

**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహణ చేయడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహాద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. 19న కోయిల్ ఆళ్వార్ తిరు



మంజనం సందర్భంగా 18వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు తీసుకోరు.

## శ్రీవారి సేవలో విశ్వవల్లభతీర్థస్వామి



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి సోదే వాదిరాజమఠంపీఠాధిపతి విశ్వవల్లభతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# అణ్వాయుధాల నివారణే లక్ష్యం

## ఐక్యరాజ్యసమితిలో సందేశం

### గుర్తింపు సాధించిన ఎయు ప్రొఫెసర్ కోలవెన్ను

**గజపతినగరం, డిసెంబరు 13 ప్రభాతవార్త :** విశాఖపట్నం ఆంధ్ర యూనివర్శిటీలో ఆయనో సబ్జెక్టుకు సీనియర్ ప్రొఫెసర్...ఉన్నత విద్యావంతుడు..మిగిలిన ప్రొఫెసర్‌లులా ఆయన యూనివర్శిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు, రీసెర్చ్ స్కాలర్లకు తరగతులు బోధనకే పరిమితం కాలేదు.సమాజం కోసం, సమాజ ఉద్ధరణ కోసం నిరంతరం పరితపించే అరుదైన మేధావిగా గుర్తింపును తెచ్చుకున్నారు. అణ్వాయుధాలు భారతదేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు ముప్పులా పరిణమించే ప్రమాదం ఉందని బలంగా నమ్ముతున్న ఆయన అన్వాయుధాల నివారణ కోసం నిరంతరం కృషి చేయడం ఆయన ప్రవృత్తిగా పెట్టుకున్నారు. ఈ విషయంలో ఆయన చేస్తున్న ప్రయత్నాన్ని, కృషిని గుర్తించిన ఐక్యరాజ్యసమితి అధికారులు సైతం ఆయనను ఆహ్వానించి ఆయన సూచనలను తీసుకుంటున్నారు. ఆయనే మన విశాఖపట్నం ఆంధ్రయూనివర్శిటీలో ఎకనామిక్స్ విభాగంలో అంతర్జాతీయ వ్యవహారాలు, వర్తకం, అక్కౌంటెన్సీ అంశాలను బోధించే సీనియర్ ప్రొపెసర్ కోలవెన్ను కనక కుమార్ చందు.అణ్వాయుధాల వల్ల కలిగే ప్రమాదాన్ని , నష్టాన్ని సమగ్రంగా అధ్యయనం చేసిన ఆయన ప్రపంచ వ్యాప్తంగా దీనిపై ప్రచారం చేసి అణ్వాయుధాల వినియోగాన్ని నివారించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ అంశంలో ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి అధికారులు ఆయనను ఆహ్వానించడంతో 2022లో ఒకసారి,తాజాగా మళ్లీ 2023 నవంబరు 28 నుంచి మూడు రోజుల పాటు మరో సారి ఐక్యరాజ్యసమితికి వెళ్లి తన అభిప్రాయాన్ని థీసిస్ రూపంలో సమర్పించి సందేశం కూడా ఇచ్చారు. అంతటితో ఆగకుండా ప్రపంచంలోని 193 దేశాల్లో నడుస్తున్న సామాజిక సంస్థల ప్రతినిధులతో సంబంధాలను ఏర్పరుచుకుని వారితో మమేకమై అణ్వాయుధాల నివారణ కోసం వారికి అవగాహన కలి ్పసు ్తన్నారు. జర్నలిజం, న్యాయ విద్యతో పూర్తిచేసిన ఆయన అంతకు ముందే ఐఐఎంలో కూడా విద్యను పూర్తిచేశారు.

# టిటిడి నిధులను కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి పనులకు వినియోగించవద్దు - హైకోర్టు

### - నిధుల మళ్లింపుపై మధ్యంతర ఉత్తర్వులు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులను తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్యం,రహదారుల నిర్వహణ కోసం వినియోగడంపై ఏపీ హైకోర్టు అభ్యంతరం వ్యక్తంచేసింది.దేవాలయ నిధులను ఎందుకు నగరాభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారంటూ ప్రశ్నించింది.దీనిపై ఏపీ విచారణ జరిపింది.టీటీడీ నిధుల మళ్ళించవద్దంటూ మధ్యాంతర ఉత్తర్వులు జారీ చేసింది.భారతీయ జనతా పార్టీ నాయకుడు,టీటీడీ బోర్డు మాజీ సంచాలకుడు భానుప్రకాశ్‌రెడ్డి టీటీడీ నిధులను తిరుమతి కార్పోరేషన్‌కు మళ్ళిస్తున్నారని,ఆ ప్రయత్నాన్ని నిలిపివేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేసారు.టీటీడీ నిధులను మళ్ళించడం దేవాదాయ చట్టం సెక్షన్ 111కు విరుద్ధం మని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు.అందుకు విరుద్ధంగా రూ.100కోట్లు తిరుపతి నగర పాలక సంస్థకు మళ్ళించారని పిటిషనర్ ఆరోపించారు.గతంలో ఇటువంటిది ఎన్నడు జరుగలేదని పేర్కొన్నారు.టీటీడీ నిధులను ఆ పరిధిలో అభివృద్ధిక,ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.నిధుల మళ్ళింపు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తూ, కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ పాలకమండలి దేవస్థానం నిధుల నుంచి తిరుపతి నగర పాలక సంస్థ ఏటా 1శాతం నిధులపై చేసిన తీర్మానాన్ని తిరస్కరించింది.

# తహాశీల్దార్ కార్యాలయంపై ఎసిబి దాడులు

### - లంచం తీసుకుంటూ పట్టుబడిన వీఆర్వో రవిశంకర్

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి** ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం తహశీల్దార్ కార్యాలయంపై బుధవారం ఒంగోలు ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా లంఛం తీసుకుంటూ వీఆర్వో రవిశంకర్ పట్టుబడిన ఘటనజరిగింది. మండలంలోని నాయుడుపాలెంలో వీఆర్వోగా పనిచేస్తున్న రావూరి రవిశంకర్‌ని ఇటీవల కాలంలో పోలవరం ఇన్‌ఛార్జి వీఆర్వోగా నియమించగా పోలవరం గ్రామ సర్వేనెంబరు 738/1లో 66 సెంట్లు, 739/2లో 22 సెంట్లు పై నెంబర్‌కి చెందిన నారాయణ సత్యవతి, పి.మనోహర్లు కొనుగోలు చేసి ఎర్రచందనం మొక్కలు నాటారు. ఈ పొలానికి తమ పేరుతో పాస్ పుస్తకాలు పంపిణీ చేయమని వీఆర్వోని కోరగా రూ.40వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడానికి ఇష్టం లేని రైతులు ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం ఏసీబీ అధికారులు రైతులు వేషాలతో వచ్చి భూ యజమాని దగ్గర నుండి లంచం తీసుకుంటున్న వీఆర్వో రవిశంకర్‌ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో ఒంగోలు ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసులు, సీఐలు సీహెచ్ శేషు, అపర్ణ, టీవీ శ్రీనివాసరావు, ఎస్సై నాగేంద్ర ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న ఎమ్మెల్యే నిమ్మల

## 27 దళిత పథకాలను ప్రభుత్వం అమలు చేయడం లేదు

### జగన్ మళ్లీ వస్తే గాలికి పన్ను- ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

**ప్రభాతవార్త: పాలకొల్లు.** రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం 27 దళిత స్కీములను అమలుచేయడంలో విఫలమైందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు నిరసన వ్యకం చేసారు. తన కార్యలయంలో ఈ మేరకు కరపత్రాలను విడుదల చేశారు. దళిత స్కీములను రద్దు చేయడమే కాకుండా దళితులపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అత్యాచారాలు, హత్యలు, శిరోమండలం వంటివి దారుణంగా పెరిగాయన్నారు. గత ప్రభుత్వంలో పాలకొల్లు నియోజక వర్గంలో 285 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు దళిత వాడల్లో జరిగాయని జగన్ ప్రభుత్వంలో ఒక్క రూపాయి రాలేదన్నారు. ఎస్సీ ఉప ప్రణాలిక నిధులను కూడా విడుదల చేయడంలేదన్నారు.

కార్యక్రమంలో తాళ్ళ నాగరాజు, ఎం. రత్నరాజు పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వం మళ్ళి అధికారంలోకి వస్తే గాలికి కూడా పన్ను వేస్తారని ఎద్దేవా చేసారు. స్థానిక 31వ వార్డులో బాబు షూరుటి, భవితకు గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా బాండులను పంపిణి చేసారు.



# అంగన్‌వాడీలపై కక్ష కట్టిన సిఎం

### టిడిపి నేత అచ్చెన్నాయుడు

**అమరావతి ,డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకపోగా, నిరసనలు చేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించటం జగన్‌రెడ్డి అధికారమదానికి నిదర్శనమని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. ఒక్కఛాన్స్ ఇస్తే తెలంగాణ కంటే ఎక్కువ జీతమిస్తానని ప్రగల్బాలు పలికిన జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్లవుతున్నా ఇచ్చిన హామీ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. పొరుగు రాష్ట్రంతో సమానంగా జీతంపెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్‌వాడీలకు సంక్షేమంలో కోట పెట్టారన్నారు. జీతాలు పెంచక, సంక్షేమం అందించక అంగన్‌వాడీలు ఎలా బలకాలి? అంటూ సర్కారును నిలదీశారు. ఇదేనారాజన్న పాలనంటే? అని దుయ్యబట్టారు. టిడిపిఅధికారంలో తమ పార్టీ అధినేత చంద్రబాబు రూ.4,200గా ఉన్న అంగన్‌వాడీల జీతానిన రూ.10,500 పెంచితే జగన్‌రెడ్డి వారిని మోసం చేశారన్నారు. అంగన్ వాడీలపై జగన్‌రెడ్డి కక్ష కట్టారన్నారు. వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులతో లాఠీ చార్జి చేయిస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే మెమో ఇచ్చి బెదిరిస్తున్నారన్నారు.

# 20లోగా మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలి


### రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్

**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగాఉన్న 25వేల ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు తక్షణమే నోటిఫికేషన్ విడుదలచేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం చుట్టుగుంటలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్‌రెడ్డి గత ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోయగ యువతకు ఇచ్చిన మెగా డిఎస్సీ, జాబ్ క్యాలెండర్‌ను తక్షణమే విడుదల చేయాలని, ఎపిపిఎస్సీ ఉద్యోగాల వయోపరిమితిని 47ఏళ్లకు పెంచాలని, గ్రూప్2 2వేల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 897 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వటం దారుణమని అని కూడా అధికారంలోకి వచ్చిన 4ఏళ్లతర్వాత రావటం అన్యాయమని అన్నారు.తాజాగా విడుదల చేసిన గ్రూప్1, గ్రూప్2 నోటిఫికేషన్లు కేవలం ఎన్నికల స్టంట్‌గా మాత్రమే ఉన్నాయన్నారు. కానీ ఓట్లు వేసిగెలిపించిన నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా ఈ నోటిఫికేషన్లు లేవని అన్నారు. ఈనెల 20 లోగామెగా డిఎస్సీ విడుదలచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం,నిరుద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 20 తర్వాత నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కొల్లికొండ వెంకట సుబ్రహ్మణ్యం, యువజన విభాగంప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,యువకులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని వలంటీర్లకు, ఐప్యాక్‌కు దోచిపెడుతున్న సర్కార్

### - మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు విమర్శలు

**అమరావతి, డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల సొమ్మును వలంటీర్లకు, ఐప్యాక్‌కు దోచిపెట్టటమే వైకాపా ప్రభుత్వం తన పనిగా చేస్తోందని, జగన్‌రెడ్డికి ఆయన పార్టీకి ఉన్న అజెండా దోపిడీ చేయటమేనని తెదేపా సీనియర్ నేత,పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. వైకాపాలో దళిత, బిసి ఎమ్మెల్యేలు ఎవరికైనా స్వేచ్ఛ ఉందా? అని నిలదీశారు. బుధవారం పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గెలిచినప్పటి నుంచ ఎంత మంది బిసి,దళిత ఎమ్మెల్యేలు నేరుగా జగన్‌రెడ్డిని కలిసి తమ నియోజకవర్గ సమస్యలు చెప్పుకున్నారు? అని ప్రశ్నించారు.. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను బదిలీ చేసినట్టు జగన్‌రెడ్డి తన పార్టీ ఎమ్మెల్యేలు ,మంత్రుల్ని ట్రాన్స్ ఫర్ చేస్తున్నారని అనాననరు. ఒకచోట పనికిరాని వారిని మరోచోటకు పంపుతుంటే ప్రజలేమో ఎవరైనా ఒకటే కదా అని అంటున్నారని అన్నారు. తనపార్టీ ఎమ్మెల్యేలతోపాటు, ఆయనపై కూడ ప్రజల్లో అదే దురభిప్రాయం ఉందనే వాస్తవాన్ని జగన్‌రెడ్డి గ్రహించాలన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము కొన్ని సద్విమర్శలు చేస్తున్నాంకానీ,జగన్‌రెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి ఏ నియోజకవర్గం మారినా, ఎక్కడ పోటీచేసినా, మాకేమీ నష్టం లేదన్నారు. ఓడిపోయే వారు ఎక్కడ పోటీచేస్తే మాకేంటి? అని అన్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో ఓటమి చవిచూసిన వ్యక్తి వచ్చే ఎన్నికల్లోఅంతకంటే దారుణమైన పరాజయం చవిచూస్తారన్నారు. జగన్‌రెడ్డి ఒకవైపు లోలోన ఓటమి బాధతో కుమిలిపోతూ, పైకి మాత్రం ఇంకా వైనాట్ 175 అంటున్నారని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో ఓటమి మూటగట్టుకున్న జగన్‌రెడ్డి .వచ్చే ఎన్నికల్లో అంతకంటే దారుణమైన పరాజయం చవిచూడటం ఖాయం అన్నారు. 40ఏళ్లకు పైగా టిడిపి ప్రజల అభిమానంతో గొప్ప స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకుందని గ్రహించాలని, వైకాపా స్ట్రక్చర్ వలంటీర్లు,ఐప్యాక్ సంస్థే అన్నారు. వేలకోట్ల ప్రజల సొమ్మును వలంటీర్లకు, ఐప్యాక్ సంస్థకు దోచిపెడుతూ, ఆ వ్యవస్థల్ని నమ్ముకుని జగన్‌రెడ్డి మిడిసిపడుతున్నారని అన్నారు.



## వైఎస్సార్ సుజల ధారతో ఉద్దానం భవిష్యత్తు భద్రం

**శ్రీకాకుళం, డిసెంబర్ 13 ప్రభాతవార్త** దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న ఉద్దానం ప్రజలకు ఈ ప్రాజెక్టు ఒక వరంలా మారనుంది. ఎంతో మంది నాయకులు వచ్చి వెళ్లారు కానీ ఇదంతా కేవలం జగన్‌కు మాత్రమే సాధ్యమైందని, కనుక జగన్ చేయగలిగారని ప్రజల యువాచా. శ్రీకాకుళం ప్రజలకు అంకితం ఇస్తూ ఈ నెల 14న ఈ ప్రాజెక్ట్ సిఎం జగనన్న ప్రారంభించనున్నారు. ఇక వాటర్ ప్రాజెక్ట్ వివరాల్లోకి వెళితే మొత్తం ప్రాజెక్టుకు 700 కోట్లు ఖర్చు పెట్టి భారీస్థాయిలో 1045.639 కిలోమీటర్ల పైపులైన్‌లతో 53 సంపులు, 27 సర్ఫేస్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 18 అండర్ గ్రౌండ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 249 ఓవర్‌హెడ్ ట్యాంకులు కట్టి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న హిరమండలం వంశధార రిజర్వాయర్ నుంచి నీరు పంప్ చేస్తూ 807 గ్రామాలు, 6.78 లక్షల మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో బాధ పడుతున్న ఉద్దానం ప్రజలకు ఈ ప్రాజెక్ట్ ఒక వరంలా మారనుంది. ఈ ప్రాజెక్టు మరియు వైఎస్ జగన్ పేరు ఉద్దానం ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.


# వైఎస్సార్సీ కాంగ్రెస్ యువజన విభాగం

### రాష్ట్ర అధ్యక్షునిగా బైరెడ్డి సిదార్ధరెడ్డి



**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సా ఆర్ కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా బైరెడ్డి సిదార్ధరెడ్డి నియమితులయ్యారు.రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకనుగుణంగా ఈ నియామకం జరిగింది.ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉపాధ్యక్షులుగా కొండా రాజీవ్‌గాంధీ, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని నియమించారు. వీరితో పాటు మొత్తం 64మందితో నూతన కమిటీని నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది. పార్టీ యువజన విభాగం అధ్యక్షునిగా నియమితులైన బైరెడ్డి సిద్దార్ధ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.ముఖ్యంగా యువజన,విద్యార్ది వర్గాలకు ఆయన అండగా ఉంటున్నారన్నారు.యువత అత్యధిక ఉద్యోగ,ఉపాధి అవకాశాలు గత నాలుగున్నర ఏళ్ళలో కల్పించి చరిత్రకు ఎక్కిన ఘనత సీఎం జగన్‌దన్నారు.రాష్ట్రంలో తమ పార్టీ యువజన విభాగం అత్యంత పటిష్టంగా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్ళీ సీఎం జగన్ అన్నారు.జగన్ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తమ పార్టీ విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తుందన్నారు.ప్రభుత్వరంగాల్లోను,పారిశ్రామిక రంగాల్లోను పెద్ద ఎత్తున యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనకు సీఎం జగన్ తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమన్నారు.ఎస్సీ ,ఎస్టీ,బీసీ,మహిళలు,అగ్రవర్ణపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా సత్ఫలితాలు : సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై క్రిమినల్ కేసులు: డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి




**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపటంతో రాష్ట్రంలో నేరాలు అదుపులో ఉన్నాయని, మీడియాలో అసభ్యకర పోస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని, ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు సమీపంలో ధర్మవరప్పాడు తండ వద్దగల రాంకో సిమెంట్స్ అతిథి గృహంలో బుధవారం సాయంత్రం విజయవాడ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఉన్నతాధికారులతో డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి సమీక్షా సమావేశం (రివ్యూ మీటింగ్) నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నేరాల రేటు తగ్గిందన్నారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని అందువల్లనే అదుపులో ఉన్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టటంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. స్పందన, దిశ యాప్ మహిళలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వాహనాల దొంగతనాలపై శాఖాపరంగా దృష్టిపెట్టటం వల్లనే నేరాలు తగ్గిపోయాయన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, అవమానించే విధమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటున్నామని, వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తున్నామని హెచ్చరించారు.

# చంద్రబాబు సిఎం కావాలి, ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలి

### - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు మాత్రమే గుర్తుకు వస్తారని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని 20, 22 వార్డుల్లో బుధవారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ, కరపత్రాలు పంచుతూ ముందుకు సాగిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని విమర్శించారు. ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకు



రావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువస్తారన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కర్రి చిన్నా, గొట్టే నాగరాజు, పేరం సైదేశ్వరరావు, మారేపల్లి శౌరి, కె శేషగిరిరావు, షేక్ మదార్, గన్నవరపు పుల్లయ్య, ఎం ఉమా, ఎల్లోజీ, ముత్యాల శేషగిరిరావు, బసవోజు శశి, గుగ్గిళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల మార్పునకు సన్నాహాలు

## వైఎస్ జగన్ మార్కు రాజకీయంతో టెన్షన్..టెన్షన్!

## రాయలసీమలో 15 నుంచి 20 స్థానాల్లో మార్పులు

**అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే శాసనసభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను వైసీపీ తరుపున మార్పులకు ఆ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేగంగా పావులు కదుపుతున్నారు. తాజాగా 11 శాసనసభ స్థానాల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి బెంబేలు పెట్టించారు. ఆ 11 స్థానాలకు రాబోయే ఎన్నికల్లో వైసీపీ తరుపున బరిలో దిగేందుకు దాదాపు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే. ఇదే సమయంలో రాష్ట్రంలో మరికొన్ని నియోజకవర్గల్లో కూడా వివిధ కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చేందుకు, రాబోయేఎన్నికలకు సమాయత్తం అయ్యేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఉండటం, కొన్ని నియోజకవర్గాల్లో సామాజిక సాధికారత బస్సు యాత్రలో వచ్చిన నివేదికల ఆ ధారంగా ఇతర సామాజిక వర్గాలకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచన రావడం తదతర కారణాల వల్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మారుస్తున్నట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయంతో వైసీపీ ఎమ్మెల్యేలు షాక్‌కు గురవుతున్నారు. తమతో సన్నిహితంగా ఉన్నవారిని కూడా రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కొన్ని నియోజకవర్గాల్లో మార్పుకు శ్రీకారం చుట్టినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చే ముందు ఆయా వైసీపీ ఎమ్మెల్యేలతో చర్చలు కూడా జరుపుతున్నట్లు సీఎంఒ కార్యాలయంకు పిలిపించి సూచన ప్రాయంగా సర్దిచెబుతున్నట్లు సమాచారం. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వలేను, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ తదితర పదవులను ఇస్తామని చెబుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా రాయలసీమ జిల్లాల్లో 15 నుంచి 20 శాసనసభ స్థానాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చి కొత్త అభ్యర్థులను బరిలో దింపాలని యోచిస్తున్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో ఇప్పటికే హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ని మార్చి వేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ, కదిరి, మడకశిర, రాయదుర్గం నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జ్‌లను ఎంపిక చేసే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆలూరు, ఆధోని, ఎమ్మిగనూరు, కోడుమూరు, నందికొట్కూరు, కర్నూలు శాసనసభ స్థానాలకు కొత్త నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను నియమించే విషయంలో వైసీపీ అధిష్టాన వర్గం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. ఉమ్మడి కడప జిల్లాలో కమలాపురం, రాజంపేట, జమ్మలమడుగు నియోజకవర్గాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తంబల్లపల్లి, పూతలపట్టు, మదనపల్లి, గంగాధర నెల్లూరు శాసనసభ స్థానాలకు కొత్తగా వైసీపీ తరపున నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను బరిలో దింపే విషయాన్ని వైసీపీ అధిష్టాన వర్గం పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ ముఖ్య నాయకులతో సమాలోచనలు చేస్తూ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను కొత్తవారిని పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.





# చంద్రబాబు మళ్లీ అవకాశం అడగడం విడ్డూరం

## రెవెన్యూ మంత్రి ధర్మాన ఎద్దేవా - వైఎస్సార్సీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరు: స్పీకర్ తమ్మినేని

### - పాతపట్నంలో ఘనంగా సాగిన సామాజిక సాధికార బస్సు యాత్ర

**పాతపట్నం (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో బుధవారం నిర్వహించిన సామాజిక సాధికారత యాత్రలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, స్పీకర్ తమ్మినేని సీతారాం, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్మన్ పిరియా విజయలక్ష్మి, మాజీమంత్రి కిల్లి కృపారాణి, ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, కళావతి, కంబాల జోగులు, విశ్వాసరాయి కళావతి, జిల్లా నాయకులు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని పథకాలు అమలు చేశారన్నారు. అందుకే సామాన్యు లందరూ జగన్‌వైపే ఉన్నారన్నారు. గతంలో అధికారం చేపట్టిన చంద్రబాబు అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు ఎద్దేవా చేశారు. ప్రజలకు నాడు ఏ మేలు చేయని చంద్రబాబు మళ్లీ ఇప్పుడు తనకు అవకాశం ఇవ్వాలని కోరుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ధరల పెంపును రాష్ట్ర ప్రభుత్వానికి అంటగడుతున్నారన్నారు. నిరుపేదలకు రూ.12,800 కోట్లు ఖర్చు చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని అన్నారు. జగన్‌కు ప్రతిఒక్కరూ అండగా నిలావాలని కోరారు. గాంధీజీ, అంబేద్కర్, జ్యోతిరావుపూలే వంటి గొప్ప వ్యక్తులు ఆశయాలకు అనుగుణంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని స్పీకర్ తమ్మినేని సీతారాం వివరించారు. విద్య, వైద్యం తదితర అన్ని రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. గత టీడీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను చంద్రబాబు కించపరిచారని ఫలితంగా 2019 ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి చంద్రబాబును ఇంటికి సాగనంపారని వివరించారు. రాష్ట్ర ఖజానాకు చంద్రబాబుతో కూడిన ముఠా దోపిడీ చేసిందని ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ఆర్థిక లబ్ధిని నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను రాష్ట్రానికి నాలుగు దిక్కులుగా సిఎం జగన్ భావిస్తారని జిల్లా అధ్యక్షులు వివిధ నాయకులు తెలిపారు. అలాంటి జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసే బాధ్యత అణగారిన వర్గాలు తీసుకోవాలని చెప్పారు. మహిషాసురుని సంహరిస్తే దసరా చేసుకుంటాం, నరకాసురుని వదిస్తే దీపావళి చేస్తాం. తరతరాల అణచివేతను సంహరిస్తే చేసేదే సామాజిక సాధికార యాత్ర అని పేర్కొన్నారు. అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యా కానుకలు ఇస్తున్నామని, కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తయారయ్యాయని మంత్రి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మూడు వేలకు పైగా వ్యాధులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేశామన్నారు.

# నిరుద్యోగంలో దేశంలోనే ఎపి నెంబర్ 1

## పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వేలో తేటతెల్లం

## ఈ ఘనత సిఎం జగన్‌రెడ్డిదే

### టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి సెటైర్లు



**అమరావతి, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తాజా నివేదికలో కొత్త అంశం బయటపడిందని, చదువుకున్న యువతలో అత్యధికంగా నిరుద్యోగులున్న రాష్ట్రంగా దేశంలోనే ఎపి ముందు వరుసలో నిలిచిందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి పేర్కొన్నారు. నిరుద్యోగంలో దేశంలోనే నెంబర్1గా ఎపి ఉందని, పట్టభద్రుల నిరుద్యోగుల్లో బీహార్‌ను ఎపి మించిపోయిందన్నారు. అత్యధికంగా రాష్ట్రంలో 24శాతం నిరుద్యోగిత నమోదైందని అన్నారు. బుధవారం తెదేపా జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో ఈ విషయాలను ప్రస్తావించారు.. ఇలాంటి ఘనతలు మన రాష్ట్రం సాధించినట్టు పీరియాడికల్ లేబర్ ఫోర్స్ సర్వేలో తేటతెల్లమయ్యాయని చెప్పారు. 24శాతం నిరుద్యోగ రేటుతో ఎపిని దేశంలోనే నెంబర్ 1స్థానంలో నిలిపిన ఘనుడు జగన్‌రెడ్డి అని అన్నారు. తెలంగాణలో నిరుద్యోగరేటు 16.6శాతం, తమిళనాడులో 16.3శాతం,కేరళలో 19.8శాతం, బీహార్‌లో 16.6శాతం ఉందన్నారు. మనకంటే ఇతర రాష్ట్రాలు నిరుద్యోగరేటులో తక్కువగా ఉంటే ఎపి మాత్రం దేశంలోనే నెంబర్1గా నిలిచిందన్నారు. ఈవిషయంపై బాధపడటానికి కారణం ఎవరో ప్రజలు గ్రహించాలన్నారు. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు రాష్ట్రంలో ఉద్యోగాలు సృష్టించబడేవని, దానికి కారణం పుష్కలంగా రాష్ట్రానికి స్వదేశీ,విదేశీ పెట్టుబడులు రావటం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తగిన చేయూత అందించటం అన్నారు. ఉపాధి ఉద్యోగాలు పొందటానికి అవసరమైన స్కిల్స్, ఇతర యాక్టివిటీస్‌ను నిరుద్యోగులకు ఉచితంగా అందించటం జరిగిందన్నారు. కానీ జగన్ జమానాలో నేడు అలాంటి ఏవీ కన్పించటం లేదన్నారు.ఏటా జనవరిలో ఇస్తానన్న జాబ్ క్యాలెండర్, డిఎస్సీ నిర్వహణ, 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలనీనన జగన్‌రెడ్డి విస్మరించటం యువతకు శాపంగా మారిందన్నారు. చంద్రబాబు యువత కోసం నైపుణ్యం, శిక్షణ అందించటానికి ఏర్పాటు చేసిన 40 శిక్షణా సంస్థల్ని జగన్‌రెడ్డి కక్షసాధింపులతో మూసేశారన్నారు. టిడిపి ప్రభుత్వం 10లక్షల ఉద్యోగాలు కల్పించిందని పార్లమెంట్ సాక్షిగా స్వయానా కేంద్రమంత్రే చెప్పారని గుర్తుచేశారు. టిడిపి హయాంలో 'యువనేస్తం' పథకం కింద ప్రతినెలా 6లక్షల మంది యువతకు నిరుద్యోగ భృతి అందించి ఉద్యోగాలు కల్పిస్తే, జగన్‌రరెడ్డి అధికారంలోకి రాగానే ఆ పథకాన్ని రద్దుచేశారన్నారు. జగన్ చేతగానితనంతో ఉద్యోగాలు దొరక్క నాలుగేళ్లలో 1745 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. యువతకు ఉపాధి కల్పించలేని జగన్ వారిని గంజాయి, డ్రగ్స్‌కు బానిసల్ని చేయటంలో మాత్రం ముందు నిలిచారని పట్టాభి ఎద్దేవా చేశారు. ఎపి గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని నార్కోటిక్స్ బ్యూరో నివేదికలే చెబుతున్నాయన్నారు. 3నెలల్లో టిడిపి ప్రభుత్వం వస్తుందని, చంద్రబాబు సిఎం కాగానే ప్రభుత్వ ఉద్యోగాలు భార్తచేయటంతోపాటు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు.

# పార్టీ అభ్యర్థుల టిక్కెట్లు మార్చటం కాదు

## తల్లకిందులుగా తపస్సు చేసినా జగన్మోహనరెడ్డికి ఓటమి తప్పదు

### - ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** వైఎస్ జగన్మోహనరెడ్డి చేసిన తప్పులకు తల్లకిందులుగా తపస్సు చేసినా అందలం ఎక్కించే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో లేదని, ఎంఎల్ఏ అభ్యర్థులను నియోజకవర్గాల మార్చినంత మాత్రాన నీ తలరాత మారదు అంటూ ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజాక్షేత్రం నుండి చంద్రబాబును దూరం చేసేందుకు కుతంత్రాలు, యుక్తులు పన్నినా ఎలాంటి వ్యూహాలు ఇక పనిచేయవని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బిసి మహిళానేత, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్‌లతో కలిసి రఘురామ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కావటం ఖాయమన్నారు. ఓటమి భయం పట్టుకోవటం వలన ఇప్పటికి 11 మంది అభ్యర్థులను అటూ ఇటూ మార్చారని, ఇంకా దాదాపు 82 మందిని మార్చేందుకు వ్యయప్రయాసలు, పాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. టిక్కెట్లు ఎవరిని ఎటు మార్చినా చివరికి తన టిక్కెట్టుకే ప్రజల నుండి గ్యారెంటీ లేదన్నారు. పాపం పండిందని, దగాకోరు పరిపాలనలో అవినీతి అక్రమాలపై ప్రజలు పీకలదాకా కోపంతో ఉన్నారన్నారు. ప్రజలందరూ బాబూ ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై ఆశలు పెట్టుకున్నారన్నారు. జగన్‌రెడ్డి ఐదేండ్ల పరిపాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, వారి పిల్లల భవిష్యత్తు మొత్తం ఛిద్రమైపోయిందన్నారు. రాజధాని మార్పు పేరుతో నాటకాలు ఆడటం, ఎన్నో లక్షల కోట్ల సంపద సృష్టించే పరిస్థితిని అడ్డుకోవటం, లక్షల ఉద్యోగాలు వచ్చే పరిస్థితిని దూరం చేయటం వంటి చర్యలతో ప్రజల మరొకసారి మోసపోయేందుకు సిద్ధంగా లేరన్నారు. సమాజంలోని అనేక వర్గాలపై ప్రేమ నటిస్తూ నా బిసిలు, నా ఎస్‌సిలు, నా ఎస్‌టిలు, నా మైనార్టీలు అని మాట్లాడుతున్న నీవు మొన్న గెలిచిన ఎవరైతే 29 మంది ఎస్‌సి అభ్యర్థులు ఉన్నారో వారిని మారుస్తున్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటూ మాఫియా ముఠాగా మారిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాల్లో మునిగిపోయిందని ఆరోపించారు. జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు మాజీమంత్రి నెట్టెం రఘురామ్ బుధవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో పెంచిన జీతాల కంటే వెయ్యి ఎక్కువ పెంచుతానంటూ వాగ్దానం చేసిన జగన్ రెడ్డి అధికారం అందాక పట్టించుకోవటం లేదన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచి కంటితుడుపు చర్యలకు పరిమితం అయ్యాడన్నారు. ఒక మూడు నెలల కాలం మాత్రమే ఉన్నదని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి అంగన్‌వాడీలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలన్నారు. లేకుంటే 90 రోజుల్లో నీ కాలం ముగియగానే రానున్న తమ ప్రభుత్వంలో న్యాయం చేస్తామని అన్నారు. కాగా కార్యక్రమంలో తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ కంచేటి గీతారాణి, మాజీ యార్డు చైర్మన్ గింజుపల్లి రమేష్, సిఐటియు, ఐద్వా, సిపిఎం నాయకురాలు సోమోజు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి వెహికిల్ అండర్ పాస్ సిద్ధం

### - ఆర్‌ఒబి వద్ద పనులు పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే అనంతవెంకట రామిరెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద వెహికల్ అండర్‌పాస్ పనులు రానున్న సంక్రాంతి నాటికి పూర్తి అవుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఓవర్ బ్రిడ్జి కింద ఏర్పాటు చేస్తున్న వెహికల్ అండర్ క్రాస్ పనులను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నగర ప్రజల సైకర్యం కోసం భవిష్యత్తు తరాల అవసరాల కోసం నగరంలో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులను చేపట్టడం జరిగిందన్నారు. నిర్దిష్ట గడువులోపే పనులు పూర్తి అయి ఇప్పటికే ఫ్లైఓవర్ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అండర్ క్రాస్ పనులు కూడా శర వేగంగా జరుగుతున్నాయని, సంక్రాంతి పండుగలోపు అండర్‌క్రాస్ అందుబాటులోకి రానుందన్నారు. అండర్ క్రాస్ వల్ల నగరంలోని కొన్ని ప్రాంతాలకు ప్రయాణం సౌకర్య వతంగా ఉంటుందన్నారు. అదే విధంగా రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ప్రైవేట్ స్థలాలకు సంబంధించి నష్ట పరిహారం నిధులు విడుదల అయ్యాయని, త్వరలోనే వారి అకౌంట్లలో నగదును జమా చేసి పెండింగ్ పనులను కూడా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఒబి పనులపై ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, రైల్వే సిబ్బందితో పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట నగర మేయర్ వసీం,నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, జిల్లా వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, జిల్లా కార్యదర్శి రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ ఎడిఎస్‌గా అశ్విని


**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 13 ప్రభాతవార్త** దక్షిణ మ ధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శిగా అశ్వినీ నియమిస్తూ సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. రైల్వే జోన్ పరిధిలో సెంట్రల్, డివిజన్లతోపాటు జోనల్ వరి ్కంగ్ కమిటీ పోస్టులను ఇటీవల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేస్తూ మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ నిర్ణయంతో ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు రైల్వే యాజమాన్యానికి చేసిన సిఫార్సు ల మేరకు రైల్వే జోనల్ పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ అధజకారి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా గుంతకల్లు రైల్వే డివిజనల్ సహాయ కార్యదర్శిగా అశజ్వనీని నియమించారు.

# అర్ధమండల దీక్షలు ప్రారంభం

## 26న కలశజ్యోతి ఉత్సవం



**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 13, ప్రభాతువార్త' :** దుర్గమ్మ భక్తులు భక్తితో స్వీకరించే అర్ధమండల దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈనెల 17 వరకు మాలధారణలు కార్యక్రమం వుంటుందని ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 26న శివరామకృష్ణ క్షేత్రం నుండి కలశజ్యోతుల ఉత్సవం వేడుకగా నిర్వహిస్తామన్నారు. అలాగే నవంబర్ 23 నుండి 27 వరకు దీక్షధారణ చేసిన భక్తులు, అర్ధమండల దీక్షాధారులు అందరూ జనవరి 3 నుండి 7వ తేదీ వరకు దీక్ష విరమణలుంటాయన్నారు. దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్స వాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, చండీహోమం, శాంతికళ్యాణాలను వేదోక ్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక ంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.



# రాష్ట్రంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగినుల ఆందోళన

### సదుపాయాలు కల్పించినందున సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం పెంచిన పనిభారానికి అనుగుణంగా తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం రెండవ రోజున అంగన్‌వాడీ కార్యకర్తలు కొనసాగిస్తున్నారు. సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు స్పష్టం చేసారు. తమపై గతంలో కన్నా ఎక్కువ పనిభారం పెంచినప్పటికి, అందుకు తగిన వేతనం ఇవ్వడం లేదని వారు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ,కార్యకర్తలు ఆందోళనలో బాటలో ముందుకు సాగుతున్నారు. సీఐటీయు అనుబంధ అంగన్‌వాడీ ఉద్యోగినీల సంఘం,సీఐటీయు పరిధిలోని ఇతర కారి ్మకసంఘాలు, ఏఐటీయూసి, ఐఎఫ్‌టీయు,టీఎన్‌టీయు సంఘాలు ఈ ఆందోళనకు మద్దతునిస్తున్నాయి. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల విషయంలో ప్రభుత్వం సానుకూలరీతిలోనే వ్యవహరిస్తోందని సంబంధిత విభాగ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ప్రకటించారు. కార్యకర్తలకు తమ సర్వీసు చివరి నాటికి ఇప్పుడున్న రూ.50వేల లబ్ధి పరిమితి నుంచి రూ.1లక్షకు పెంచేందుకు,హెల్పర్ ్లకు రూ.20వేల నుంచి రూ.40వేలకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అంగన్‌వాడీ సహాయకులకు, కార్యకర్తలకు పదోన ్నతికి గరిష్ట వయోపరిమితిన 455 ఏళ్ళనుంచి 50 ఏళ్ళకు పెంచేందుకు అంగీకరించి నట్లు తెలిపింది.వారి పదవి విరమణ గరిష్ట వయోపరిమితిని 62 ఏళ్ళకు పెంచినట్లు తెలిపారు. వారికి టీఏ,డీఏలను రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి వివరిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా వేతనం రూ.11,500లు ఇవ్వడంతో పాటుగా అనేక నగదు ప్రోత్స హాన్ని ఇస్తున ్నట్లు వివరించారు.

# దేశంలో పెరుగుతున్న కొత్త తరం సిఎంల సంఖ్య

### 1960ల్లో పుట్టిన సిఎంలు ఇప్పుడు అధికారంలో: ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి** భారత రాజ్యంగం అమలులోకి వచ్చి 74 ఏళ్ల నిండుతున ్న నేపధ్యంలో దేశంలో 28 రాష్ట్రాలు , రెండు కేంద్ర పాలిత ప్రాంతాల సీఎంల వయస్సు పై దృష్టి సారిస్తే ...ఆసక్తికర విషయాలు కనిపిస్తాయి.ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన అయిదు రాష్ట్రా ్టల కొత్త సీఎంల్లో నలుగురు ఇప్పటికే ప్రమాణస్వీకారం చేయగా, రాజస్థాన్ సీఎంగా భజన్‌లాల్ శర్మ శుక్రవారం ప్రమాణం చేస్తారు. ఈ సందర్భంగా 30 మంది సీఎంల (కేంద్రపాలి ప్రాంతాలైన ఢిల్లీ , పుద్దుచ్చేరి సీఎంలతో కలిపి) ఏఏ దశాబ్దాల్లో పుట్టారో వివరాల్లోకి వెళ్తే. దేశంలో స్వాతం త్ర్యం రావడానికి ఒకటిరెండు ఏళ్లు ముందు పుట్టిన ప్రస్తుత సీఎంలు ఇద్దరే కనిపిస్తారు. పినరయి విజయన్ (కేరళ) 1945 లో, నవీన్ పట్నాయక్ (ఒడిశా) 1946లో జన్మించారు. సిద్దరామయ్య (కర్ణాటక) స్వాతంత్ర్యం రావడానికి కొద్ది రోజులు ముందు 1947 ఆగస్టు 3న జన్మించారు. వీరితోపాటు 1940 దశకంలో పుట్టిన నాలుగో సీఎం ఇటీవల మిజోరంలో అధికారంలో వచ్చిన జడ్పీఎం పార్టీ నేత లాల్దుహోమా. ఆయన 1949 ఫిబ్రవరి 22న పుట్టారు. అంటే 70 ఏళ్లు దాటిన సీఎంలు దేశంలో ఈ నలుగురు మాత్రమే. స్వాతం త్ర ్యం వచ్చి 76 సంవత్స రాలు దాటిన సమయంలో మనం కుణ్ణంగా పరిశీలిస్తే, భారతదేశంలో 60 ఏళ్లు లేదా 50 సంవత్స రాలు నిండకుండానే సీఎం పదవి చేపడతున్న నాయకుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని అర్థమవుతుంది. 1980ల్లో పుట్ట యువ నాయకులు ఇంకా ఎవ్వరూ ఏ రాష్ట్రంలోనూ సీఎంగా ఎదగలేదు. తొలి ప్రధాని పండిట్ నెహ్రూ మరణించిన ఏడేళ్ల తర్వాత 1970ల్లో జన్మించిన నాయకులు 8 మంది ఇప్పుడు వివిధ రాష్ట్రాల సీఎంలుగా ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగాతన మొదటి పదవీకాలం దిగ్విజయంగా పూర్తిచేసుకుంటున్న వైఎస్సా ్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో ఏడుగురు సీఎంలు, పేమా ఖాండూ, ప్రమోద్ సావంత్, హేమంత్ సోరేన్, కాన్రాడ్ సంగ్మా, యోగి ఆదిత్యనాథ్, పుష్కర్ సింగ్ ధామీ, భగవంత్ సింగ్ మాన్ (వరుసుగా అరుణాచల్ ప్రదేశ్, గోవా, జార్ఖండ్ ఉత్ ్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్ రాష్ట్రాల సీఎంలు) .1940, 1950,1970 ల్లో పుట్టిన సీఎం సంఖ్యతో పోల్చితే 1960ల్లో జన్మించిన ప్రస్తుత సీఎంలు ఎక్కువ మంది ఉన్నారు. దేశ నిర్మాణం వేగం పుంజుకోవడం , 1960ల్లో పుట్టిన సీఎంలు ఇప్పుడు 11 మంది ఉనా ్నరు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢీల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తోపాటు ఇలాంటి సీఎంలు , ఎనుముల రేవంత్ రెడ్డి , హిమంత బిశ్వశర ్మ(ప్రమాణంచేయాలి), ప్రేంసింగ్ తమాంగ్, విష్ణుదేవ్ సాయ్ (వరుసగా తెలంగాణ, అస్సాం, గుజరాత్, హిమచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, రాజస్థాన్, సిక్కం, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల సీఎంలు) . ఇక స్వాతంత్ర్యం వచ్చిన కొసంవత్స రాలకు అంటే 1950ల్లో జన్మించిన నేతలుసీఎంలుగా ఏడుగురు ఉన్నారు.

# రైతులను మీరైనా ఆదుకోండి

### - పంటనష్టం అంచనాకు వచ్చిన కేంద్రబృందానికి టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 13,ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ధాటికి రాష్ట్రంలో జరిగిన పంట నష్టం అంచనా వేయటానికి వచ్చిన కేంద్ర బృందం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బుధవారం పర్యటించింది. వర్షాలకు తడిసిపోయిన పంటను పరిశీలించారు. రైతులను ఆదుకోవటంలో అధికారులు ఉదారంగా వ్యవహరించారని టిడిపి నేతలు తెలిపారు. ఈమేరకు కేంద్ర బృందాన్ని కలిసి వినతి పత్రం అంజేశారు. దెబ్బతిన్న పంటలను దగ్గరుండి అధికారులకు చూపించారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. నష్టపోయిన ప్రతిరైతుని ఆదుకోవాలని విన్నవించారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో మచిలీపట్నం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు దెబ్బతిన్న పంటలను చూపించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బొడె ప్రసాద్, తంగిరాల సౌమ్య, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వేముల శివాజీ పాల్గొన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లిలో పర్యటించిన కేంద్ర బృందాన్ని బాపట్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర ఆధ్వర్యంలో పంటలను చూపించారు.

# ప్రేక్షకులను మెప్పిస్తుంది: అవసరాల శ్రీనివాస్

శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన తాజా చిత్రం 'పిండం' ఈచిత్రం ఈనెల15న విడుదల కానుంది. ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిఆ పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు. అవసరాల శ్రీనివాస్, ఈశ్వరీరావు ముఖ్య పాత్రల్లో నటించారు. ఈనేపథ్యంలో అవసరాల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈసినిమా కథ చెప్పేముందు నాకు దర్శకుడు తీసిన స్మోక్ అనే షార్ట్‌ఫిల్మ్ చూపించారు.. అది నాకు ఎంతగానో నచ్చింది. క్లైమాక్స్ ట్విస్ట్ మెప్పించింది. ఈచిత్రం కచ్చితంగా బాగా చేయగలరనే నమ్మకంతో పిండం చేయటానికి అంగీకరించాను. కథ చాలా బాగుంది.. ఈ కథకు సరిగ్గా టైటిల్ సరిపోతుందని దర్శకుడు టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఇందులో నాపాత్ర లోక్ నాథ్ అనే అతీంద్రియ శక్తుల మీద పరిశోధనలు చేసే వ్యక్తిగా కన్పిసానతను. అందులో నిష్ణాతులైన ఈశ్వరీరావు గారి వద్దకు నేర్చుకోవ టానికి వెళ్తాను.. ఆ విధంగానడుస్తుంది నా పాత్ర. నేను మామూలుగా హారర్ సినిమాలను ఇష్టపడను..అయితే అనుకోకుండా ప్రేమకథా చిత్రమ్ థియేటర్‌లో చూస్తున్నపుడు ప్రేక్షకుల స్పందన చూసిఆశ్చర్య పోయా. కొంచెం భయ పెడితే ప్రేక్షకులు శ్రద్ధగా చూస్తారని అర్థమైంది. కేవలం భయపెట్టటమే కాకుండా ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే పాయింట్ కూడ ఉండాలనేది నా అభిప్రాయం. అలాంటి సినిమానే ఈపిండం మూవీ. రాయటం బాగా ఇష్టం.. ఎందుకంటే ఎవరి మీద ఆధారపడకుండా స్వేచ్ఛగా రాయగలం..నటన అనేది ఇతరుల కలలో మనం భాగం కావటం లాంటిది.. దర్శకత్వం అనేది క్రియేటివిటీ ఉండటంతో పాటు అందరినీ మేనేజ్ చేయగలగాలి. త్వరలో విడుదల కానున్న ఈగల్ మూవీలో నటించాను. కిస్మత్ అనే సినిమాలో నటిస్తున్నాను. అలాగే కన్యాశుల్కం చేస్తున్నాను.



# 'మాయా ' టీజర్ రిలీజ్

విన్ క్లౌడ్ ఎంటర్‌టైన్‌మెర్స్ పతాకంపై జీరో ప్రొడక్షన్స్ సమర్పిస్తున్న తాజా చిత్రం మాయ... రాజేష్ గొరిజవోలు నిర్మా సారథ్యంలో రమేష్ నాని దర్శకత్వంలో తెరకెక్కింది.. ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు. మిస్టీరియల్ థ్రిల్లర్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుందనితాజా టీజర్ రుజువు చేసింది. ఈసందర్భంగా చిత్ర యూనిట్‌మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ సిరి చందన మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నానికి థాంక్స్ అని అన్నారు. హీరో కిరణ్ ఆవల మాట్లాడుతూ, దర్శకుడు రమేష్ నాని మొదటిసారి




ఇంటికొచ్చి ఈ స్టోరీ చెప్పిన వెంటనే ఓకే చేసినట్టు తెలిపారు. సినిమాలో విషయం ఉంటే ఎవరూ తొక్కలేరని మా చిత్రం నిరూపిస్తుందన్నారు. టీం మొత్తం చాలా కష్టపడిందన్నారు. కార్యక్రమంలో సురేష్ కొండేటి, హీరోయిన్ ఎస్తర్ నోర్హానా, దర్శకుడు రమేష్ నాని, నిర్మాత రాజేష్ గొరిజవోలు తదితరులు మాట్లాడారు. త్వరలో ఈచిత్రం ప్రేక్షకులకు ముందుకు రాబోతోందని తెలిపారు.

# 'భరతనాట్యం' మూవీ నుంచి డుగు డుగు.. సాంగ్

కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్యతేజ ఏలే హీరోగా పరిచయం అవుతున్న యూనిక్ క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్ భరతనాట్యం.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్‌కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. టీజర్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. తాజాగా బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి ఈచిత్రం నుంచి డుగు డుగు సాంగ్‌ను లాంచ్ చేశారు. వివేక్ సాగర్ ఈపాట



కోసం మాస్ ఫుల్ ట్యాపింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉన్నాయి. పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో ప్రతిభావంతమైన టీం పనిచేసింది. త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్‌చేయనున్నారు.



లేటెస్ట్ ఫొటో షూట్: పూజాహెగ్డే

# మ్యాజికల్ మాస్ కాంబో రిపీట్!



రవితేజ, దర్శకుడు హరీష్ శంకర్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మించనున్న చిత్రం కోసం మూడోసారి చేతులు కలిపారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత .. ఇంకా టైటిల్ కరారు కాని ఈచిత్రాన్ని బుధవారం అధికారి కంగా ప్రకటించారు. హరీశ్ శంకర్ తన హీరోలను మ్యాసియస్ట్ అవతార్‌లో చూపించటంలో దిట్ట అనే విషయం తెలిసిందే. ఈసినిమా కోసం అభిమా నులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు .ఈసారి మాస్ రీయూనియన్ స్పైసీగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించ నున్నారు.

# 'కలశ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్

చంద్రజ ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిగ్‌బాస్ ఫేమ్ భానుశ్రీ, సోనాక్షి వర్మ, అనురాగ్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం కలశ... కొండ రాంబాబు దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని డాక్టర్ శ్రీమతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి నిర్మించారు. ఈనెల 15న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఓ చిట్టి తల్లి.. సాంగ్ ను సీనియర్‌నటుడు మురళీమోహన్ విడుదల చేశారు. కలశ టైటిల్ సాంగ్‌ను దర్శకుడు



వీర శంకర్ విడుదల చేశారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ అని చెబుతూ, చాలా బాగుంటుందన్నారు. ఈచిత్రం చక్కటి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వీరశంకర్, నిర్మాత రాజేశ్వరి చంద్రజ, చిత్ర దర్శకుడు కొండారాంబాబు, హీరో అనురాగ్, హీరోయిన్ సోనాక్షి వర్మ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'దళారీ' రిలీజ్ డేట్ ఫిక్స్

ఆకృతి క్రియేషన్స్ పతాకంపై రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్ తదితరులు నటిస్తున్న చిత్రం దళారీ. కాచిడి గోపాల్‌రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మాత.. ఈచిత్రం డిసెంబర్15న విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. తాజాగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ,



ఈచిత్రం మాస్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుందని తెలిపారు. ఒక ఊరులో వెంకట్‌రెడ్డి అనే వ్యక్తి జీవితాన్ని ప్రేరణగా తీసుకుని చేసిన కథ అన్నారు. నేటిసమాజంలో సమస్యలను మాచిత్రంలో చూపించామన్నారు. నిర్మాత దళారి 2 తీయటానికి సిద్ధంగాఉన్నారని తెలిపారు. నిర్మాత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, మా దళారి ఈనెల 15న విడుదల అవుతుందన్నారు. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు. కార్యక్రమంలో రాజీవ్ కనకాల,షకలక శంకర్ మాట్లాడారు.

# మెలోడియస్ సౌండ్‌ట్రాక్ ఓ..మై బేబీ రిలీజ్....

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం గుంటూరు కారం...హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. అగ్రనిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ నిర్మిస్తునాననరు. సూపర్‌స్టార్ మహేష్ అభిమానులు ఈచిత్రాన్ని థియేటర్లలో చూసేందుకు ఆసక్తిగాఎదురుచూస్తున్నారు. ఈచిత్రం మొదటి టీజర్ వైరల్‌గా మారింది. మహేష్ కొత్తమాస్ లుక్



అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంది. నవంబర్ 11న యూనిట్‌విడుదల చేసిన తొలిగీతం ధమ్ మసాలా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇపుడు మేకర్స్ మెలోడియస్ సౌండ్‌ట్రాక్ ఓమై బేబీ.ని రెండోపాటగా విడుదల చేశారు. థమన్ సంగీతం అందించారు.. ఈపాటకు అద్భుతమైన స్పందన రాబట్టుకుంటుందని తెలిపారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అత్యంత నరపతిభావంతమైన హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. మీనాక్షిచౌదరి మరో కీలకపాత్రలో నటిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. సంక్రాంతికానుకగా ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది..

**బేబి చిత్రంతో యువప్రేక్షకులను అలరించిన హీరో విరాజ్ అశ్విన్... ఆయన తాజా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా... పూజిత పొన్నాడ హీరోయిన్‌గా నటించింది.. అనుప్రసాద్ దర్శకుడు. నిరీష్ తిరువిధుల ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 15న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా హీరో విరాజ్ అశ్విన్ మీడియాతో మాట్లాడారు.**

**బేబి తర్వాత వస్తున్న చిత్రం కావటంతో ఏమైనా ఒత్తిడికి గురయ్యారా?**

బేబి హిట్ అవుతుందని అనుకున్నాం.. కానీ ప్రేక్షకులు ఇంత పెద్ద బ్లాక్‌బస్టర్ ఇస్తారని అనుకోలేదు.. బేబి తర్వాత చాలా ఆఫర్లు వస్తున్నాయి. కానీ నేను బాధ్యతా, చాలా సెలెక్టివ్‌గావెళ్తున్నాను.. ఒక హిట్ సినిమా తర్వాత వస్తున్న సినిమాకు ఎంత పెద్ద హెల్స్ అవుతుందనటానికి జోరుగా హుషారుగా మంచి ఉదాహరణ,. బేబి తర్వాత వస్తున్న ఈసినిమాపై అందరిలోనూ మంచి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి. నాకైతే వ్యక్తిగతంగా కాస్త ప్రెజర్‌గా ఉన్నా సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.



**బేబిలో పాత్రకు ఈచిత్రంలో పాత్రకే ఉన్న తేడా ఏంటి?**

ఆ చిత్రంలో ధనిక యువకుడిగా కన్పించాను. ఈచిత్రంలో ఓమిడిల క్లాస్‌అబ్బాయిగా కన్పిస్తాను. చేనేత కుటుంబానికి చెందిన యువకుడిగా నాలో చాలా ఎమోషన్న ఉంటాయి. ఎన్నికష్టాలైనా మనసులో దాచుకుని బయటికి సంతోషంగా కన్పించే యువకుడిగా నా పాత్ర అందరినీ ఎంటర్‌టైన్ చేసేలా ఉంటుంది.. పర్సనల్‌గా నాకు నా పాత్ర కనెక్ట్ అయ్యింది.

**ఈచిత్రం ఎలా ఉండబోతుంది?**

ఈచిత్రంలో ముఖ్యంగా ఫాదర్ అండ్‌సన్ ఎమోషన్ అందర్నీ కట్టిపడేస్తుంది. ఒక మిడిల్ క్లాస్ ఫాదర్ తన కొడుకును సక్సెస్‌ఫుల్ చేయటానికి ఎలాంటి త్యాగాలు చేశాడు. ఫ్యామిలీ కోసం కొడుకు ఏంచేశాడు.. అనేది ఎంతోఎమోషన్‌గా ఉంటుంది.

**హీరోగా కంటిన్యూ చేస్తారా?**

ప్రస్తుతానికి హీరోగానే కంటిన్యూచేస్తాను. నచ్చిన పాత్రలు , పవర్‌ఫుల్ పాత్రఅయితే ఇతర హీరోల సినిమాల్లో కూడ కన్పిస్తాను.

# అందరికీ కనెక్ట్ అవుతుంది ..

యంగ్ టాలెంటెడ్ హీరో నరేష్ అగస్త్య భావన, జానేశ్వరి కాండ్రేగుల ప్రధాన పాత్రల్లో నటించిన ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ మాయలో.. మేఘా మిత్ర పేర్వార్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని ప్రేమ్ టై ఫ్రేం పిక్చర్స్ బ్యానర్‌పై షాలిని నంబు, రాధాకృష్ణ నంబు నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం



డిసెంబర్ 15న విడుదల కానుంది.. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను యూనిట్ నిర్వహించింది. హీరో నరేష్ అగస్త్యమాట్లాడారు. ఈచిత్రాన్ని అందరూ ఎంజాయ్ చేస్తారన్నారు. ఇందులో ప్రతిసన్నివేశం హాయిగా నవ్వుకునేలా ఉంటుందన్నారు. మేఘా రాసిన ప్రతిసన్నివేశం వండర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు. భావన,జ్ఞానేశ్వరి అద్భుతంగా నటించారన్నారు. డెనిష్ మంచి సంగీతం ఇచ్చారన్నారు. ఈనెల 15న విడుదల అవుతుందని తప్పకుండా అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వరి కాండ్రేగుల, భావన, దర్శకుడు మేఘా మిత్ర పేర్వార్, నిర్మాత షాలినినంబు , రాధాకృష్ణ నంబు తదితరులు మాట్లాడారు.

# దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్..



**ప్రముఖులు, ఉన్నత స్థానాల్లో ఉన్నవారు.. తమ వ్యక్తిగత, కుటుంబ రక్షణ కోసం బాడీగార్డ్స్‌ని నియమించుకోవడం తెలిసిందే!** అనుక్షణం వెన్నంటే ఉంటూ యజమాని ప్రాణాలకు తన ప్రాణాలను పణంగా పెట్టే ఈ సాహసోపేతమైన/ప్రమాదకర వృత్తిలో సాధారణంగా పురుషులే కనిపిస్తుంటారు. కానీ మహిళలకూ ఆ సత్తా ఉందని నిరూపించారు గురుగ్రామ్‌కు చెందిన వీణా గుప్తా. దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరుగాంచిన ఆమె.. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించారు. ఈరంగంలో మరింతమంది మహిళల్ని తీర్చిదిద్దడానికి ఓ సంస్థను స్థాపించారామె. ప్రస్తుతం ఓ వైపు అంగరక్షకురాలిగా సేవలందిస్తూనే.. మరోవైపు మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పుతూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నారు వీణ. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. సమయస్ఫూర్తితో ఆలోచించే నేర్పు కావాలంటోన్న ఈ లేడీ బాడీగార్డ్ అసలు ఈ రంగంలోకి ఎలా వచ్చారో తెలుసుకుందాం...

హరియాణాలోని ఓ పల్లెటూళ్లో పుట్టిపెరిగారు వీణ. ఆమెకు నలుగురు అక్కచెల్లెళ్లు. అమ్మాయిలు ఇంటి పట్టునే ఉండాలన్న సంప్రదాయ కట్టుబాట్లున్న కుటుంబం ఆమెది. అయితే ఇలాంటి ఆంక్షలు ఆమెకునచ్చేవికావు. చిన్నతనం నుంచి రెబల్‌గా, టామ్‌బాయ్‌లా పెరిగిన ఆమె. ఎవరితోనూ మాట పడేవారు కాదు. అమ్మాయిల్ని తక్కువ చేసి మాట్లాడితే.. ఎదురు సమాధానమిచ్చేవారు వీణ. నేను మా అక్కచెల్లెళ్లతో కలిసి బయటికి వెళ్లినప్పుడల్లా ఎవరో ఒకరు ఏదో ఒక మాట అనేవారు. అబ్బాయిలు ఏడిపించేవారు. అలాంటి వారికి మాటలతో కాదు.. చేతలతో సమాధానం చెప్పాలనుకున్నా. అందుకే ఆత్మరక్షణ విద్యలు నేర్చుకున్నా. ఆపై ఇలాంటి వేధింపులనుంచి నన్ను నేను కాపాడుకోవడంతో పాటు.. మా గ్రామంలో ఈవ్‌టీజింగ్‌కు గురయ్యే అమ్మాయిలకూ అండగా నిలవడం మొదలుపెట్టా. అంటున్నారు వీణ.

**పోలీసు కాలేకపోయా !...** ముక్కుసూటిగా మాట్లాడే నైజం లాంటి పరిస్థితినైనా ధైర్యంగా ఎదుర్కొనే నేర్పు ఉన్న వీణ.. చిన్నతనం నుంచి పోలీసు ఉద్యోగంలో చేరాలనుకున్నారు. కానీ ఎత్తు తక్కువగా ఉండడం, తన కుటుంబం నుంచి తగిన ప్రోత్సాహం అందకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారామె. హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ విభాగంలో డిగ్రీ, మాస్టర్స్ పూర్తిచేశాక.. సుమారు ఎనిమిదేళ్ల పాటు ప్రముఖ హోటల్స్‌లో అతిథ్య రంగంలో సేవలందించారు. ఇదే సమయంలో పెళ్లే. ఓ పాపకు తల్లయ్యారామె.

**దెప్పిపొడుపులు భరించా !** ఇలా తాను ఎంచుకున్న ఈ రంగం తన కుటుంబ సభ్యులకే కాదు. ఆమె భర్తకూ నచ్చలేదు. ఒకానొక సమయంలో నేను కావాలో, ఈ ఉద్యోగం కావాలో తేల్చుకో అంటూ సవాలు విసిరిన తన భర్తకు.. 'నేను దేన్నైనా త్యాగం చేస్తాను..కానీ నా వృత్తిని కాదం'టై మొండిగా సమాధానమిచ్చారు వీణ. ఈ మొండితనంతోనే తానెందుకు సొంతంగా ప్రముఖులకు ఎస్కార్ట్ సేవలందించ కూడదు? అని ఆలోచించిన ఆమె.. 2008లో గురుగ్రామ్ వేదికగా సీమ్ రిస్క్ సొల్యూషన్స్ పేరుతో ఓ సంస్థను ప్రారంభించారు. ప్రముఖులు ఆయా, ప్రత్యేక సందర్భాలకు పెద్ద ఎత్తున రవాణా చేసే సరుకులకు.. రక్షణ సేవలందించే సంస్థ ఇది.



సాధారణంగా భాడీగార్డ్ అంటే పొడవుగా, చక్కటి దేహదారుఢ్యం కలిగి ఉంటారనేది చాలామంది భావన. సంస్థ ప్రారంభించిన మొదట్లో ఈ రెండు లక్షణాలూ నాకు లేవు. మగాళ్ల బట్టలేసుకున్నా పొట్టిగా, అణకువ గల అమ్మాయిగా కనిపించేదాన్ని. దాంతో చాలామంది నన్ను చూసి.. ఓ మహిళవి.. నువ్వేం మాకు రక్షణ కల్పించగలవు? అని దెప్పిపొడిచేవారు. అయితే నా దృష్టిలోబాడీగార్డ్ అయినా, సెక్యూరిటీ ఆఫీసర్ అయినా.. శారీరక దృఢత్వం ఉంటే సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకునే నేర్పు ముఖ్యం. అందుకే వాళ్లలా అన్నప్పుడు ఆ నేర్పునాలో ఉంది. ఈ వృత్తికి నేను పర్ఫెక్ట్ అనుకునేదాన్ని.. అంటూ తనకెదురైన పలు అనుభవాల్ని పంచుకున్నారు వీణ.

**చీరే.. ఆయుధం..** తన సంస్థను అభివృద్ధి చేసే క్రమంలో మార్షల్ ఆర్ట్స్, కరాటే, బాక్సింగ్ , కత్తిసాము పిస్టల్ వాడకం వంటి విద్యలెన్నో నేర్చుకున్నారు వీణ. సుమారు 15 ఏళ్ల నుంచీ ఈ రంగంలో కొనసాగుతోన్న ఈ లేడీ బాడీగార్డ్.. తన సంస్థ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా ఎంతోమంది ప్రముఖులకు, సంస్థలకు ఎస్కార్ట్ రక్షణ సేవలందించారు. అమెరికన్ బిలియనీర్ 'సామ్ జెల్'తో పాటు అమెరికాలో ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన సంస్థ 'నోవెలిస్', అమ్‌వే, అడోబ్, గాగుల్స్, బార్‌క్లేస్ బ్యాంక్.. వంటి ప్రతిష్టాత్మక సంస్థల రక్షణ కోసం పనిచేశారామె. అంతేకాదు.. పలు ప్రముఖ విమానయాన సంస్థలు, సరుకు రవాణా చేసే కంపెనీలూ వీణ సేవల్ని వినియోగించుకున్నాయి. ప్రముఖ భారతీయ వ్యాపారవేత్త అరుణ్ నాయర్ పెళ్లి సమయంలో హంగరీ దేశ రాకుమారుడు ఆయన భార్యకూ బాడీగార్డ్‌గా వ్యవహరించారామె. తన సంస్థ వేదికగా ఎంతమంది యువతీ యువలకులకు ఆయా రక్షణ విద్యల్లో శిక్షణనిస్తూ.. వారందరినీ ఓ బృందంగా తయారుచేసుకొని తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించారు వీణ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రధాన నగరాల్లోనూ తన సంస్థ శాఖల్ని తెరిచిన ఆమె. మహిళల్ని పురుషుల్ని సెక్యూరిటీ ఆఫీసర్లుగా తీర్చిదిద్దుతున్నారు. ఇలా దేశంలోనే తొలి మహిళా బాడీగార్డ్‌గా పేరు తెచ్చుకొని.. ఈ రంగంలోకి మరింతమంది మహిళలు రావడానికి స్ఫూర్తిగా నిలిచారామె.

అందరూ నన్ను లేడీ బాడీగార్డ్, దబాంగ్ సింగ్ అని పిలుస్తుంటే గర్వంగా అనిపిస్తుంటుంది. కొన్ని ఈవెంట్లకు ప్రొఫెషనల్ డ్రెస్సింగ్‌లో కాకుండా చీరకట్టులోనే హాజరవుతుంది. దీనివల్ల అందరితో కలిసిపోయి.. ప్రమాదకర వ్యక్తుల్ని పట్టుకోవడం సులభమవుతుంది. ఇలా అప్పుడప్పుడూ చీరకట్టునూ ఆయుధంగా మలచుకుంటా. అయితే నేను ఏ వేషధారణలో ఉన్నా, ఎక్కడున్నా.. నా కళ్లు నా క్లైంట్ రక్షణ పైనే ఉంటాయి. అంటారు వీణ.

**అమ్మాయిలకు.. ఆత్మరక్షణ !.......** ఓవైపు మహిళా బాడీగార్డ్‌గా బిజీగా ఉన్నప్పటికీ.. మరోవైపు అమ్మాయిలకు ఆత్మరక్షణ విద్యలూ నేర్పుతున్నారు వీణ. విమెన్ ఇన్ సేఫ్టీ, మై సెక్యూరిటీ, మై రెస్పాన్సిబిలిటీ పేర్లతో వారికి ప్రత్యేక తరగతులు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారామె. అంతేకాదు.. జుంబా డ్యాన్స్‌తో ఫిట్‌నెస్‌ను పెంచుకోవడం, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల్ని ఎదుర్కోవడం, స్కూల్లో పిల్లల రక్షణ, పిల్లలపై వేధింపులు-నివారణ చర్యలు.. తదితర అంశాల పైనా అవగాహన కల్పిస్తున్నారు వీణ. ❑

# పాదాలు వాస్తున్నాయా ?



గర్భిణుల్లో, ఎక్కువసేపు కూర్చున్న వారిలో పాదాల వాపు సహజమే. పాదాల్లో నీరు చేరడమే ఇందుకు కారణం. సాధారణంగా ఇది ఒకట్రెండు రోజుల్లో తగ్గినా.. కొన్నిసార్లు శరీరం బరువుగా అనిపించి.. అడుగు ముందుకు వేయలేని పరిస్థితి ఎదురవుతుంటుది మరి, ఇంతకీ పాదాల్లో వాపు ఎందుకొస్తుంది? దీన్నుంచి బయటపడాలంటే తీసుకోవాల్సి జాగ్రత్తలేంటో తెలుసుకుందాం.

**కారణాలివే !...** మన శరీరంలో అణువణువూ నీరు ఉంటుంది. ఈ నీటి శాతం తగ్గినా, ఎరిగినా కొన్ని సమస్యలు ఎదురవుతాయి. అందులో పాదాల వాపు కూడా ఒకటి. నెలసరికి కొన్ని రోజుల ముందు హార్మోన్లలో వచ్చే మార్పులూ ఈ సమస్యకు కారణమవుతాయి. మూత్రపిండాల్లో సమస్యలు, కాలేయ సమస్యలు, హృద్రోగాలు, మొదలైన వాటి వల్ల కూడా పాదాల్లో నీరు చేరడం సహజం. దీంతో శరీరం బరువుగా అనిపిస్తుంది. కీళ్ల, కండరాల్లో నొప్పులు వస్తాయి. నీటి శాతం మరింత పెరిగితే పాదాలు, కాళ్ల ఉబ్బుతాయి.

**ఇలా చేసి చూడండి ! .....**

- పాదాల వాపు సమస్యను తగ్గించుకోవాలంటే ముందుగా ఉప్పు వినియోగాన్ని తగ్గించాలి.
- కారం, మసాలాలు మితివీరి తీసుకోవడం. తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని ఎంచుకోవాలి.
- బార్లీ, అల్లం, ఆకుకూరలు, అరటిపండ్లు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.



టొమాటొ రసం తాగితే మంచిది.


- పడుకునేటప్పుడు పాదాల కింద దిండు పెట్టుకోవడంతోపాటు నడక, సైకిల్ తొక్కడం.. వంటి వ్యాయామాలు, కాళ్ల పైకి ఎత్తి చేసే అసనాలు సాధన చేయాలి.

**మునగాకుతో...** మనగాకు రెమ్మలను తీసుకుని ఆకులు తూచేయ్యాలి. ఆ కడలను చిన్న ముక్కలుగా తరిగి, అందులోంచి గుప్పెడు తీసుకొని రెండు గ్లాసుల నీటిలో వేసి



మరిగించాలి. నీరు సగం అయ్యాక ఆ కషాయాన్ని వడకట్టి, అందులో అరచెంచా మిరియాల పొడి, కొద్దిగా ఉప్పు వేసుకొని వేడివేడిగా తాగాలి. ఈ కషాయం శరీరంలో ఉన్న అధిక నీటిని మాత్రం రూపంలో బయటికి పంపింఏస్తుంది. తద్వారా వాపు సమస్య చాలా త్వరగా అదుపులోకి వస్తుంది. అలాగే బార్లీ గింజలు ఉడికించిన నీటిని రెండు పూటలా తాగిన సమాన ఫలితం ఉంటుంది. ❑

# కొప్పని పంజరంలో పెట్టేదామా !





'జుట్టున్నమ్మ ఏ కొప్పయినా పెడుతుందన్నది పాత సామెత.. ఎలాంటి కొప్పు పెట్టినా ఈ హెయిర్ బన్ కేజ్‌తో దాన్ని అందంగా కనిపించేలా చేయొచ్చన్నది నేటి యువత మాట. మరింకెందుకాలస్యం నచ్చిన స్టైల్‌లో కురులను ముడి వేసి.. ఈ యాక్సెసరీని పెట్టి జతగా ఇచ్చిన పిన్నులతో లాక్ చేస్తే సరి. వేడుకైదైనా అందరితోనూ వారెవ్వా అనిపించేయొచ్చు.





# పైనాపిల్ స్వీట్

అనాసకాయ ముక్కలు - 2 కప్పులు (మెత్తగా గుజ్జులా చేసుకుని, వడకట్టుకోవాలి)
జీడిపప్పు- పావుకప్పు (నానబెట్టి, మెత్తగా మిక్సీ పట్టుకోవాలి)
పంచదార పొడి - అరకప్పు,
చిక్కటి పాలు - కప్పులు, కొబ్బరి పొడి - అరకప్పు (అభిరుచిని బట్టి)
ఫుడ్ కలర్ - కొద్దిగా (నచ్చిన కలర్), ఏలకుల పొడి- అర టీ స్పూన్,
డ్రైఫ్రూట్స్ ముక్కలు - కొద్దిగా.

తయారీ : ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని, పాత్రలో పాలు పోసుకుని, గరిటెతో తిప్పుతూ.. చిన్న మంటపైన కాచాలి. తర్వాత అనాస గుజ్జు, జీడిపప్పు పేస్ట్, కొబ్బరి పొడి వేసుకుని గరిటెతో ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత పంచదార, ఏలకుల పొడి, ఫుడ్ కలర్ వేసుకుని బాగా కలుపుకుని.. దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నచ్చిన షేప్‌లోఎ బర్ఫీలు చేసుకుని.. డ్రైఫ్రూట్స్ ముక్కలతో వాటిపై ఒత్తుకుని సర్వ్ చేసుకోవాలి. ❑



# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడు తున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

**సూచనలు**

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com**

# బాలింతలకు ఈ జాగ్రత్తలు అవసరం

**ప్రశ్న :** మా అమ్మాయి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. చాలా ఏళ్ల తరువాత వారి ఇంట్లో మగబిడ్డ పుట్టడంతో ఇంటిల్లిపాది చాల ఆనందపడుతున్నారు. మా అల్లుడుకి ఉన్న ఇద్దరు అన్నలకు ఇద్దరేసి అమ్మాయిలు ఉన్నారు. ఇప్పుడు ఆ ఇంట్లో మగపిల్లాడు పుట్టడంతో ఆనందిస్తున్నారు. అయితే మా అమ్మాయిలో సంతోషం ఏకోశానా కనిపించడం లేదు. చాల నీరసం, నిరాశ వ్యక్తం చేస్తున్నది. అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. ఏదో తెలియని ఆందోళన, వ్యాకులత వ్యక్తం చేస్తున్నది. రాత్రుల్లో సరిగ్గా నిద్రపోవడంలేదు. గతంలో ఉన్న చాలాకీతనం ఇసుమంతైనా కనిపించడం లేదు. సహజంగా ప్రతి తల్లి ప్రసవానంతరం కొంత నీరసంగా ఉంటారు. ఒకటి రెండు రోజుల్లో కోలుకుంటారు. అయితే మా అమ్మాయి వారం రోజులు అవుతున్నా అలాగే ఉంది. మా అమ్మాయికి ప్రసవం చేసిన డాక్టరును అడిగితే ప్రసవానంతర మానసిక సమస్య వల్ల అలా ఉందని, ఇంకో వారంలో కోలుకుంటుందని చెప్పారు. నా స్నేహితురాలు ఒకామె ఒకసారి మానసిక వైద్యుని సంప్రదిస్తే మంచిదని సలహాఇచ్చింది. ఈ మధ్యకాలంలో ప్రసవానంతర సమస్యలు ఎక్కువ అయ్యాయని చెప్పారు. మా అమ్మాయి డిప్రెషన్‌తో బాధపడుతుండవచ్చుని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే అది సైకోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉందని చెప్పారు. అలాగే బాలింతను చాలా జాగ్రత్తగా చూసుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ పరిస్థితులలో మేము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అన్న దానిపై కొంత అవగాహన కల్పించగలరు. అలాగే ప్రసవానంతరం వచ్చే మానసిక సమస్యలు వాటి పరిష్కారమార్గాలు సూచించగలరు.

- లక్ష్మీప్రసన్న, విశాఖపట్నం



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



**జవాబు :** అమ్మా, తల్లికావడం ప్రతిమహిళకు ఆనందమే. ఒక విధంగా చెప్పాలంటే జీవితం సార్థకం అయినట్టే భావించాలి. మాతృత్వానికి మించిన మాధుర్యం ప్రపంచంలో మరొకటి ఉండదు. అయితే తల్లికావడం అంటే పునర్జన్మలాంటిది అనే నానుడి ఉంది. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి పలు శారీరక మానసిక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. హార్మోన్లలో కలిగే మార్పుల వల్ల ఇవి సంభవిస్తాయి. గర్భంలో మరొక ప్రాణం ప్రవేశించగానే కొన్ని మార్పులు సంభవిస్తాయి. అలాగే కొన్ని రసాయనాల మార్పువల్ల మనసులో ఆందోళన కలుగుతుంది. దీని వల్ల ఒత్తిడి, డిప్రెషన్, సైకోసిస్ లాంటి రుగ్మతలు తలెత్తే అవకాశం కొందరిలో ఉంటుంది. కొద్దిపాటి దిగులు, భయం, నీరసం, నిస్సత్తువలాంటి అంశాలు లేదా లక్షణాలు అందరిలోను కొద్దో గోప్పో కనిపిస్తాయి. అలాగే ప్రసనానంతరం కూడా ఇలాంటి సమస్యలు కొద్ది మందిలో కనిపిస్తాయి. ప్రసవానంతరం ఒకటి రెండు వారాల పాటు ఉండే మానసిక మాంద్యాన్ని లేదా దిగులు బాధని 'బేబీబ్లూస్' అంటారు. ఈ సమస్య పది, పదిహేను రోజుల్లో తగ్గిపోతుంది. అంటే శరీరం, మనసు తనంకుతానే సర్దుకుని సాధారణ పరిస్థితి వచ్చేస్తుంది. అయితే ఈ లక్షణాలు ఎక్కువ రోజులు కనిపిస్తే మాత్రం డిప్రెషన్‌గా భావించాలి. డిప్రెషన్‌లో ఆత్మహత్యా భావన, స్వీయ నింద, స్వీయ హాని లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సైకోసిస్ అయితే మరింత విపరీత ధోరణి, ప్రవర్తన వ్యక్తం చేస్తుంటారు. ఇలాంటి మానసిక సమస్యలు తలెత్తనపుడు మానసిక నిపుణుల సలహాలు తీసుకోవడం మంచిది. సమస్య ఒక మోస్తరుగా ఉంటే సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించినా లేదా డాక్టరు అవగాహన కల్పించినా సరిపోతుంది. తీవ్రంగా ఉంటే మాత్రం సైకియాట్రిస్టు ద్వారా చికిత్స చేయించాలి. అలాగే ఆహారం, నిద్ర, ఇతర అంశాలలో జాగ్రత్త వహించాలి. కాగా ప్రసవం తరువాత కొందరు మహిళల్లో వెన్ను నొప్పి, కాళ్ళు నొప్పులు, తొడలు, పిరుదుల్లో నొప్పులు ఎక్కువగా ఉంటాయి. గర్భిణుగా ఉన్నప్పుడు గర్భాశయం బరువు వెన్నుపూసపై పడటం వల్ల కండరాల పటుత్వం తగ్గి వెన్నునొప్పి వస్తుంది. ప్రసవ సమయంలో కాన్పు కష్టమైనపుడు వెన్నుపూస కింది భాగంలో నరాలపై ఒత్తిడి పడటం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ప్రసవం తరువాత మూత్రాశయంలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తరువాత కొందరు రెండు మూడు రోజులు ఆహారం సరిగా తీసుకోరు. తగినంత నీరు త్రాగరు. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. కొంతమందికి ఆపరేషన్ తర్వాత పొట్టపై వేసేకుట్లతో చీము పట్టి కొన్ని సమస్యలకు దారితీయవచ్చు. కొందరికి రొమ్ముల్లో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రసవం తర్వాత మహిళల్లో రక్తస్రావం కూడ సహజమే. అతికొద్ది మందిలో ఫిట్స్ వచ్చే ప్రమాదం ఉంది. అలాగే బాలింతలకు జ్వరం రావడం, జననాంగాలలో ఇన్ఫెక్షన్‌లు రావడంలాంటివి జరుగుతుంటాయి. కొందరిలో పాలు పడక పోవడం జరుగుతుంటుంది. బిడ్డ పాలు తాగక పోవడం కూడా సమస్యగా ఉంటుంది. కాబట్టి ఇలాంటి సమస్యల పట్ల అవగాహన పెంచుకుని జాగ్రత్తలు పాటించడం మంచిది. బాలింతలకు కూడా తమ సమస్యల మీద అవగాహన కల్పించి తట్టుకునేలా వారిలో ఆత్మ విశ్వాసం పెంచాలి. అయితే స్వంత ఆలోచనల కంటే డాక్టరు సలహాలు పాటించడం ఉత్తమం. మానసిక సమస్యలు తలెత్తినపుడు మరింత జాగ్రత్తలు పాటించాలి. అవసరం అయితే మానసిక చికిత్స చేయించాలి. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే ఆమె బేబీ బ్లూస్‌తో బాధపడుతున్నదని భావించాల్సి ఉంది. డాక్టర్ చెప్పినట్టు మరొక వారంలో కుదుట పడుతుంది. ఇంకా కొనసాగితే మాత్రం సైకియాట్రిస్టును సంప్రదించండి. ❑

వ్యధ

# తొందరవద్దు

ఆధ్యాత్మికం

స్వప్నాలను తన మహిమలను చాటుకోవటానికి కాకుండా, భక్తుల ఈతి బాధలను తీసివేయడానికి సాయిబాబా ఉపయోగించాడు. సాయి భీమాజీ పాటిల్‌కు స్వప్నంలో వ్యాధిని నిర్మూలించాడు. మానవుని నీతిపరునిగా చేయటానికి స్వప్నాన్ని ఉపయోగించారు గోవిందభావు విషయంలో భక్తి భావాన్ని పెంపొందింప చేయటానికి కూడా సాయి స్వప్నాలను వాడుకున్నారు. ఒకసారి బాబా, రామచంద్ర వాసువేగైసాస్ అనే భక్తునికి స్వప్నంలో కనిపించి 53నాకు బిక్షగా ఇవ్వు అని అడిగారు. సాయి తాను బీదవాడు కాబట్టి 53రూపాయలు కాక 53 కాసులను సమర్పిం మన్నారని భావించి, 53 కాసులను సమర్పించాడు. హేమాడ్‌పంత్, సాయి భావన అది కాదని, 53 అధ్యాయాలున్న ప్రామాణిక గురుచరిత్ర పారాయణ చేయమని అర్థమని తెలుపగా, గైసాస్ దానాని పారాయణ చేసాడు. ఇంకను సాయి తన భక్తుడైన సాఠేకి స్వప్నములో గురుచరిత్రను చేతిలో పట్టుకుని, దానిలోని విషయములను బోధపరచునటు చేసినారు. ఈ విషయమై సాఠే కాకాకు తెలుపగా, సాయిని దాని భావమేమని అడిగెను. సాయి దానిని మరల సాఠే చదువవలెనని చెప్పెను. హేమాడ్‌పంత్ సాయిబాబా ఏప్రియల్ 2న బి.వి.దేవుకు స్వప్నములో కనిపించారని సాయి సచ్చరితలో వ్రాశారు. లోగడ సాయిబాబా దేవుకు జ్ఞానేశ్వరుడు రచించిన జ్ఞానేశ్వరిని పారాయణ చేయవలసినదని ఆదేశించారు. ఆ ఆదేశం ప్రకారం దేవు పారాయణ ప్రారంభించాడు. ఏప్రియల్ 2న సాయి బి.వి.దేవునకు స్వప్నములో కనిపించి 'భగవద్గీత బోధపడుచున్నదా? లేదా? అని ప్రశ్నించాడు. దేవు 'లేదు' అన్నాడు. సాయి 'ఇంకా ఎప్పుడు తెలిసికొనెదవు? అన్నారు. దేవు కన్నీరు కారుస్తూ 'నీ కృప వర్షించనిదే బోధపడుట కష్టముగా ఉన్నది అన్నాడు. సాయి చదువునపుడు నీవు తొందరపడుచు చదువుతున్నావు. నా ముందర చదువుము నా సమక్షమున చదువుము అన్నారు. దీనిని బట్టి పారాయణ చేయునపుడు సాయియే మన ఎదురుగా ఉన్నారని, నెమ్మదిగా పారాయణ చేయవలెనని దేవుకే గాక మనందరకూ తెల్పినట్లయినది. - యం.పి.సాయినాథ్





# పేసర్ మహ్మద్‌షమీకి అర్జున అవార్డు?

**ముంబయి:** టీమిండియా పేస్‌సెన్సేషన్ వన్డే వరల్డ్‌కప్ 2023 హీరో మహ్మద్‌షమీ భారత దేశ రెండో అత్యున్నత క్రీడా పురసానకరమైన అర్జున అవార్డుకు నామినేట్ అవుతున్నారు. బిసిసిఐ షమీపేరును కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖకు పంపించింది. షమీ అర్జున అవార్డుకు పూర్తిస్థాయి అర్హుడని బిసిసిఐ కేంద్రానికి అందించిన లేఖలో వెల్లడించింది. 2021లో టీమిండియా క్రికెటర్ శిఖర్‌ధావన్ అర్జున అవార్డుకు ఎంపికయానయరు.

ప్రస్తుత భారత జట్టులోని సభునయలు విరాట్‌కోహ్లి (2013), రోహిత్‌శర్మ (2015)రవిచంద్రన్ అశ్విన్(2014)రవీంద్ర జడేజా(2019) అర్జున అవార్డులు గెలుచుకున్నవారిలో ఉన్నారు. 33 ఏళ్ల షమీ ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్‌కప్‌లో లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచిన అంశం తెలిసిందే. ఈ మెగా టోర్నీలో భారత్ చివరివరకూ అజేయ జట్టుగా నిలిచి తుదిసమరంలో ఆసీస్ చేతిలో ఓటమి పాలయింది. ఈ టోర్నీలో భారత విజయాల్లో అత్యంత కీలకపాత్రపోషించిన షమీ ఏడు మ్యాచ్‌ల్లో మూడు ఐదేసి వికెట్ల రికార్డులతో 24 వికెట్లు తీసాడు. అలాగే దక్షిణాఫ్రికా టెస్ట్ సిరీస్‌కోసం సిద్ధం అవుతున్నాడు.

## ఐసిసి ర్యాంకుల్లో సూర్య, రింకూసింగ్‌ల మెరుపులు



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ప్రకటించిన టి20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు దుమ్మురేపారు. టీమిండియా తాత్కాలిక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అగ్రస్థానం పదిలంచేసుకున్నాడు. నయా హిట్టర్ రింకూసింగ్ ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో సూర్య, రింకూ సింగ్ అర్థసెంచరీలతో సత్తాచాటాడు. ఈ ఇన్నింగ్స్‌లతో ఈ ఇద్దరు తమ ర్యాంకింగ్స్ మరింతమెరుగుపరుచుకున్నారు. అగ్రస్థానంలో ఉన్న సూర్యకుమార్ రేటింగ్ పాయింట్స్ పెంచుకుని సమీప ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో ఉన్నాడు. ప్రస్తుతం సూర్యఖాతాలో 865 రేటింగ్ పాయింట్స్ ఉండగా రెండోస్థానంలో ఉన్న మహనమద్‌ఆజ్వాన్ ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. ఈ ఇద్దరిమధ్య వ్యత్యాసం 78 పాయింట్లుగా ఉంది. ఇద్దరి తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్ 785 బాబరక్ ఆజామ్ తర్వాతస్థానాల్లో ఉన్నారు. టీమబిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఏడోర్యాంకు సాధించాడు. అనారోగ్యం కారణంగా దక్షిణాఫ్రికాతో రెండో టి20 ఆడలేదు. మెరుపు అర్థసెంచరీతో సత్తాచాటిన రింకూసింగ్ 46 స్థానాలు పెరిగి 59వ ర్యాంకు అందుకున్నాడు. తెలుగుతేజం తిలక్‌వర్మ పదిస్థానాలు మెరుగుపడి 55వ స్థానంలో ఉన్నాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువ స్పిన్నర్ రవిబిష్ణోయ్ తన అగ్రస్థానం నిలుపుకున్నాడు. ప్రస్తుతం ఆతని టాప్ ర్యాంక్ కాపాడుకున్నప్పటికీ ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌రూపంలో ఆతనికి ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం ఈఇద్దరూ 692 రేటింగ్ పాయింట్లతో సమంగా ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్‌పదిలో రవి బిష్ణోయ్ మినహా మరే బౌలర్ లేడు. హసరంగా, ఆదిల్‌రషీద్, తీక్షణ, సామ్‌కర్రన్, ఫజల్ హక్ ఫరూకీ, ముజీబ్‌రెహ్మాన్ అకీల్ హోసెన్, టబ్రెజ్ షంసీ వరుసగా మూడునుంచి పదిస్థానాల్లో నిలిచారు.


## రింకూసింగ్ సిక్సర్‌కు పగిలిన మీడియా బాక్స్ అద్దం

**డర్బన్:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టి20లో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఐదు వికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది. మానయచ్‌లో రింకూసింగ్ 68పరుగులుచేసాడు. 39 బంతుల్లో 9 ఫోర్లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. సూర్యకుమార్36 బంతుల్లో 56 ఐదు ఫోర్లు, 3సిక్స్‌లు కొట్టాడు. మొదట భారత్ ఏడు వికెట్ల నష్టానికి 180 పరుగులుచేసింది. వర్షంవల్ల టీమిండియా ఇన్నింగ్స్ 19.3 ఓవర్లవద్దనే ముగిసింది. అనంతరం డక్‌వర్త్ లూయిస్ విధానంలో సవరించిన లక్షానయన్ని 15 ఓవర్లలో 152 పరుగులు చేయాల్సి ఉంది. దక్షిణాఫ్రికా 13.5 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టానికే ఛేదించింది. అయితే మానయచ్‌లో మొదట నెమ్మదిగా ఆడిన రింకూతర్వాతజోరు పెంచాడు. 30బంతుల్లోనే అర్థశతకం అందుకున్నరింకూసింగ్ రెచ్చిపోయాడు. మార్‌క్రమ్ వేసిన ఇన్నింగ్స్ 19వ ఓవర్‌లో వరుసగా రెండు కళ్లుచెదిరేసిక్స్‌లతో అలరించాడు. ఐదో బంతిని ముందుకొచ్చి వైడ్ లాంగ్‌లో స్టాండ్స్‌లో కొట్టిన రింకూ తర్వాత బంతిని బౌలర్ తలమీదుగా బాదడంతో మీడియా బాక్స్ అద్దం పగిలింది. ఇపుడు ఈ విడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. తాను కొట్టిన షాట్‌కు అద్దం పగిలినందుకు మానయచ్ అనంతరం బిసిసిఐ నిర్వహించిన ఇంటర్వ్యూలో రింకూసింగ్ క్షమాపణలుచెప్పాడు. నేను ఆడిన షాట్‌కు మీడియా బాక్స్‌రూమ్ అద్దం పగిలిందని నాకు తెలియదు. డ్రెస్సింగ్‌రూమ్‌కు వచ్చాక తెలిసిందని, అలాజరిగినందుకు క్షమించండి అని రింకూసింగ్ అన్నాడు.

# మూడో టి20కి ఆముగ్గురిపై వేటు తప్పదా!



**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అయింది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా తొలి మ్యాచ్‌ను వర్షం మింగేయగా రెండోమ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. దాంతో ఆజట్టు 1-0తో ఆధిక్యంలోనిలిచింది. గురువారం జోహాన్స్‌బర్గ్ వేదికగా జరిగే మూడో టి20లోనూ భారత్‌ను ఓడించి సిరీస్ కైవసం చేసుకోవాలనుకుంటోంది. మరోవైపు వర్షం కారణంగా రెండో టి20లోఓడిన టీమిండియా చివరిమ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని పట్టుదలతో ఉంది. రెండో టి20లో టీమ్ కాంబినేషన్‌పై సర్వత్రా విమర్శలు వచ్చాయి. శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్, రవిబిష్ణోయ్, రుతురాజ్‌గైక్వాడ్‌లను ఆడించకపోవడంపై మాజీ క్రికెటర్లు తప్పుపట్టారు. ఈక్రమంలో మూడో టి20లో బరిలోకి దిగే టీమిండియాజట్టుపైనే ఇపుడు చర్చ సాగుతోంది. ఓపెనర్లు శుభమన్‌గిల్, యశస్విజైస్వాల్ ఇదనదరూ డకౌట్‌కాగా మూడోస్థానంలో బరిలోకివచ్చిన తెలుగు కుర్రాడు తిలక్‌వర్మ పర్వాలేదనిపించాడు. ఇషాన్‌కిషన్‌ను వెనక్కినెట్టిమరీ జట్టులోకి వచ్చిన జితేశ్‌శర్మ సైతం నిరాశపరిచాడు. కుల్దీప్‌యాదవ్‌కూడా పెద్దగా ప్రభావితం చేయలేకపోయాడు. దాంతో చివరి టి20లోనూ టీమిండియా మార్పులుచేసే ఛాన్స్ ఉంది. గిల్‌తోపాటు తిలక్‌వర్మ, జితేష్ శరనమలపై వేటుపడే ఛాన్స్ ఉంది. కుల్‌దీప్ యాదవ్‌పరంగా కూడా తీవ్రంగా చర్చనడుస్తోంది. టీమ్‌కాంబినేషన్‌పై ఫోకస్‌పెంచిన టీమిండియా ఈ సిరీస్‌లో గెలుపు ఓటములకంటే ఆటగాళ్ల సత్తాపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. గిల్‌ను తప్పిస్తే రుతురాజ్ జట్టులోకి వస్తాడు. గైక్వాడ్‌ను ఆడించాలనుకుంటే యశస్విజైస్వాల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. ఫస్ట్‌డౌన్‌లో తిలక్‌వర్మకు బదులు శ్రేయస్ అయ్యర్ ఆడేఛాన్స్‌లేకపోలేదు. నాలుగులో సూర్యకుమార్;ఐదోస్థానంలో రింకూసింగ్‌లు వస్తారు. జితేశ్‌శర్మపై వేటువేస్తే ఇషాన్‌కిషన్ తుదిజట్టులోకి వస్తాడు. అపుడు ఆతడు మూడో స్థానంలో బ్యాటింగ్‌చేస్తాడు. ఏడోస్థానంలో రవీంద్రజడేజా బరిలోకి దిగితే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రవిబిష్ణోయ్ రావచ్చు. కుల్దీప్‌పై వేటువేస్తే ఆతడిని తుదిజట్టులోకి తీసుకుంటారు. పేసర్లుగా మహ్మద్‌సిరాజ్, అర్ష్‌దీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లకు తిరుగులేదు. దీపక్ చాహార్ ఇంకా జట్టుతో కలవలేదు. దాంతో భారత పేసర్లకు పోటీలేకుండా ఉంది. ఇక తుదిజట్టులో శుభ్‌మన్‌గిల్/రుతురాజ్‌గైక్వాడ్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేశ్‌శర్మ, శ్రేయస్ అయ్యర్/తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉండొచ్చని అంచనా.




## వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ ఓటమిని జీర్ణించుకోలేకున్నా

### హిట్‌మాన్ రోహిత్‌శర్మ తొలి ఇన్‌స్టా విడియో

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ 2023 ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమి అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ తొలిసారి సోషల్ మీడియా ముందకు వచ్చాడు. ఒక విడియో విడుదలచేసాడు. ఇన్‌స్టాగ్రామ్‌లోపోస్టుచేసిన ఈ విడియోలో రోహిత్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యాడు. ప్రపంచకప్ ఫైనల్‌లో ఓటమిని ఎలా అధిగమించాలో తెలియడం లేదని హిట్‌మ్యాన్ ఆక్రోశం వెళ్లగక్కాడు. ఆ ఓటమి తనను తీవ్రంగా కలిచివేసిందన్నాడు. అభిమానుల ఆశలను అడియాశలు చేయడం ఎంతో బాధించిందన్నాడు. ఆ వేదనను అధిగమించి మైదానంలోకి తిరిగి ఎలా అడుగుపెట్టాలో తెలియడంలేదన్నాడు. వరుసగా పదిమ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్‌లో ఓడిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని రోహిత్ అన్నాడు. చిన్నప్పటి నుంచి వరల్డ్‌కప్‌లు చూస్తూ పెరిగానని, వరల్డ్‌కప్ గెలవడం అనేది గొప్ప బహుమతిగా భావించేవాడినని గుర్తుచేసుకున్నాడు. వరల్డ్‌కప్ గెలవడం కోసం జట్టు మొత్తంకొన్ని ఏళ్లపాటు కఠోరంగా శ్రమించిందని, అంతిమంగా ఫలితం నిరాశపరిచిందని అన్నాడు. ప్రపంచకప్ గెలవడంకోసం జట్టుగా చేయవలిసిందంతా చేసామని, ఫలితం ఊహించినవిధంగా రాకపోవడం జట్టుమొత్తం తీవ్రంగా బాధపడిందన్నాడు. ఫైనల్‌లో ఓటమి తర్వాత తన జర్నీ సాఫీగా లేదని, ఆబాధనుంచి బైటపడేందుకు తన కుటుంబసభ్యులు, స్నేహితులు ఎంతో సాయపడానదరన్నాడు. అంతిమంగా ఆటలో గెలుపోటములు సహజమని, వాటినిఅధిగమించి జీవితంలో ముందుకుసాగాలని తన సందేశాన్ని ముగించాడు. హిట్‌మ్యాన్ వరల్డ్‌కప్ ఓటమి అనంతరం ఆసీస్‌తో టి20 సిరీస్‌కు, ప్రస్తుతం దక్షిణానరఫికాతోజరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌లకు దూరంగా ఉన్నాడు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాతో జరిగే టెస్ట్ సిరీస్‌తో రోహిత్‌తిరిగిమైదానంలోకి వస్తాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.